WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం ఏప్రిల్ 23, 2025 | సంపుటి - 21 | సంచిక 216 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల



### బాలికలదే పైచేయి

- ఫలితాల్లో మేడ్చల్ జిల్లా టాప్..
- 23 నుంచి రీకౌంటింగ్, రీ-వెరిఫికేషన్

**హైదరాబాద్, (నినాదం):** ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాలు విడుదల అయ్యాయి.నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్లో అమ్మాయిలు సత్తా చాటారు.

తరువాయి 2లో

TV3 CHANNEL

# హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం



- పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ
- హిరోషిమా-హైదరాబాద్, జపాన్-తెలంగాణ మధ్య బలమైన సంబంధాల వారధిని నిర్మిద్దాం
- సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించండి
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు

వివరాలు 12లో..

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్ (రాష్ట్ర ప్రభుత్వం) ను సందర్శించింది. ఈ సంద ర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక



# ఎల్ఆర్ఎస్ గడువు పెంచబోం

### మే మొదటివారంలో మరో 28 మండలాల్లో భూభారతి పైలట్

### ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి



## భూభారతి రైతులకు శ్రీరామరక్ష

### ప్రజల సూచనలతో అవసరమైతే చట్టంలో మార్పులు : మంత్రి పొంగులేటి



రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి ప్రజల నుంచి వచ్చే సూచనలు సలహాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైతే మార్పులు చేస్తామని, ఈ చట్టాన్ని భూయజమానులకు మరింత చేరువ చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ

- నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు
- యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక
- 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారి పర్యవేక్షణ
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి భూభారతి , ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు.

వివరాలు 2లో..

### రేవంత్ రెడ్డి సీఎం పదవికి

# రాజీనామా చేయాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

*లగచర్లలో ఎక్స్‌ట్రాలు చేసి ప్రజలను చిత్ర హింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్ అధికారులను డిస్మిస్ చేయాలని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను...*



**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మినిస్టర్‌గా, కొడంగల్ ఎమ్మెల్యేగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని.. సిగ్గు ఉంటే ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా రాయాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్ఆర్సీ సంచలన విషయాలు బయట పెట్టారు. లగచర్ల రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ దర్యాప్తు బృందం నిర్ధారించిన సంగతి తెలిసిందే. ఇవాళ నందినగర్‌లో కేటీఆర్ నివాసంలో ఆయనను లగచర్ల బాధితులు కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్లలో ఎక్స్‌ట్రాలు చేసి ప్రజలను చిత్ర హింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్

తరువాయి 2లో

## భూ భారతితో రైతుకు మేలు

- ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు
- సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు అందజేస్తాం
- గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి సీతక్క



**మంగపేట,(నినాదం న్యూస్) :** గత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరిని దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) చీమలపాటి మహేందర్

### సీఎం ప్రజావాణి పనితీరు

## అద్భుతం, భేష్

*నాగాలాండ్ ప్రభుత్వ ఉన్నతాధికారుల కితాబు ప్రజా భవన్ లో సీఎం ప్రజావాణిని సందర్శించిన నాగాలాండ్ ప్రభుత్వ అధికారుల బృందం... ప్రజావాణి గురించి వివరించిన చిన్నా రెడ్డి, దివ్య*



**హైదరాబాద్, (నినాదం):** సీఎం ప్రజావాణి పని తీరు అత్భుతం, భేష్ అని నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కితాబు ఇచ్చారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో సీఎం ప్రజావాణిని నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారుల

### పర్యావరణ పరిరక్షణ

## ప్రతిఒక్కరి బాధ్యత

### రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వివరాలు 2లో..

### తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం

# మన అదృష్టం


### సినిమా అవార్డుల ఫంక్షన్ నభూతో న భవిష్యత్తు అన్నట్టు జరపాలి

- గత 10 ఏళ్ళు సినీ పరిశ్రమ నిరాదరణకు గురైంది
- విలువలను ప్రోత్సహించే మీడియాను కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది
- గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మల్లు



**హైదరాబాద్, (నినాదం):** గద్దర్ సినిమా అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని నభూతో నా భవిష్యత్తు అన్నట్టుగా జరపాలి అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. మంగళవారం ఎల్‌వీ ప్రసాద్ సినీ ల్యాబ్ లో నిర్వహించిన గద్దర్ అవార్డుల జ్యూరీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో సినిమా అవార్డుల ఫంక్షన్ ఏ విధంగా నిర్వహిస్తారో అందుకు ఏమాత్రం తగ్గకుండా గద్దర్ సినిమా అవార్డుల కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాదులో నిర్వహించబోయే గద్దర్ చలన చిత్ర అవార్డుల ఫంక్షన్

తరువాయి 2లో




వివరాలు 2లో..

### నా కళ్ల ముందే నా భర్తను కాల్చి చంపేశారు

- ఈ దాడి ఘటన క్షమించరానిది: రాష్ట్రపతి ముర్ము
- ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు: మోదీ
- చంపింది మేమే.. టీఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ ప్రకట


**శ్రీనగర్, (నినాదం):** జమ్మూకశ్మీర్ పర్యాటకులు లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు తెగబడ్డారు. అతి సమీపం నుంచి కాల్పులకు దిగడంతో 26 మంది టూరిస్టులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. మృతి చెందిన వారిలో ఇద్దరు విదేశీయులు కూడా ఉన్నారని సమాచారం. క్షతగాత్రులను హుటాహుటిని హెలికాప్టర్ ద్వారా పహల్గాం ఆసుపత్రికి తరలించారు. అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న టూరిస్టులపై మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఉగ్రవాదులు అతి సమీపం నుంచి కాల్పులు జరపడంతో పలువురు గాయపడ్డారు. హల్గావ్ హిల్ స్టేషన్‌కు సుమారు 5 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న బైసరాన్‌కు కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే వీలుంది. కాగా, ఉగ్రవాదుల కాల్పుల్లో తన భర్త తనకు గాయమైందని, పలువురు గాయపడ్డారని ఒక మహిళ పీటీఐ వార్తా సంస్థకు ఫోనులో తెలిపింది. తన వివరాలను ఆ మహిళ వెల్లడించనప్పటికీ క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రిలో చేర్చాలని ఆమె కోరారు. భద్రతా బలగాలను ఘటనా స్థలిని తమ అధీనంలోకి తీసుకుని ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నారు. కాగా, ఈ కాల్పులకు తామే బాధ్యులమని పాకిస్థాన్ టెర్రరిస్ట్ సంస్థ లష్కరే తొయిబాకు అనుబంధంగా ఉన్న స్థానిక సంస్థ రెసిస్టెన్స్ ఫోర్స్ ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడిపై సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్రం హోం మంత్రి అమిత్‌షాకు ఫోను చేశారు. అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఘటనా స్థలికి వెళ్లాలని అమిత్‌షాను ఆదేశించారు. కాగా, పరిస్థితిని సమీక్షించేందుకు అధికారులతో అత్యున్నత స్థాయి సమావేశాన్ని అమిత్‌షా ఏర్పాటు చేశారు. హోం సెక్రటరీ, ఇంటెలిజెన్స్ బ్యూరో, హోం శాఖ సీనియర్ అధికారులు, జమ్మూకశ్మీర్ డీజీపీ అధికారులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.

**ఈ దాడి ఘటన క్షమించరానిది:రాష్ట్రపతి ముర్ము**

ఉగ్రదాడి ఘటనపై రాష్ట్రపతి ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని క్రూరమైన, అమానవీయ చర్యగా పేర్కొన్నారు. పర్యాటకులపై దాడి ఘటన క్షమించరానిదన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

## అమిత్ షాతో చంద్రబాబు భేటీ

### రాష్టానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు



**న్యూఢిల్లీ, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ లో పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులతో రాష్టానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చిలు జరుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు.

### ఒంగోలులో టీడీపీ నేత

## దారుణ హత్య

### యువగళం పాదయాత్రలో తనతోపాటు అడుగులు వేసిన వీరయ్య చౌదరి



## తప్పు చేస్తే చట్టప్రకారం చర్యలు

### హోం మంత్రి అనిత వార్నింగ్



**అమరావతి (నినాదం):** తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక ఇంటర్ విద్యార్థులకు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు కూడా అవకాశం కల్పించారు. విద్యార్థులు BIE వెబ్‌సైట్ http://tgbie.cgg.gov.in ఆన్‌లైన్ సర్వీసెస్ ద్వారా రీకౌంటింగ్‌కు ఒక్కో పేపర్ పేపర్‌కు రూ.100 చెల్లించాలి. స్కాన్ చేసిన కాపీ-కమ్-రివరిఫికేషన్ కోసం పేపర్‌కు రూ.600 ఆన్‌లైన్‌లో చెల్లించాలి. రీకౌంటింగ్, స్కాన్ చేసిన కాపీకమ్-రీ-వెరిఫికేషన్ కోసం ఫీజు ఏప్రిల్ 23 నుంచి 30, 2025వ తేదీ వరకు చెల్లించేందుకు అవకాశం ఇచ్చారు. ఇంటర్ ఫలితాలు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, కోమటి రెడ్డి విడుదల చేశారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకి అభినందనలు తెలిపారు.

## భూ భారతితో రైతుకు మేలు

జీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రం లోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కాని పక్షంలో ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి సిద్దార్థ రెడ్డి , ఎంపిడిఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి నేదునూరి చేరాలు, డిప్యూటీ తహసీల్దార్ జే.మల్లేశ్వర రావు,రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు బి.శ్రీనివాస్, కే.ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం

గురించి ప్రపంచవ్యాప్తంగా మాట్లాడుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ నిరాదరణకు గురైంది అన్నారు. 2011లో చలనచిత్ర అవార్డుల పంపిణీ కార్యక్రమం నిలిచిపోయి ప్రోత్సాహం కరువైంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం, దశాబ్దానికి ఒకరు అలాంటి మహానుభావులు పుడతారు అని కీర్తించారు. తెలంగాణ సంస్కృతి, గుండె చప్పుడును విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు గద్దర్ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి భావజాలాన్ని రాష్ట్రానికి దేశానికి ప్రపంచానికి స్పష్టమైన మార్గంలో గద్దర్ ప్రచారం చేశారని వివరించారు. ఆయన బానిని చిన్నపిల్లలు నుంచి ముసలి వాడి వరకు అనుకరించారని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్తో గద్దర్ పాదయాత్ర చేసి ప్రత్యేక రాష్ట్రానికి నాంది పలికారని వివరించారు. ఎక్కడో ఉన్న చిత్ర పరిశ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్కు తరలించి ప్రోత్సహించింది అన్నారు. చిత్ర పరిశ్రమను తరలించి ప్రోత్సాహకాలు అందించడమే కాదు, సినీ పరిశ్రమ లో పనిచేసే వారికి ఇళ్ల స్థలాలను సైతం కేటాయించాం అన్నారు. సమాజంలో అభివృద్ధి, విలువలను ప్రోత్సహించేది మీడియానే, మీడియాను కాపాడుకునే బాధ్యత పాలకులపై ఉంది అన్నారు. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు బాధ్యత గల ప్రభుత్వాలు బలమైన సినిమా రంగం ద్వారానే సమాజానికి సందేశం ఇవ్వాలి అని ముఖ్యమంత్రి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించి దశబ్ద కాలంగా ప్రోత్సాహకానికి నోచుకోని సినీ రంగానికి చేయూతనివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. భవ బంధాలు, రాగద్వేషాలకు అతీతంగా అవార్డులకు సినిమాలను ఎంపిక చేయాలని జూరీ సభ్యులను డిప్యూటీ సీఎం కోరారు. సినిమా అవార్డులతో పాటు సినీ పరిశ్రమకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిన వ్యక్తుల పేరిట అవార్డులు ఇస్తున్నాం, ఇవి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలి అన్నారు.

## సీఎం ప్రజావాణి పనితీరు అద్భుతం, భేష్

బృందం సందర్శించి ప్రజావాణి జరుగుతున్న తీరు తెన్నులను స్వయంగా పరిశీలించింది.సీఎం ప్రజావాణి గురించి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వివరించారు.సీఎం ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించడం, వాటిని ఆన్లైన్ లో సంబంధిత శాఖలకు పంపడం, డెస్క్ ఆఫీసర్స్ విధులు, హెల్ప్ డెస్క్, ఫిర్యాదుల ట్రాకింగ్ పని తీరు, తాగు నీటి సౌకర్యం, ప్రభుత్వం అందించే ఐదు రూపాయల భోజనం కేంద్రాన్ని కూడా నాగాలాండ్ అధికారుల బృందం పరిశీలించింది. సీఎం ప్రజావాణి జరుగుతున్న విధానం చాలా బాగుంది అని నాగాలాండ్ బృందం కితాబునిచ్చింది. ఈ విధానాన్ని నాగాలాండ్ రాష్ట్రంలో అమలు చేసేందుకు అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని అధికారులు తెలిపారు.నాగాలాండ్ రాష్ట్ర ఉన్నత అధికారుల బృందంలో కుశ ఫితూ, విక్ వెనో చాలే, అవేలు రుహో, అత్ సంగ్లా, తదితరులు ఉన్నారు. వీరి వెంట ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ ప్రొఫెసర్ మాధవీ రావులపాటి, పాండు రంగా రెడ్డి కూడా ఉన్నారు.

## అమిత్ షాతో చంద్రబాబు భేటీ



రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. అంతకు ముందు కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు, నిధులు ఇతర అంశాలపై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. సిఆర్ పాటిల్‌తో భేటీ అనంతరం కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మెగావాల్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ భేటీలో బాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, ఏపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చంద్రబాబు భేటి అయ్యారు. ఏపీ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చలు జరిపారు. దాదాపు గంటపాటు పీయూష్ గోయల్‌తో చంద్రబాబు చర్చలు జరిపారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుంచి తన అధికారిక నివాసం 1 జన్‌పథ్‌కు చేరుకుని, రాత్రి అక్కడే బస చేశారు. మంగళవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఘనస్వాగతం లభించింది. కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వారికి స్వాగతం పలికారు. అప్పలనాయుడు, ఆయన సతీమణి ప్రభా నాయుడు అరసవెల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పెంచబోం

భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండ లాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభా రతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు.

### యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచ ేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ , జగిత్యాల , నిజామాబాద్ వనపర్తి మంచిర్యాల గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి గారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

### ఎల్. ఆర్ .ఎస్. గడువు పెంచబోం

ఎల్ఆర్ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈసమావేశంలో స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్‌కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి రైతులకు శ్రీరామరక్ష

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజల మీద ఈ చట్టాన్నిబలవంతంగా రుద్దబోమని వారి సూచనల మేరకు ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దుతామని అందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని రైతులుకు శ్రీరామరక్షలా నిలిచే భూభారతి - 2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్ధపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదు. నాడు దొరవారి నోటి నుంచి వచ్చే మాటలే నియమాలు, నిబంధనలుగా చలామణి అయ్యాయి. ఫలితంగా ప్రజలకు కష్టాలు తప్పలేదు.

రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండ లాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరా లు, దరఖాస్తులు సేకరిస్తాం. జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి, అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తాం భూయజమానులకు న్యా యం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సిసిఎల్ఎ వరకు ఐదం చెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నాం. సిసిఎల్ఎ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్‌ను ఆశ్రయిం చవచ్చు. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. అంతేకాకుండా మీ ఫిర్యాదులను అవసరమైతే ఇంటినుంచి అధికారులకు పంపేలా పోర్టల్‌లో అవకాశం ఉంది. ఫిర్యాదులపై రెవెన్యూ శాఖ కార్యదర్శికి, మంత్రిగా నాకు కనిపించేలా పోర్టల్‌ను రూపొందించాం. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీ కల్లా రెవెన్యూ, గ్రామపరిపాలనాధికారులు మీకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. తప్పుచేసే అధికా రులపై చర్యలకు వెనుకాడబోం. గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూడాలని మంత్రి పొంగులేటి కోరారు.

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD.

E.P.No. 46 of 2024
in
O.S. No. 1323 of 2009

Between:-
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., A.S.Rao Nagar Branch.
...Decree Holder.
And
M/s.P.M.Garments & Others.,
...Judgement Debtors.

To
Mr.C.G.Kailash Kumar, S/o.C.S.Goverdhan, R/o.H.No.1-8-56/A/36, 1-8-506/55/A/37, 1-8-506/55/A/40 & 1-8-506/55/A/42, Flat No.103, Adharsh Dakshinayan Complex, Prakash Nagar, Begumpet, Hyderabad.
... J.D.No.05.

Please take notice that the above EP is filed against you for recovery of Rs.7,23.092/- (Rupees Seven Lakhs Twenty Three Thousand Ninety Two Only) and the same is posted to 02nd day of May, 2025 for your appearance in the court at 10.30 A.M. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE COURT //
M.RAHUL & A.LAVAN KUMAR, ADVOCATE
#FLAT NO.405, B-BLACK.
// NINADAM //
MAHALAKSHMI ESTATES, NIZAMPET ROAD, KUKATPALLY, HYDERABAD.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTAT: HYDERABAD

O.S. No. 1520 OF 2025

Between:
Amit Kumar Soni and others
...Plaintiffs
And
The Tahsildar, Bandlaguda and another
...Defendants

To,
All Concerned

Take notice that the Plaintiffs have filed the Suit O.S.No. 1520 of 2025 on the file ofthe VIII Junior Civil Judge, City Civil Court, Hyderabad to declare the legal status of theplaintiffs as legal heirs of Late Archana Soni and all concerned has been arrayed as Defendant 2 in the said suit. Anybody having any objection or claim regarding the same are required to enter appearance personally or through duly instructed counsel on 09- 05-2025 at 10:30 a.m. in the said court. On failure to appear on the said date you will be set ex-parte and the matter will be decided in your absence.
Date: 21-04-2025

BY ORDER OF THE COURT
Manish Kumar Agarwal
Advocate
Counsel for the Plaintiff
# 107, Ratan Vatika, 21-2-442, Charkaman, Hyderabad – 500 002,
Mobile No. 9848027336

# ఒంగోలులో టీడీపీ నేత దారుణ హత్య

**ప్రకాశం, (నినాదం):**

ఒంగోలులో దారుణం చోటు చేసుకుంది. టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరిని హత్య చేశారు. ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్య చౌదరిపై గుర్తు తెలియని దుండగులు అటాక్ చేశారు. కత్తులతో పొడిచారు. అగంతకుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. టీడీపీ నేత హత్యపై సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ దామోదర్.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. వీరయ్య చౌదరి హత్యపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరయ్య మృతదేహాన్ని రిమ్స్‌కి తరలించారు. టీడీపీ నేత హత్యతో ఒంగోలులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య వార్త తెలుసుకుని మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అంత్యత కిరాతకంగా నరికి చంపడం దారుణం అన్నారు. యువగళం పాదయాత్రలో తన తోపాటు అడుగులు వేసిన వీరయ్య చౌదరి పార్టీలో ఎంతో క్రియాశీలకంగా పనిచేసారని మంత్రి లోకేష్ గుర్తు చేసుకున్నారు. హంతకులపై కఠినచర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామని.. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి దారుణ హత్యపై హోంమంత్రి అనిత్ స్పందించారు. వెంటనే జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి మాట్లాడారు. వీరయ్యను చంపిన నిందితులను తక్షణమే పెట్టుకోవాలని ఆదేశించారు. హోంమంత్రి ఆదేశాలో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకు నేందుకు వేట సాగిస్తున్నారు. వీరయ్య చౌదరి హత్యపై ఎప్పటికప్పుడు జిల్లా పోలీసు యంత్రాంగంతో పోలీసు ఉన్నతాధికారులతో హోం మంత్రి మాట్లాడుతున్నారు. టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్యపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. హుటాహుటిన అమరావతి నుంచి ఒంగోలుకు బయలుదేరారు.

### పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన ఖర్గే, రాహుల్

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడిని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే , సీనియర్ నేత రాహుల్ గాంధీ ఖండించారు. ఉగ్రవాదంపై పోరుకు యావద్దేశం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. "ఉగ్రదాడి పరికిపందల చర్య. ఈ దాడిలో పలువురు పర్యాటకులు మృతిచెందడం, మరికొందరు గాయపడటం కలిచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరలో కోలుకోవాలని కోరుకుంటున్నారు. జమ్మూకశ్మీర్‌లో మామూలు పరిస్థితి నెలకొందంటూ ఉత్తుత్తి మాటలు చెప్పడానికి బదులు ప్రభుత్వం జవాబుదారీతనం తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి" అని రాహుల్ గాంధీ అన్నారు. లక్షితదాడులు మానవత్వానికే మచ్చ అని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఇలాంటి పరికిపంద చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. సరిహద్దు ఉగ్రవాదంపై పోరాటానికి యావద్దేశం ఐక్యంగా నిలబడాలని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోందని అన్నారు.

### రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలి

అధికారులను డిస్మిస్ చేయాలని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నాను అని తెలిపారు. భూసేకరణ కూడా చట్ట విరుద్ధంగా జరిగిందని ఎన్‌హెచ్‌ఆర్సీ చెప్పింది. దొంగ చాటుగా భూసేకరణ చేయడం ఆపకపోతే కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ అవుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్‌ఆర్సీ రిపోర్ట్‌లో చెప్పారు. సొంత నియోజకవర్గ రైతులను దారుణంగా కొట్టించిన రేవంత్ రెడ్డికి సిగ్గు, ఇజ్జత్ ఉంటే ఈపాటికి రాజీనామా చేయాలి. కానీ రేవంత్ రెడ్డికి ఇజ్జత్ లేదు. పోలీసులు తమపై లైంగిక దాడి చేశారని లగచర్ల మహిళలు ఎన్‌హెచ్‌ఆర్సీ బృందానికి తెలిపారు. రాత్రిపూట గ్రామంపై పోలీసులు దాడి చేసి మహిళల తొడలపై దారుణంగా కొట్టి, కొట్టినట్టు జడ్జి ముందు చెప్తే ఇంకా దారుణంగా కొడతామని బెదిరించారని గిరిజన మహిళలు ఎన్‌హెచ్‌ఆర్సీ వాళ్లకు చెప్పారని కేటీఆర్ తెలిపారు.

# టూరిస్టులే టార్గెట్‌గా ఉగ్రదాడి

**ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు :మోదీ**

టూరిస్టులే లక్ష్యంగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకే లేదని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్టశక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. దీనికి ముందు, సౌదీ పర్యటనలో ఉన్న మోదీ పహల్గాం ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు. దాడి ఘటన గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి భద్రతా పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు.

**తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా..**

పర్యాటకులపై ఉగ్రవాదులు జరిగిన దాడి తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు. "ఈ ఘటనను ఖండించడానికి మాటలు కూడా చాలవు. మన అతిథులపై జంతువుల్లా, అమానవీయంగా జరిపిన దాడి ఇది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నాం. శ్రీనగర్‌కు తక్షణం బయలుదేరి వెళ్తున్నాను" అని ఒమర్ ట్వీట్ చేశారు.

**ఎల్జీ ఖండన..**

పర్యాటకులపై ఉగ్రవాదిని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఖండించారు. పహల్గాం ఆసుపత్రిలో చేరిన వారికి తక్షణ వైద్య సహాయం అందించాల్సిందిగా జిల్లా యంత్రాగాన్ని అదేశించామని, ఒక క్షతగాత్రుని అనంతనాగ్ జీఎంసీకి తరలించామని చెప్పారు. బాధితులంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

**నా కళ్ల ముందే నా భర్తను కాల్చి చంపేశారు...**

అదో దారుణమైన కలలా ఉంది. మూడు నుంచి నలుగురు వ్యక్తులు మాపై దాడి చేశారు. నా భర్తను చంపేశారు. నన్ను కూడా చంపండి అని నేను గట్టిగా అరిచాను. ' మేము మిమ్మల్ని చంపం. పోయి ఈ విషయాన్ని మోదీకి చెప్పండి' అని వారిలో ఓ వ్యక్తి నాతో అన్నాడు. నా భర్త శవాన్ని కిందకు తీసుకురావటం అంత సులభం కాదు. విమానంలో తీసుకురావాల్సిందే. శవాలను వెంటనే వెనక్కు తీసుకురావాలి ' అంటూ అధికారులకు విజ్ఞప్తి చేసింది.

**చంపింది మేమే.. టీఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ ప్రకటన**



జమ్మూకాశ్మీర్‌లోని పహల్‌గామ్, బైసరీన్ వ్యాలీలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. అత్యంత సమీపం నుంచి ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఏడుగురు టెర్రరిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. టెర్రరిస్టుల కాల్పుల్లో మణించిన వారి సంఖ్య 27కు చేరింది. మరో 12 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడిన వారిని మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, తమిళనాడు, కర్ణాటకకు చెందిన వారిగా గుర్తించారు. ఇక, టూరిస్టులపై కాల్పులు జరిపింది తామేనని టీఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. సంఘటనా స్థలంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.

## తప్పు చేస్తే చట్టప్రకారం చర్యలు



ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి అనిత చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని హెంమంత్రి వంగలపూడి అనిత హితవు పలికారు. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మీ లాంటి అధికారులు కూడా జైలుకు వెళ్లారని చెప్పారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నా ఏనాడూ టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఇబ్బంది పడలేదని అన్నారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారే కానీ తమ వల్ల అధికారుల అరెస్టు జరగలేదని తేల్చిచెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే ప్రజలే సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞాపన మేరకే డోర్ డెలివరీ హత్య కేసులో పునర్ విచారణ జరుగుతోందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారంతా న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందేనని ఏపీ హోంమంత్రి అనిత వెల్లడించారు.

## హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం

గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా-తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతి, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని "తెలంగాణ రైజింగ్" బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టుబడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు. తెలంగాణ దేశానికి గేట్ వేగా.. ప్రపంచానికి విస్తరించే వేదికగా ఉంటుందని అన్నారు. హిరోషిమా-హైదరాబాద్, జపాన్-తెలంగాణ మధ్య బలమైన సంబంధాల వారధిని నిర్మిద్దామన్నారు.అసెంబ్లీ సందర్శన తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం హిరోషిమా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం, శాసనసభ్యుల బృందం రేవంత్ రెడ్డి బృందాన్ని గాంధీ మెమోరియల్, హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్‌ల వద్దకు తీసుకెళ్లింది.

# వేతనాలు రాక.. వెతలు తీరక..!

**- ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆవేదన**

**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వం జనవరి నుంచి జీతాలు చెల్లించకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో పూటగడవడం కష్టంగా ఉందని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారందరూ దారిద్ర రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు చెందిన వారే కావడంతో పిల్లల స్కూల్ ఫీజులు ఇంటికిరాయిలు నిత్యవసర సరుకుల కొనుగోలుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో 20 గ్రామాలకు గాను 15 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు.

**చాలీ చాలని వేతనాలు..** గతంలో ఒకే కేటగిరీ కింద ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు రూ.12,500 రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేది. కాని ప్రస్తుతం ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను కేటగిరీల వారీగా విభజించి జీతాలు చెల్లిస్తోంది. సంబంధిత గ్రామ పంచాయితీలో 40 శాతం జాబు కార్డుల కుటుంబాలకు ఉపాధి హామీ పనులు కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.12వేలు చెల్లిస్తున్నారు. 35 శాతం జాబు కార్డుల కుటుంబాలకు పని కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్లు క్యాటగిరి బి కింద రూ. 9.700 వేలు చెల్లిస్తున్నారు. కేటగిరి మూడు కింద సంబంధిత గ్రామం లో 30 శాతం జాబు కార్డులు కలిగిన కుటుంబాలకు పని కల్పించిన ఫీల్డ్ అసిస్టెంట్కు రూ.7,500వేలు చెల్లిస్తున్నారు. అరకొర జీతాలు కూడా సకాలం లో చెల్లించకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకు రావాల్సి వస్తోంది. ఏప్రిల్, మే నెలలో మండుటెండలో ఉపాధి హామీ కూలీలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. మండు టెండలలో విధులు నిర్వహించే తమకు వడదెబ్బ తగిలి అస్వస్థత వెళ్లడానికి చేతిలో చిల్లి గవ్వ కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫీల్డ్ అసిస్టెంట్ విధులు..** కూలీలకు100 రోజుల పని కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రధాన పాత్ర పోషిస్తారు. ఉపాధి హామీ పని స్థలాల వద్ద మస్టర్ల నిర్వహణ, పని నాణ్యత, వేతనాల చెల్లింపు, పని స్థలాల గుర్తింపు పేస్లిప్పుల పంపిణీ, ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారుల గుర్తింపులో ప్రధాన పాత్ర వహిస్తారు. సమావేశాలకు జన సమీకరణలో వీరి పాత్ర ఉంటుంది.

**రెండు మూడు రోజుల్లోనే జీతాలు ఖాతాలో జమవుతాయి**
**- అనంతగిరి ఏపీవో, శ్రీనివాస్**

ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నమాట వాస్తవం. ఇదే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం. ప్రభుత్వం కూడా స్పందించి రెండు మూడు రోజుల్లో జీతాలు చెల్లించనుంది.ఫీల్డ్ అసిస్టెంట్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.



# యువకుల ప్రవర్తనపై తల్లితండ్రులు దృష్టి పెట్టాలి

**- డ్రగ్స్ వాడకం వల్ల ఒక తరాన్ని కోల్పోతున్నాం - డాక్టర్ పి సుధాకర్**




**భీమదేవరపల్లి ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర రెండో రోజు కొనసా గింది. మంగళవారం యాత్రలో భాగంగా ఉదయం 8 గంటలకు మంగళపల్లి గ్రామంలో ప్రారంభమై గట్లనర్సింగపూర్,గొల్లపల్లి,ముస్తాపూర్ గ్రామంలో జేఏసీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు విస్తృతంగా పర్యటించినారు.ప్రతి గ్రామంలో మహిళలను యువతను సమీకరించి డ్రగ్ సేవించడం ద్వారా లోన్ యాప్స్ ద్వారా అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగ్లో లక్షలాది రూపాయలు నష్టపోయి ,ఆన్లైన్ గేమ్స్ ద్వారా నష్టపోయి కుటుంబాలు అనేక రకాలుగా బజారు పాలవు తున్నాయని తెలియజేసినారు.ముస్తాఫాపూర్ గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ టి.సుధాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ వివిధ రూపాల్లో అనగా చాక్లెట్స్,ఐస్ క్రీమ్,పౌడర్ ,సిగరెట్ ,సిరంజి ఇలాంటివి గ్రామ గ్రామాన దొరకడం వలన పాఠశాల విద్యార్థుల నుండి యువతి యువకులు విచ్చలవి డిగా వాడుతుండటం వల్ల కొద్ది నెలల్లోనే వివిధ అనారోగ్యలపాలై హాస్పిటల్స్ కు వస్తున్నారు. కొందరిని బ్రతికించలేని పరిస్థితులలో అవయవాలు అన్ని దెబ్బతింటున్నాయి అన్నారు. గంజాయి లాంటివి వాడటం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం చూపి మత్తులోకి దిగజారి తల్లిదండ్రుల ఆడవారితో విచక్షణ లేకుండా ప్రవర్తిస్తూన్న ఘటనలు చూస్తున్నాం అని అన్నారు.లోన్ యాప్స్,ఆన్లైన్ గేమ్స్,బెట్టింగ్స్ వాటిలో పాల్గొని అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు గ్రామాలలో విద్యార్థి యువత ఈ విధంగా బానిసలై అర్ధాంతరంగా తనవులు చాలుస్తున్నారు అంటే ఒక భవిష్యత్తు తరం లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. అందువల్ల తల్లులే ప్రధాన భూమిక వహించి పిల్లలను రక్షించుకో వాలని కోరారు.నేటి యాత్రలో కవ్వ లక్ష్మారెడ్డి, ఏపీఎం దేవానందం,డ్యాగాల సారయ్య, మేకల వీరన్న యాదవ్,చెప్యాల ప్రకాష్,ఇల్లందుల లక్ష్మణ్, ఎదుల పురం తిరుపతి ,గాండ్ల పద్మ,కోడూరు శ్రీదేవి,దండి లక్ష్మి, మాట్ల వెంకటస్వామి, పెట్టం కుమారస్వామి, రేణిగుంట బిక్షపతి,ఉప్పుల కుమారస్వామి, వేముల జగదీష్, మాడుగుల ఈశ్వరయ్య, మంగ రామచంద్రం, సి సి మాడుగుల నాగమణి, బొల్లంపల్లి మమత,ఎర్ర కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే కాంగ్రెస్ పాలన అభాసుపాలు

**- కాంగ్రెస్ దానికదే భూస్థాపితం - రజతోత్సవం ఇంటింటి పండగ - గులాబీ కుంభమేళా విజయవంతం చేయండి**

**- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



**ఎల్కతుర్తి / హనుమకొండ, ఏప్రిల్ 22( నినాదం న్యూస్):** ఏడాది కాలంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనా పూర్తిగా అభాసుపాలయిదని, ఆరోగ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు చేయలేకపోయారని, తెలంగాణ ప్రజల్ని వంచించి మోసం చేసారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27 న జరగనున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ ఏర్పాట్లను అయన మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్, వినయ్ భాస్కర్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపాన్ని ప్రజలు గమనించారని, ఇది ఇంటింటి పండగ అని, లక్షలాది మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ కు, సభకు ఎలాం టి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. దేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయని, కానీ బి ఆర్ ఎస్ పార్టీ ప్రత్యేకత వేరని, రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించి దాని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లిన పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు. కేసీఆర్ నాడు డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తు చేసారు. తొలి దశ ఉద్యమంలో 400 మంది విద్యా ర్థులు అమరులయ్యారని, 1972 లో 13 స్థానాలు గెలిచినా.. జాతీయ పార్టీలకు లొంగిపోయిన చరిత్ర చూశామని అన్నారు. కేసీఆర్ ఎన్నో సభలు, కేసీఆర్ ఆమరణ దీక్షను, ఉద్యమానికి దిగివచ్చిన కేంద్రం నాడు తెలంగాణ ప్రకటన చేసిందన్నారు. పదేళ్లలో తెలంగాణ ముఖ్యమం త్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని ఎన్నో పథకాలతో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలలు, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల ద్వారా తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసిం చారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని, తమకు కేసీఆర్, బి ఆర్ ఎస్ పాలన శ్రీరామ రక్ష అని తెలంగాణ ప్రజలు భావిస్తు న్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **సిద్దిపేట.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్పిఏ తేదీ: 07.06.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 28.03.2025 |
|---|---|---|
| **1) ప్రసాద్ నందల తండ్రి బాలచంద్రం,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (శ్రీ వెంకటేశ్వర టైల్స్), ఇం.నెం. 10-1-280, మంగమ్మతోట, సిద్దిపేట, మెదక్, సెల్: 8374354777, సెల్: 9866114594, పిన్కోడ్: 502103. **2) నందల నవ్య శ్రీ తండ్రి ప్రసాద్,** వయస్సు: 21 సంవత్సరాలు, ఇం.నెం. 10-1-280, మంగమ్మ తోట, సిద్దిపేట, మెదక్, సెల్: 9866114594 & 9963684568, పిన్కోడ్: 502103 **మరియు మరియొకటి నందల నవ్య శ్రీ తండ్రి ప్రసాద్,** వయస్సు: 21 సంవత్సరాలు, ఖాళీ ప్లాట్ నెం. 12, 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల విస్తీర్ణంలోని సర్వే నెం. 192/ఇ, పొన్నాల గ్రామం, సిద్దిపేట రూరల్ మండలం & జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: మెదక్, సబ్ జిల్లా: సిద్దిపేట. **3) పరాంకుశం నాగేందర్ తండ్రి సత్తయ్య,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం: 11-4-9/1, భరత్నగర్, సిద్దిపేట, మెదక్, సెల్: 9848484454, పిన్కోడ్: 502103. | రావలసిన బకాయి మొత్తం రూ. 26,62,855/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: SIDP2TF2301300006 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **నందల నవ్య శ్రీ,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 31.01.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **1137/2023, సిద్దిపేట** సబ్రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ స్థిరాస్తి:** సబ్-జిల్లా సిద్దిపేట, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, సిద్దిపేట రూరల్ మం॥ & జిల్లా, పొన్నాల గ్రా॥ వద్ద సర్వే నెం. 192/ఇలో 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 12 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 11, **పడమర:** ప్లాట్ నెం. 13, **ఉత్తరం:** చీకోటి వెంకటేశం యొక్క ఖాళీ స్థలం, **దక్షిణం:** 24 అడుగుల రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: సిద్దిపేట
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **సిద్దిపేట.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్పిఏ తేదీ: 08.12.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 28.03.2025 |
|---|---|---|
| **1) స్వామి రాజు మల్లగళ్ళ తండ్రి మల్లేశం,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ (అతిడి బ్రిక్స్), ఇం.నెం. 8-4, కుక్నూర్పల్లి, కొండపాక, మెదక్, సెల్: 9959925614, పిన్కోడ్: 502301 **మరియు మరియొకటి స్వామి రాజు మల్లగళ్ళ తండ్రి మల్లేశం,** వయస్సు: 29 సంవత్సరాలు, సర్వే నెం. 109లోని ఖాళీ భూమిలో 4840 చ॥గ॥లు లేదా 4046.72 చ॥మీ॥ల విస్తీర్ణం, కుక్నూర్పల్లి గ్రామం, కొండపాక మండలం, సిద్దిపేట జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: మెదక్-సంగారెడ్డి & ఉప-జిల్లా: చేర్యాల, **2) మల్లగళ్ళ మల్లేశం తండ్రి బిక్షపతి,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, ఇం.నెం. 8-4, కుక్నూర్పల్లి, కొండపాక, మెదక్, సెల్: 9959925614, పిన్కోడ్: 502301. **3) అచ్చిరెడ్డి సూరకంటి తండ్రి మల్లారెడ్డి,** వయస్సు: 60 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఫ్లాట్ నెం. 230, రోడ్ నెం. 20, హెచ్ఎంటి ఆఫీసర్స్ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్, కెవి రంగారెడ్డి, సెల్: 9849651813, పిన్కోడ్: 500054. | రావలసిన బకాయి మొత్తం రూ. 1,01,68,849/- | రుణము మొత్తం రూ. 70,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: SIDP2TF2305240001 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **స్వామి రాజు మల్లగళ్ళ,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 30.05.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2938/2023, చేర్యాల**సబ్రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ స్థిరాస్తి:** సబ్-జిల్లా చేర్యాల & రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్-సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా, కొండపాక మం॥, కుక్నూర్పల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 109లో 4840 చ॥గ॥లు లేదా 4046.72 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ భూమి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** మల్కి సాయిలు ఖాళీ భూమి, **ఉత్తరం:** మల్కి రాజు ఖాళీ భూమి, **దక్షిణం:** మల్లగళ్ళ మల్లేశం ఖాళీ భూమి.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: సిద్దిపేట
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **మంచిర్యాల.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్పిఏ తేదీ: 07.06.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 27.03.2025 |
|---|---|---|
| **1) శ్రీ దుర్గ ఆటో మొబైల్స్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ రోహిత్ అవిడపు,** ఇం.నెం. 2-200, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సెల్: 7680801575, పిన్కోడ్: 504293. **2) రోహిత్ అవిడపు తండ్రి శ్రీనివాస్,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (శ్రీ దుర్గా ఆటో మొబైల్స్), ఇం.నెం. 2-200, పైకాజీ నగర్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, పిన్ కోడ్: 504293, 2వ చిరునామా: ఇం.నెం. 5-6, ధస్నాపూర్ రోడ్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సెల్: 9666198022, పిన్ కోడ్: 504293. **3) మంజుల అవిడపు భర్త శ్రీనివాస్,** వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇం.నెం. 2-200, పైకాజీనగర్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సెల్: 9959049969, పిన్ కోడ్: 504293 **మరియు మరియొకటి మంజుల అవిడపు భర్త శ్రీనివాస్,** వయస్సు: 49 సంవత్సరాలు, 222.22 విస్తీర్ణము గల ప్లాట్ నెం. 3పై నిర్మించబడిన ఆర్సిసి ఇంటి నెం. 2-200, పైకాజీ నగర్ ప్రాంతం, ఆసిఫాబాద్ టౌన్, కుమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: ఆదిలాబాద్. **4) శ్రీకర్ అవిడపు భర్త శ్రీనివాస్,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (శ్రీ మహాలక్ష్మి ఆర్-క్యూబ్), ఇం.నెం. 2-200, పైకాజీనగర్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సెల్: 9866261917, పిన్కోడ్: 504293. **5) గాడికొప్పుల రాజశేఖర్ తండ్రి పోశయ్య,** వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (రియల్ ఎస్టేట్), ఇం.నెం. 10-153, రాంనగర్, మంచిర్యాల, ఆదిలాబాద్, సెల్: 9963015330, పిన్ కోడ్: 504208. | రావలసిన బకాయి మొత్తం రూ. 62,60,784/- | రుణము మొత్తం రూ. 50,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: MNCRLTF2210290003 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **మంజుల అవిడపు,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 02.11.2022,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2331/2022, ఆసిఫాబాద్** సబ్రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ స్థిరాస్తి:** సబ్జిల్లా ఆసిఫాబాద్, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ టౌన్, పైకాజీనగర్ ప్రాంతంలోని 222.22 విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 3లో నిర్మించబడిన ఆర్సిసి ఇంటి నెం. 2-200 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 3 అడుగుల గల్లి & హన్మాండ్ల సత్యనారాయణ యొక్క ఇల్లు, **పడమర:** 3 అడుగుల గల్లి & గన్నేవరం సురేష్ యొక్క ఇల్లు, **ఉత్తరం:** 20 అడుగుల రోడ్డు, **దక్షిణం:** 3 అడుగుల గల్లి & కౌతం సంతోష్ యొక్క ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: ఆసిఫాబాద్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

## హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK

### సవరణ

మా డిమాండ్ నోటీసు ప్రచురణ తేది: 11.04.2025ను రెఫర్ చేస్తూ, ఈ వార్తా పత్రికలో ప్రచురించబడిన క్ర.సం.3 కి సంబంధించి రుణగ్రహీత(ల) పేరు: శ్రీ కందగట్ల అనిల్ కుమార్ డిమాండ్ నోటీసు తేది: 25-ఫిబ్రవరి-2025గా చదువుకోవలెను మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.123 తూర్పు భాగము & పడమర: ఓపెన్ స్పేస్గా చదువుకోవలెను. ఇతర వివరాలు యధాతథం, ఎట్టి మార్పులేదు.

తేది: **22.04.2025** సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్

---

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **సిరిసిల్ల.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్పిఏ తేదీ: 08.07.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 27.03.2025 |
|---|---|---|
| **1) సునీల్ రెడ్డి తిరుమల్ రెడ్డి కేరాఫ్ బాలస్వామి,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: సేల్స్ అండ్ సర్వీస్ (మెస్సర్స్ సంజన డైరీ ఫామ్), ఇం.నెం: 10-4-89/1/ఎ, బాలానగర్, వేములవాడ, కరీంనగర్, సెల్: 9000889843, పిన్కోడ్: 505302. **2) తిరుమలరెడ్డి బాలస్వామి రెడ్డి తండ్రి జాకబ్ రెడ్డి,** వయస్సు: 64 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం: 10-4-89/1/ఎ, బాలానగర్, వేములవాడ, కరీంనగర్, సెల్: 9177075926, పిన్కోడ్: 505302 **మరియు మరియొకటి తిరుమలరెడ్డి బాలస్వామి రెడ్డి తండ్రి జాకబ్ రెడ్డి,** వయస్సు: 64 సంవత్సరాలు, సర్వే నెం. 26లోని 471 చ॥గ॥లు లేదా 395.64 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ భూమి, వేములవాడ టౌన్ & మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: రాజన్న సిరిసిల్ల, ఉప-జిల్లా: వేములవాడ **మరియు మరియొకటి తిరుమలరెడ్డి బాలస్వామి రెడ్డి తండ్రి జాకబ్ రెడ్డి,** వయస్సు: 64 సంవత్సరాలు, సర్వే నెం. 395/డిలో 249 చ॥గ॥లు లేదా 208.18 చ॥మీ॥ల విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 20, వేములవాడ పట్టణం & మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: రాజన్న సిరిసిల్ల, సబ్-జిల్లా: వేములవాడ. **3) తిరుమల రెడ్డి రోజా రమణి కేరాఫ్ సునీల్ కుమార్ రెడ్డి,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇం.నెం. 10-4-89/1/ఎ, బాలానగర్, వేములవాడ, కరీంనగర్, సెల్: 7569784388, పిన్ కోడ్: 505302. **4) ఆడేపెల్లి ప్రశాంత్ తండ్రి అంజయ్య,** వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఇం.నెం. 1-162, గోపాలరావుపల్లి, గంగాధర, కరీంనగర్, సెల్: 8885557781, పిన్కోడ్: 505445. | రావలసిన బకాయి మొత్తం రూ. 41,13,450/- | రుణము మొత్తం రూ. 40,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: SIRCITF2203190007 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **తిరుమల్ రెడ్డి బాలస్వామి,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 22.03.2022,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2330/2022, వేములవాడ** సబ్రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ "ఏ" స్థిరాస్తి:** సబ్-జిల్లా వేములవాడ, రిజిస్ట్రేషన్ జిల్లా రాజన్న సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ టౌన్ & మం॥, బాల్నగర్ వద్ద సర్వే నెం. 26లో 471 చ॥గ॥లు లేదా 395.64 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** తుమ్మ మేరిలమ్మ ఖాళీ స్థలం, **ఉత్తరం:** తిరుమల్రెడ్డి సునీల్ కుమార్ రెడ్డి ఖాళీ స్థలం, **దక్షిణం:** బోసం బాల్ రెడ్డి & అరువ బాలస్వామి రెడ్డి ఖాళీ స్థలం.
**షెడ్యూల్ "బి" స్థిరాస్తి:** సబ్-జిల్లా వేములవాడ, రిజిస్ట్రేషన్ జిల్లా రాజన్న సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 395/డి లో 249 చ॥గ॥లు లేదా 208.18 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 20 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతరుల ఖాళీ ప్లాట్, **ఉత్తరం:** ఖాళీ ప్లాట్ నెం. 19, **దక్షిణం:** ఇతరుల ఖాళీ ప్లాటు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: వేములవాడ
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

### డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-60 0032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **మంచిర్యాల.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్పిఏ తేదీ: 07.10.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 27.03.2025 |
|---|---|---|
| **1) శ్రీనివాస్ బండి తండ్రి శంకరయ్య,** వయస్సు: 44 సంవత్సరాలు, వృత్తి: సర్వీస్ (శ్రీనివాస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్క్స్), ఇం.నెం. 6-2-58/1/బి, పవర్ హౌస్ కాలనీ, గోదావరిఖని, రామగుండం, కరీంనగర్, సెల్: 9491324901, పిన్కోడ్: 505209 **మరియు మరియొకటి శ్రీనివాస్ బండి తండ్రి శంకరయ్య,** వయస్సు: 44 సంవత్సరాలు, సర్వే నెం. 317/3/1ఎలో 255 చ॥గ॥లు లేదా 213.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 8, జైపూర్ గ్రామం & మండలం, మంచిర్యాల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: ఆదిలాబాద్, ఉప-జిల్లా: మంచిర్యాల **మరియు మరియొకటి శ్రీనివాస్ బండి తండ్రి శంకరయ్య,** వయస్సు: 44 సంవత్సరాలు, సర్వే నెం. 317/3/1బిలో 255 చ॥గ॥లు లేదా 213.20 చ॥మీ॥ల విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 9, జైపూర్ గ్రామం & మండలం, మంచిర్యాల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: ఆదిలాబాద్, ఉప జిల్లా: మంచిర్యాల. **2) బండి సరిత భర్త శ్రీనివాస్,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇంటి నెం. 6-2-58/1/బి, పవర్ హౌస్ కాలనీ, గోదావరిఖని, రామగుండం, కరీంనగర్, సెల్: 8341754433, పిన్కోడ్: 505209. **3) సమ్మయ్య పొట్టల తండ్రి మధునయ్య,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (సమ్మయ్య సెంటరింగ్ వర్క్స్), ఇం.నెం. 1-21, నర్వ, జైపూర్, ఆదిలాబాద్, సెల్: 7890323159, పిన్కోడ్: 504293. | రావలసిన బకాయి మొత్తం రూ. 26,44,556/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: MNCRLTF2301200012 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **శ్రీనివాస్ బండి,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 20.01.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **1071/2023, మంచిర్యాల** సబ్రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ "ఏ" స్థిరాస్తి:** సబ్ జిల్లా మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, జైపూర్ గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 317/3/1ఎలో 255 చ॥గ॥లు లేదా 213.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 8 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** అల్లూరి స్వామి భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెంలు. 7 & 6, **దక్షిణం:** కొనుగోలుదారు యొక్క ప్లాట్ నెం. 9.
**షెడ్యూల్ "బి" స్థిరాస్తి:** సబ్ జిల్లా మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, జైపూర్ గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 317/3/1బిలో 255 చ॥గ॥లు లేదా 213.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 9 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** అల్లూరి స్వామి భూమి, **ఉత్తరం:** కొనుగోలుదారు యొక్క ప్లాట్ నెం. 8, **దక్షిణం:** చల్లా శ్రీను & కొట్టే లావణ్య యొక్క ప్లాటు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 22.04.2025,
ప్రదేశం: మంచిర్యాల
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

---

## హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK

బ్రాంచ్: బ్లాక్-బి, 3వ అంతస్తు మీనాక్షి టెక్ పార్క్, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500081.
టెలిఫోన్ నెం: 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618, వెబ్సైట్: www.hdfcbank.com

### స్వాధీనతా ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదువబడే సెక్షన్-13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు **హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకుముందు హెచ్డిఎఫ్సి లిమిటెడ్ ఉత్తర్వు తేది: 17 మార్చి, 2023** ప్రకారం గౌరవనీయులైన ఎన్సిఎల్టి ముంబయి వారిచే ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం ద్వారా హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్తో విలీనమైంది) (హెచ్డిఎఫ్సి) వారి అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు) లకు ఈ క్రింద వారి పేర్లతో సహా తెలియజేసిన బకాయి మొత్తమును వడ్డీతో సహా మరియు వర్తించబడే రేట్లతో సదరు నోటీసు/లు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తము, అనుషంగిక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొ॥గు వాటిని నేటి వరకు/రుణం తీరేవరకు తిరిగి చెల్లించమని కోరడమైనది.

| క్ర సం. | రుణగ్రహీత(లు) & సహ-రుణగ్రహీత(లు) పేరు | మొత్తము రావలసిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనత తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి పూనమ్ వెంకట్ నరసమ్మ (రుణగ్రహీత) | 31-జనవరి-2022 నాటికి రూ.42,92,645/- (రూపాయలు నలభై రెండు లక్షల తొంభై రెండు వేల ఆరు వందల నలభై ఐదు మాత్రమే) | 18-ఫిబ్రవరి-2022 | 21-ఏప్రిల్-2025 (భౌతిక స్వాధీనత) | భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ టౌన్ మరియు మండలం, శ్రీహరిపురి కాలనీ వద్ద ఉన్న 198.33 చ.గ.లు లేదా 165.82 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మించబడిన 1214.83 చ.అ.లు లేదా 112.86 చ.మీ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 745 ఎస్, ప్లాట్ నెం. 39లోని ఇం.నెం. 22-1-179/64 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 40.0 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: గారపాటి అంకిత చౌదరి యొక్క ప్లాట్ నెం.37, ఉత్తరం: ప్లాట్ నెం.38, దక్షిణం: హసీబ్ రుక్సానా భర్త మొహమ్మద్ గయాసతుల్లా యొక్క ప్లాట్ నెం.40. |
| 2 | శ్రీమతి అమర్లపూడి ప్రమీల (రుణగ్రహీత) | 30-నవంబర్-2024 నాటికి రూ.65,59,989/-(రూపాయలు అరవై ఐదు లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | 28-డిసెంబర్-2024 | 16-ఏప్రిల్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | వరంగల్ (ఆర్.ఓ.), జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలోని మరియు రిజిస్ట్రేషన్ జిల్లా హన్మకొండ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమకొండ జిల్లా, వడ్డేపల్లి, అశోక కాలనీ వద్ద ఉన్న వడ్డేపల్లి రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నెం. 146/ఎలోని 129.00 చ.గ.లు లేదా 107.85 చ.మీ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం. 28 భాగములోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. ఫ్లింత్ ఏరియా 495 చ.అ.లు, మొదటి అంతస్తు ఆర్.సి.సి. ఫ్లింత్ ఏరియా: 495 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో జిడబ్ల్యుఎంసి ఇం.నెం. 2-4-1454/1 గల ఖాళీ ప్రదేశముతో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్రేమ్ కుమార్ యొక్క ఇంటి నం.2-4-1296 & కాంపౌండ్ వాల్, దక్షిణం: 15'0" రోడ్డు, తూర్పు: పురుషోత్తం యొక్క ఇంటి నం.2-4-1454 & కాంపౌండ్ వాల్, పశ్చిమం: బి. చేరాలు మరియు ఇతరుల ప్లాట్. |
| 3 | శ్రీ మాడుగుల సాదయ్య (రుణగ్రహీత) | 30-నవంబర్-2024 నాటికి రూ.44,70,112/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్బై వేల నూట పన్నెండు మాత్రమే) | 28-డిసెంబర్-2024 | 16-ఏప్రిల్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హుజూరాబాద్ అధికార పరిధిలోని హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలం, హుజూరాబాద్ గ్రామం వద్ద ఉన్న హుజూరాబాద్ గ్రామం యొక్క సర్వే నెం. 2372/డిలోని గ్రౌండ్ ఫ్లోర్ ఆర్సిసి ఫ్లింత్ ఏరియా 744.43 చ.అ.లతో కవర్ చేయబడి ఉండి రోడ్డు ప్రభావిత ఏరియా 18.62 చ.గ.లు నికర ఏరియా 150.58 చ.గ.లు అనగా 125.89 చ.మీ.లు, 169.20 చ.గ.లు (లేదా) 141.45 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి నం.12-12-351, (పిటిఐఎన్ అసెస్మెంట్ నం.1173002978) గల ఖాళీ ప్రదేశముతో నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30' అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు, పశ్చిమం: జి మొగిలి యొక్క ఇంటి నెం.21-258 మరియు లింగయ్య యొక్క ప్లాట్, ఉత్తరం: రమేష్ యొక్క ప్లాట్, దక్షిణం: వెంకటస్వామి యొక్క ప్లాట్. |

* భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు మరియు / లేదా తీరేవరకు.
అయినప్పటికీ పైన తెలిపిన రుణగ్రహీత/లు పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సదరు రూల్స్లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచు హెచ్డిఎఫ్సి వారి అధీకృత అధికారి/లు పైన తెలిపిన స్థిరాస్తి(ల)ను/ సెక్యూర్డ్ ఆస్తి(ల)ను పైన తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనది.
కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత(ల)ను మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా పైన తెలిపిన స్థిరాస్తి(లు) / సెక్యూర్డ్ ఆస్తి/ల పై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్డిఎఫ్సి వారికి తనఖా క్రింద వర్తించును.
సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్సెక్షన్ (8) లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు ఇదే సరైన సమయమని భావించమని కోరుతూ రుణగ్రహీత/ల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.
తీసిని పంచనామా కాపీలు మరియు చేసిన జాబితా దిగువ సంతకందారు వద్ద లభించును మరియు సదరు రుణగ్రహీత(లు) ఏదేని పని దినమున కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సంబంధిత కాపీని సేకరించవల్సిందిగా కోరబడుతున్నారు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 22-ఏప్రిల్-2025
హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి
రిజిస్టర్ కార్యాలయం: హెచ్డిఎఫ్సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి- 400013

## సంకుచిత రాజకీయాలతో
# మతతత్త్వానికి ఆజ్యం

సంపాదకీయం

మహారాష్ట్రలో ముస్లిం సత్యశోధక్ మండలి వ్యవస్థాపకుడు, ముస్లిం లౌకిక, ప్రజాస్వామ్య, సంస్కరణ వాది హమీద్ దల్వాయి ఇస్లాం మత, సామజిక, రాజకీయ చరిత్రతో పాటుగా ముస్లిం మనస్తత్వాన్ని ఎలాంటి అపోహలు లేకుండా నిస్పాక్షికంగా విశ్లేషిస్తూ 'లౌకిక భారతదేశంలో ముస్లిం రాజకీయాలు' అనే గ్రంథాన్ని రాశారు. ఈ పుస్తకాన్ని ఆనందేశి నాగరాజు తెలుగులోకి అనువదించారు. నేటి భారతంలో ఒకవైపు అన్నిరకాల అభివృద్ధి నిరోధక, ఛాందస, పునరుద్ధరణ సంప్రదాయవాదులు, మరోవైపు ఆధునిక ఉదారవాదుల మధ్య నిజమైన సంఘర్షణ జరుగుతున్నది. భారతీయ రాజకీయ నాయకులు దూరదృష్టి లోపించి స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల వారు ఎల్లప్పుడూ సంప్రదాయవాదాన్నీ, మతతత్వాలను బుజ్జగిస్తారు. ఏనాడూ వాటిని వ్యతిరేకించరు. అందువల్ల, అన్ని రకాల మతతత్వాలపై రాజకీయాలకతీతంగా ఉమ్మడి పోరు చేయడానికి అన్నివర్గాల ఉదారవాద మేధావుల మధ్య అంగీకారం ఏర్పడాల్సిన అవసరం ఉన్నది. ఇదిగనుక జరగకపోతే, భారత దేశంలో ఉదారవాదం, ప్రజాస్వామ్యం క్రమంగా నశించి తీరుతాయి. దల్వాయి భారతదేశంలోని సెక్యులర్ పార్టీల నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తూ ఇలా అన్నాడు... భారతదేశంలో మతతత్వాన్ని సమూలంగా నిర్మూలించడానికి ఏ రాజకీయ పార్టీ కూడా కచ్చితమైన చర్యలు తీసుకోవడం లేదు. వారు ముస్లింలను సంతృప్తి పరచడానికే చూస్తారు. నా సొంత పార్టీ ఎస్ఎస్‌పీ కూడా ఇందుకు మినహాయింపు కాదు. రాజకీయాలకతీతంగా ఈ సమస్య పరిష్కారం కోసం ఒక సంస్థ ఏర్పడాలి. హమీద్ దల్వాయి మహారాష్ట్రలోని ఒక పల్లెటూరులో నిరుపేద ముస్లిం కుటుంబంలో 1932లో జన్మించారు. మూడుసార్లు తలాక్ (విడాకులు) పదాన్ని ఉచ్చరించి ముస్లిం వివాహితకు భర్త యథేచ్ఛగా విడాకులు ఇవ్వవచ్చని చెప్పే ముస్లిం వ్యక్తిగత షరియా చట్టాన్ని ఆధునీకరించాలనీ, ముస్లింలలో బహు భార్యత్వాన్ని నిషేధించాలనీ, ఉమ్మడి పౌర చట్టాన్ని రూపొందించాలనే డిమాండ్‌తో దేశంలోనే మొట్టమొదటి సారిగా ఉద్యమించిన నిజమైన లౌకికవాద ముస్లిం మేధావి, సాంఘిక సంస్కర్త హమీద్. హేతువాది అయిన దల్వాయి అన్ని మతాల్లోని మూఢ నమ్మకాలను ప్రశ్నించి పౌర సమాజంలో అన్నిరకాల మత ప్రమేయాన్ని నిషేధించాలని కోరారు. మొదట జయప్రకాశ్ నారాయణ నేతృత్వంలోని ఇండియన్ సోషలిస్ట్ పార్టీలో పనిచేసినా, తర్వాత రాజకీయ పార్టీలకు అతీతంగా ముస్లిం సమాజంలో సాంఘిక సంస్కరణల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు. పత్రికా విలేకరిగా పనిచేసినా, మరాఠీలో కథలతో పాటుగా జాతీయ సమగ్రత, లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థల ఏర్పాటుకు ముస్లిం సమాజంలో, హిందువులలో సాంఘిక సంస్కరణల ఆవశ్యకతపై మరాఠీలో గ్రంథాలు రాశారు. అన్ని మతాల బోధనలలో శాంతి, సహనంతో పాటుగా కాలంచెల్లిన అశాస్త్రీయ భావాలూ, లౌకిక, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన అంశాలూ ఉంటాయి. ఆయా మతానుయాయులలో ఆధునిక మానవీయ, లౌకికవాద, ప్రజాస్వామ్య భావాలతో ప్రేరేపితులైన వ్యక్తులు కాలానుగుణంగా తమ తమ మతాలలో సంస్కరణలు తెచ్చినట్టయితే, ఆ మతస్థులు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థలో భాగస్వాములవుతారని దల్వాయి చెప్తూ నేను కొందరు ముస్లింల వైఖరిని విమర్శిస్తున్నానంటే, అది తమ మత విశ్వాసాలతో సంబంధం లేకుండా సమస్త భారతీయుల, దేశ విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్న విమర్శ మాత్రమే. ముస్లింలందరిపై చేస్తున్న విమర్శ కాదని స్పష్టం చేశారు. భారతదేశంలో లౌకికవాదానికి దిశా నిర్దేశం చేస్తూ భారతదేశంలోని నాగరీకులందరికి ఉమ్మడి పౌర స్మృతిని ఏర్పాటుచేయాలని పట్టుబట్టాలి. దేశంలోని అన్ని వివాహాలను ఉమ్మడి పౌర స్మృతి ప్రకారం నమోదు చేయడాన్ని తప్పనిసరి చేయాలి. మత మార్పిడులను అనుమతించరాదు. రహదారులలో రాకపోకలకు ఇబ్బందికరంగా నిర్మించిన మందిరాలనూ, మసీదులను, ఇతర ప్రార్థనా స్థలాలను తొలగించాలి. అన్ని మతాల ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. వీటిద్వారా వచ్చిన ఆదాయాన్ని కేవలం విద్య, సంక్షేమ పథకాలపైనే వెచ్చించాలి. కశ్మీర్‌కు ఇచ్చిన ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేయాలి. ఉర్దూ భాషాభివృద్ధికి అవకాశాలు కల్పించాలి. పూర్తిగా ఉర్దూ మాధ్యమంలో బోధించే పాఠశాలలకు పూర్తి భద్రత కల్పించాలి. అయితే, రాష్ట్రాల్లో ఉర్దూను 2వ అధికార భాషగా ప్రకటించాలనే డిమాండ్‌ను కచ్చితంగా తిరస్కరించాలి. భారత దేశంలోని మహిళల స్థాయిని, హక్కులను ఒకే ఒక ఉమ్మడి పౌరస్మృతి ప్రకారం నిర్దేశించాలి. ముస్లిం మహిళలు ధరించే పరదా (బురఖా) విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి. దేశ ఆర్థిక, వ్యవసాయరంగాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మాత్రమే గోవధనిషేధంపై నిర్ణయం తీసుకోవాలి. కుటుంబ నియంత్రణను పౌరులందరికీ తప్పనిసరి చేయాలి. తమ మతం కారణంగా ఈ సంస్కరణలను వ్యతిరేకించే ముస్లింలకు షరియా చట్టంలోని అన్ని అంశాలను కచ్చితంగా వర్తింపజేయాలి. భారతదేశ ప్రజలందరినీ లౌకిక విలువలతో సమైక్య పరచడం ఒక్కటే భారత మతతత్వ సమస్యకు పరిష్కారం అని ప్రతిపాదించారు. ఇస్లాం మతంలో సంస్కరణల ఆవశ్యకతను హమీద్ దల్వాయి ఈ పుస్తకంలో వివరించాడు. నిజమైన ప్రజాస్వామ్య, లౌకికవాదం మన దేశంలో వేళ్లూనుకోవాలంటే హమీద్ దల్వాయి రచనలు ప్రతీ భారతీయుడు చదివి తీరాలి.



# పుస్తక పఠన అలవాటు పలుచబడుతోందా !



నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత, తపన కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్ ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకోవాలి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు అని నమ్మాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇవ్వాలి. వారు ఇతర ఆసక్తిగల అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి.

**ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం-2025:**

పుస్తకాల ప్రాధాన్యం, వాటి అపార శక్రృతి సామర్థ్యాలను ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 23 ఏప్రిల్ రోజున " ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం (వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే)" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 2025 వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ దినోత్సవ ఇతివృత్తంగా "ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సాహిత్య పాత్ర" అని అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవ వేదికగా విద్య, సాహిత్యం, అవగాహన, సమగ్రాభివృద్ధి సాధనలో పుస్తకాల పాత్ర వెలకట్టలేనిది ప్రచారం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతున్నది. చదువును నమ్మినవాడు ఎన్నటికీ చెడిపోడని, మనం నేర్చుకున్న ప్రతి విషయం మనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యావేత్తలు మాత్రమే సమాజంలో గుర్తింపు, గౌరవాలను పొందుతారని తెలుసుకోవాలి. "పుస్తకం ఓ నిశ్శబ్ద విజ్ఞాన విస్ఫోటనం" అని గుర్తించిన వారు జీవితంలో ఎత్తుపల్లాలను సునాయాసంగా అధిగమిస్తారు.

**ప్రముఖుల జీవిత చరిత్రలు చక్కని మార్గాన్ని చూపుతాయి:**

"స్వానుభవంతో నేర్చుకున్న వారు అవివేకులు, ఇతరుల తప్పుడు అనుభవాలతో నేర్చుకున్న వారు వివేకవంతులు" అనే నినాదం విన్నాం. "నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే సూత్రం పాటిస్తూ పుస్తకాలు కొనడానికి, వ్యక్తిగత లైబ్రరీ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది, మెదడు చురుకుగా పనిచేస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మేధావుల జీవిత చరిత్తెరలు మనకు చక్కని మార్గనిర్దేశనం చేస్తూ, ప్రేరణగా నిలుస్తాయి. పుస్తక పఠనంతో విజ్ఞాన సమపార్జన జరిగి సరైన ఉద్యోగం, సమాజంలో గుర్తింపు దొరుకుతాయి. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో పౌర సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను, జీవన సాఫల్య ఫలితాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోయిన యెడల మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒకటి లేదా రెండు గంటలైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద వరకు పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి.

**పుస్తక పఠనం జీవనశైలిలో భాగం కావాలి:**

మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి సగటున 10 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్ టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్తక పఠనానికి అధిక సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది.

**కౌమారదశలోనే పుస్తక పఠనం అలవాటు కావాలి:**

అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి అలవాటు. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ ముక్క పెట్టి లేదా పేజీ మూల మలిచి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయ సందర్భాలు అనేవి ఏవీ ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం లోతులు అర్థం అవుతాయి. ఆత్మ విశ్వాసం అపారంగా పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాకపోవచ్చు, కాని పుస్తకాన్ని చదివి జ్ఞానాన్ని ఆర్జించవచ్చని మరిచి పోరాదు.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి , 9949700037**

## బహుముఖ ప్రజ్ఞాశాలి
# సుందర రామకృష్ణ

అక్కిరాజు సుందర రామ కృష్ణ వందకు పైగా సినిమాలలో నటించారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన ముఠామేస్త్రి చిత్రంలో అక్కిరాజు గవర్నర్‌గా నటించాడు. ఠాగూర్ సినిమాలో ప్రిన్సిపాల్‌గా కనిపించారు. నాగార్జున నటించిన శివ సినిమాలో లెక్చరర్‌గా, ఎగిరే పావురమా చిత్రంలో సంగీత కారునిగా ఆయన నటించి అందరినీ మెప్పించారు. శ్రీకృష్ణ తులాభారం నాటకంలో ప్రముఖ సినీనటి జమునతో కలిసి అనేక ప్రదర్శనలలో నటించారు. జెమిని టీవీలో, తేజ టీవీఛానల్‌లో పెళ్లిపందిరి కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు సుమారు 15 సంవత్సరాల పాటు వ్యాఖ్యానం చేశారు. ఆదికవి నన్నయ్య, శ్రీనాథ కవిసార్వభౌమ, అల్లసాని పెద్దన, తెనాలి రామకృష్ణ మొదలైన పాత్రలను టీవీ సీరియళ్ళలో పోషించాడు. పౌరాణిక నాటకాలలో శ్రీకృష్ణుడు, బిల్వమంగళుడు, భరతుడు, కాళిదాసు, అర్జునుడు మొదలైన పాత్రలు మంచి పేరు తెచ్చిపెట్టాయి. అక్కిరాజు సుందర రామకృష్ణ తండ్రి అక్కిరాజు రామయ్య. తల్లి అన్నపూర్ణమ్మ. ఆయన గుంటూరు జిల్లా నరసారావుపేట లో 23 ఏప్రిల్ 1949లో జన్మించారు. ప్రముఖ రచయిత అక్కిరాజు రమాపతి రావు అయన సోదరుడు. మరొక సోదరుడు అక్కిరాజు జనార్ధనరావు పేరుపొందిన జర్నలిస్ట్. నరసారావు పేటలో డిగ్రీ వరకు చదివిన సుందర రామకృష్ణ హైదరాబాద్‌లో ఎం.ఎ., ఎం.ఓ.ఎల్.,ఎం.ఫిల్ చేశారు. తరువాత ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి వేంకట పార్వతీశ కవులు – రామాయణ పద్యకృతులు అనే అంశంపై ఇరివెంటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పుచ్చుకున్నారు. థియేటర్ ఆర్ట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా చేశారు. తెలుగు సంస్కృతం ఆంగ్లం కలిపి నూతన మణిప్రవాళ భాషను సృష్టించినవారు. సందర్భోచితంగా ఉర్దూ పదాలు కూడా చాలా వాడుకున్నారు. అమ్మతోడు, కేశవామాధవా, కోనేటి రాయనికి, బాపూరమణా, తేనీటి విందు, కవీశ్వరా, శంకర నారాణీయము,రాజేశ్వరీ శతకము, శ్రీ శనీశ్వర శతకము, అమెరికాలో కవిసుందర్ – శ్యామసుందర్, కవితాశరథి దాశరథి, ఆంజనేయ శతకం, భీమన్న, భీమలింగ శతకం మొదలైన కావ్యాలు వ్రాశారు. బాల్యం నుండే నటన గానం పట్ల మక్కువ చూపేవారు. ఈలపాట రఘురామయ్య, సూరిబాబు, ఘంటసాల వెంకటేశ్వరరావు మొదలైన వారిని అనుకరించే వారు. ఆయన గొప్ప గాయకుడే కాక మంచి సంగీత దర్శకుడు కూడా. లక్ష్మీనరసింహ సుప్రభాతం, బాసర సరస్వతీ వైభవం, శ్రీకృష్ణ రాయబారం, షిర్డీసాయి సుప్రభాతం, గణేశ సుప్రభాతం, వేంకటేశ్వర స్తుతి, క్రీస్తు రక్షకా మొదలైన సి.డి.లను కూర్చి విడుదల చేశారి. ఆలిండియా రేడియో, దూరదర్శన్‌లలో ఏ గ్రేడ్ డ్రామా ఆర్టిస్ట్ గా వున్నారు. 2005లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపకుడిగా. సన్మానం పొందారు. ఇంటర్ మీడియెట్ తెలుగు పాఠ్య పుస్తకాలలో పాఠాలను తయారు చేశారు. 2007లో లెక్చరర్‌గా పదవీ విరమణ చేశారు. కవితా గాండీవి, నాట్య శ్రీనాథ, అభినవ తెనాలి రామకృష్ణ, అభినవ ఘంటశాల, పద్య విద్యామణి, కళాప్రవీణ, వశ్యముఖి తదితర బిరుదులు సత్కారాలు పొందారు.


## అనితర సాధ్యం...
# సుబ్రహ్మణ్యా శర్మ సేవాభావం

ఒక మారుమూల చిన్న గ్రామానికి రాష్ట్రస్థాయిలో పేరు తేవడం, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేట్లు చేయడం, అంతర్జాతీయ చిత్రపటంపై కూడా ఓ కుగ్రామం పేరును పరిచయము చేయడం సామాన్యమైన విషయమేమీ కాదు. దాని వెనక మొక్కవోని ధైర్యం, పట్టుదల, చిత్తశుద్ధి, అంకితభావం, విరామం ఎరుగని కృషి, అన్నిటికీ మించి అకుంఠిత కార్యదీక్ష కలబోసిన ఒక అరుదైన వ్యక్తిత్వం ఉంది. స్వలాభాపేక్ష లేని నిస్వార్థ సేవా భావం ఆ వ్యక్తిత్వంలో కలగలిసి పోయింది. ఆ అరుదైన ఆదర్శ వ్యక్తిత్వం చెందిన తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మది. పెద్దగా చదువుకోకున్నా విద్యారంగంలో, గ్రామ అభివృద్ధిలో ఇతోధిక సేవ చేసి సుబ్రహ్మణ్య శర్మ మహబూబ్ నగర్ జిల్లా, బిజినేపల్లి మండలం పాలెం గ్రామ అభివృద్ధికి మారు పేరుగా నిలిచారు. అప్పట్లోనే ఆయన సేవలను గుర్తిస్తూ జాతీయస్థాయిలో కూడా అనేక పత్రికలు ప్రత్యేక కథనాలు రాశాయి. రాష్ట్రస్థాయిలోనే గ్రామానికి పేరుతెచ్చి ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా సేవచేసి, తన స్వంత ఆస్తులనే గ్రామాభివృద్ధికి వెచ్చించిన మహనీయుడిగా నిలిచిన సుబ్బయ్య. పాలెం కుగ్రామానికి పట్టణస్థాయి వసతులు కల్పించడానికి కృషిచేశారు. తాను స్థాపించిన కళాశాలలో అభ్యసించిన విద్యార్థులందరో నేడు కవులుగా చెలామణి అవుతున్నారు. ఆయన నిలువెత్తు కాంస్య విగ్రహం అప్పటి రాష్ట్ర గవర్నరు కుముద్‌బెన్ జోషిచే ఆవిష్కరించబడింది. సుబ్బయ్య స్థాపించిన పాఠశాల పేరును తోటపల్లి సుబ్రహ్మణ్యం స్మారక ఉన్నత పాఠశాలగా పేరుమార్చి ఆయన సేవలను గుర్తించారు. 2006లో సుబ్రహ్మణ్యం చేసిన సేవలపై ప్రత్యేకంగా ఒక పుస్తకమే వెలువడింది. తోటపల్లి సుబ్రహ్మణ్యం 1926, ఏప్రిల్ 23న సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి సత్యమూర్తి, తల్లి భగీరథమ్మ. తల్లిదండ్రులు మొదట ఈయనకు పౌరోహిత్యం నేర్పాలని ప్రయత్నించారు. కాని సుబ్రహ్మణ్యంకు దీనిపై ఆసక్తి లేకుండేది. అప్పుడు గ్రామంలో ఒకేఒక పాఠశాల, అదీ కూడా ఏకోపాధ్యాయ పాఠశాల ఉండేది. అందులోనే కొంతవరకు తెలుగు, ఉర్దూ అభ్యసించారు. ప్రారంభంలో సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయుడిగా జీవనం ఆరంభించారు. కాని ఈ వృత్తిలో ఇతనికి ఆసక్తి లేకుండేది. ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి వ్యవసాయం చేయడం ప్రారంభించారు. తాను 22 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు తండ్రి మరణించడంతో కుటుంబ బాధ్యతల బరువు మోయాల్సి వచ్చింది. తమ్ముడు రామేశ్వర్‌ను ఉన్నత విద్య అభ్యసించడానికి సహాయ పడినారు. రామేశ్వర్‌కు ఉన్నత ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్ననూ అది కాదని గ్రామాభివృద్ధిలో తనకు సహకరం అందించవలసిందిగా, తనకు తోడుగా ఉండవలసిందిగా కోరడంతో చివరి వరకు రామ లక్ష్మణులులా ఆదర్శ సోదరులు ఇద్దరూ కలిసే గ్రామాభివృద్ధిలో పాలుపంచు కున్నారు. 1960 నాటికి పాలెం గ్రామం 1300 జనాభాతో జిల్లాలో పూర్తిగా వెనకబడిన ప్రాంతం. అదే సమయంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రారంభమవడంతో గ్రామాన్ని ఎలాగైనా అభివృద్ధి చేయాలనే తలంపుతో గ్రామ ప్రజలను ఏకం చేసి సుబ్రహ్మణ్యం నడుంబిగించారు. ప్రతి పంచాయతి బ్లాకులో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలని ప్రభుత్వం భావించడంతో ఆ కేంద్రాన్ని పాలెంకు రప్పించడానికి సుబ్బయ్య ప్రయత్నించారు. బ్లాకు కేంద్రం బిజినేపల్లి కాకుండా చిన్న గ్రామమైన పాలెంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అధికారులు అభ్యంతర పర్చిననూ తన శక్తినంత ధార పోసినారు. ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు కావలసిన 2 ఎకరాల భూమిని బ్లాకు కేంద్రంలో సకాలంలో సమకూరక పోవడంతో పాలెంలో తనకున్న స్వంత భూమిని ఇస్తానని, దానికి తోడు రూ 10000/– కూడా విరాళం ఇవ్వదల్చు కున్నానని చెప్పి మొదటి సారిగా గ్రామంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషిచేసి సఫలీకృతులైనారు. గ్రామంలో అధ్యాత్మిక విలువలు పెంచాలనే తలంపుతో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి పూనుకొని గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దారు. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి చేత ఆలయానికి ప్రారంభోత్సవం చేయించారు. అప్పట్లో గ్రామంలో కేవలం ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉండేది. తర్వాతి చదువులకై నాగర్‌కర్నూల్ వెళ్ళవలసి వచ్చేది. కాబట్టి ముందుగా ఉన్నతపాఠశాల నెలకొల్పాలని సంకల్పించి, దానికి అనుబంధంగా వసతి గృహాన్నికూడా ఎర్పాటుచేశారు. ఆ తర్వాత ప్రభుత్వ డిగ్రీకళాశాల, ఓరియంటల్ కళాశాల కూడా స్థాపించారు. ఇక్కడ స్థాపించబడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లాలోనే రెండవది కాగా రాష్ట్రంలోనే ఒక గ్రామంలో స్థాపించబడ్డ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మొదటిది. జిల్లాలోనే ఏకైక వ్యవసాయ పరిశోధన కేంద్రం పాలెంలో ఏర్పాటు కావడానికి కారకుడు సుబ్బయ్యనే. పట్టుబట్టి తన స్వంత భూములు కూడా దీనికై ధారబోసి పరిశౌధన కేంద్రాన్ని రప్పించు కున్నారు. 'పౌల్ట్రీ, ఇతర పరిశ్రమలు అధ్యాత్మికంగా, విద్యాపరంగా గ్రామం పేరు పొందినప్పటికీ పారిశ్రామికంగా కూడా ముందంజ వేయాలని తలచి ముందుగా సుబ్బయ్య పౌల్ట్రీ పరిశ్రమను గ్రామానికి రప్పించు కున్నారు. ఆ తర్వాత ఇతర పరిశ్రమలు కూడా గ్రామంలో స్థాపించడానికి సుబ్బయ్య కృషిచేశారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామానికి బస్సుసౌకర్యం కోసం కృషిచేసి స్టేషను నిర్మాణానికి పాటు పడ్డారు. అప్పట్లో సమితికేంద్రంలో కూడా బస్టాండ్ లేకుండేది, అయితే పాలెం గ్రామానికి భక్తులు, డిగ్రీ, ఓరియంటల్ కళాశాలలో అభ్యసించే విద్యార్థులు దూర ప్రాంతాలనుంచి వస్తున్నారని పట్టుపట్టి బస్సుస్టేషను నిర్మాణానికి కారకులయ్యారు. జిల్లాలో పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధికి కారకుడైన సుబ్బయ్య ప్రపంచ పౌల్ట్రీ సంస్థ కోరికపై అమెరికా వెళ్ళి పౌల్ట్రీ, డెయిరీ, వ్యవసాయ ఉత్పాదకతలపై పరిశోధన చేశారు. అక్కడికి వచ్చిన తర్వాత పాలెంలో అమలు చేయడానికి ప్రయత్నించారు. ఒక కుగ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా పేరుతేవడానికి సుబ్బయ్య కృషిచేయడమే కాకుండా సఫలీకృతుడైనారు. అప్పట్లో పాలెం గ్రామం రాష్ట్ర స్థాయిలో పేరు సంపాదించ డానికి సుబ్బయ్య కృషే కారణం. ప్రధాన మంత్రిని, ఎందరో ముఖ్యమంత్రులనే కాకుండా అంతర్జాతీయ స్థాయి శాస్త్ర వేత్తలను కూడా పాలెంకు రప్పించిన సుబ్బయ్య గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి వ్యక్తిగతంగా మంచి పేరు పొందారు. పాలెం సుబ్బయ్యగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి సుబ్రహ్మణ్య 1986, జూన్ 23న మరణించారు. తర్వాత ఏడాది 1987, జూన్ 22న అప్పటి గవర్నరు కుముబ్ బెన్ జోషిచే సుబ్బయ్య కాంస్య విగ్రహం గ్రామంలో ఆవిష్కరించ బడింది. 1986లో సుబ్బయ్యపై ప్రత్యేకంగా ఒక పుస్తకమే ప్రచురించబడింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# పుస్తకాల పరిరక్షణ సామాజిక బాధ్యత

ప్రపంచ పుస్తక దినోత్సవం (ప్రపంచ కాపీ హక్కుల దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. 1995 నుండి నిర్వహించబడుతున్న ఈ ప్రపంచ పుస్తక దినోత్సవం రోజున పుస్తకం చదవడం, ప్రచురించడం, కాపీ హక్కులు వంటి విషయాలను ప్రోత్సహించి వాటి గురించి విస్తృత ప్రచారం చేస్తారు. ప్రపంచ ప్రఖ్యాత రచయిత మిగ్యుఎల్ డి సెర్వంటెస్ పుట్టి మరణించిన తేది ఏప్రిల్ 23, విలియం షేక్స్పియర్, గార్సియాసా డి లా వేగా వంటి రచయితలు మరణించిన తేది, అనేక ఇతర రచయితల పుట్టిన, మరణించిన తేది ఏప్రిల్ 23వ తేది అవడంవల్ల 1995, ఏప్రిల్ 23న యునెస్కో తొలిసారిగా ప్రపంచ పుస్తక దినోత్సవంను నిర్వహించింది. చినిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటాయి. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా, పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు. మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం. అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయుప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది.



గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటి ల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడా నికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హేతువులైనాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపం చంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండేవారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడుకునేది. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి...వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయా లను అర్థం చేసుకుని, పుస్తక దినోత్సవం సందర్భంగా పఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# తొలి సంతకమే చిత్తు కాగితం.. ఇది డైవర్షన్ సర్కార్..!

**వైఎస్సార్‌సీపీ నేత ఆర్కే రోజా**



**విజయవాడ, (నినాదం న్యూస్):** ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత ఆర్కే రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. టీడీపీ సర్కార్ తీరుపై నిప్పులు చెరిగారు.ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు గారడీ మాటలు చెప్పి,లేనిపోని హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టారని మాజీ మంత్రి రోజా అన్నారు.తీరా అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆమె ఫైర్ అయ్యారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను నట్టేట ముంచారని చెప్పిన ఆమె... ఆయన పెట్టిన మొదటి సంతకం ఓ చిత్తు కాగితంతో సమానమన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వారు గ్రామాల్లోకి వెళ్లే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. అందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని రోజా ఎద్దేవా చేశారు.

**డైవర్షన్ పాలిటిక్స్.. డర్టీ కేసులు**

ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకు, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ ప్రభుత్వం 'డర్టీ డైవర్షన్ పాలిటిక్స్' ఆడుతోందని రోజా ఆరోపించారు. "పీఎస్ఆర్ ఆంజనేయులు లాంటి నిజాయితీపరులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు వైఎస్సార్‌సీపీ నేతలు ఎవరూ భయపడరని చెప్పిన రోజా... కొందరు పోలీసులు అత్యుత్సాహంతో తప్పులు చేస్తున్నారని వార్నింగ్ ఇచ్చారు. వారందరినీ భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చట్టప్రకారం శిక్షించి తీరుతామని హెచ్చరించారు.

**అమరావతిలో భారీ దోపిడీకి ప్లాన్**

చంద్రబాబుకు నిజంగా దమ్ముంటే ఫైబర్ నెట్,స్కిల్ స్కామ్‌లపై విచారణ జరిపించాలని మాజీ మంత్రి రోజా డిమాండ్ చేశారు.స్కిల్ స్కామ్‌లో అక్రమాలు చేసి గతంలో అరెస్ట్ అయిన చరిత్ర ఆయనదని గుర్తు చేశారు.ఆ కేసును ఇప్పుడు ఎందుకు తొక్కిపెడుతున్నారని ప్రశ్నించారు.తనపై ఉన్న కేసులపై సీబీఐ విచారణకు సిద్ధమా అని రోజా సవాల్ విసిరారు.అమరావతి పేరుతో మరో భారీ దోపిడీకి తెరలేపుతున్నారని రోజా ఆరోపించారు. గతంలో రూ.36 వేల కోట్లుగా ఉన్న టెండర్ల అంచనాలను ఇప్పుడు రూ.77 వేల కోట్లకు ఎలా పెంచారని నిలదీశారు.ఇది ప్రజాధనాన్ని దోచుకోవడం కాదా? అమరావతిలో చంద్రబాబు మనుషులు, ఆయన సామాజిక వర్గం తప్ప ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉండకూడదా? ఈ అంచనాల పెంపుపై ప్రధాని మోదీ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు.రాష్ట్రాన్ని చంద్రబాబు ఏటీఎంలా వాడుకుంటున్నాడని గతంలో మోదీనే అన్న మాటలు గుర్తుచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ల్యాండ్, లిక్కర్, మైనింగ్ మాఫియా రెచ్చిపోతోందని రోజా ఆరోపించారు. చంద్రబాబు తెచ్చిన నూతన మద్యం పాలసీ వల్లే మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. మాజీ సీఎం జగన్ 43 వేల బెల్టు షాపులు తీసేస్తే, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మళ్లీ వాటిని పెంచుతోందన్నారు.దీనికి మిథున్ రెడ్డికి ఏం సంబంధమని ప్రశ్నించిన ఆమె,ఆయనపై బురద జల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు. శ్రీవారి లడ్డూపై విష రాజకీయం చేశారని, సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు.టీటీడీ గోశాలలో వందల ఆవులు చనిపోతే కనీసం ఒప్పుకునే పాపాన పోలేదని రోజా అన్నారు. తిరుమలలో హత్యలు జరిగే పరిస్థితి వచ్చిందన్నారు. శ్రీకూర్మంలో తాబేళ్లు చనిపోతే పవన్ కళ్యాణ్ ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించిన రోజా.. పిఠాపురంలో మహిళపై అత్యాచారం జరిగినా, దళితులను వెలేసినా ఆయనకు పట్టదా అని నిలదీశారు. చంద్రబాబుకు కష్టం వచ్చినప్పుడు మాత్రమే పవన్ బయటకు వస్తారని ఎద్దేవ చేశారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్, బీజేపీ నేతలు ఈ ఘటనలపై ఎందుకు నోరు మెదపడం లేదని అని ప్రశ్నించారు.

**చంద్రబాబు విజన్ కాదు..విస్తరాకుల కట్ట**

చంద్రబాబుది విజన్ కాదు, అదో విస్తరాకుల కట్ట అని సెటైర్ వేశారు రోజా. ఆయనపై ఉన్న కేసులన్నీ విచారిస్తే అసలు విజనరీ ఎవరో, నేరస్తుడెవరో తేలుతుందన్నారు.కుప్పంలో ఇల్లు కట్టుకోకుండా అమరావతిలోనే ఎందుకు కట్టుకున్నారో చెప్పాలని రోజా అడిగారు.వారాంతాల్లో చంద్రబాబు, పవన్ హైదరాబాద్ ఎందుకు వెళ్తున్నారు? అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి 60 ఎకరాల భూమి ఎలా కట్టబెట్టారు? దావోస్ వెళ్లినా ఒక్క కంపెనీ రాలేదు కానీ, ఇలాంటి దొంగ కంపెనీలకు మాత్రం భూములా? ఈ కేటాయింపును వెంటనే ఆపాలని రోజా డిమాండ్ చేశారు.ప్రజలు చంద్రబాబు పాలన చూసి నవ్వుకుంటున్నారని చెప్పిన రోజా... రాజకీయాల కోసం దేవుళ్లను వాడుకుంటే కష్టాలు తప్పవనే విషయాన్ని చంద్రబాబు,పవన్ గ్రహించాలని రోజా హితవు పలికారు.

**జగన్ బయటికొచ్చి మాట్లాడు..**

# వరుస అరెస్టులపై హోంమంత్రి సవాల్..!





**అమరావతి, (నినాదం న్యూస్):**ఏపీలో విపక్ష వైసీపీని టార్గెట్ చేస్తూ వరుస అరెస్టుల పర్వం కొనసాగుతోంది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త పాలేటి కృష్ణవేణితో ప్రారంభిస్తే గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి పాల్పడిన రాజ్ కసిరెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు వరకూ వరుస అరెస్టులు చోటు చేసుకుంటున్నాయి. దీనిపై వైసీపీ తీవ్ర విమర్శలు దిగుతోంది. వీటిపై ఇవాళ హోంమంత్రి వంగలపూడి అనిత ఘాటుగా స్పందించారు.తమ ప్రభుత్వ హయాంలో అధికారుల అరెస్టులు జరగడం లేదని, వైసీపీ హయాంలో తప్పులు చేసిన వారిని మాత్రమే అరెస్టు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత క్లారిటీ ఇచ్చారు. గతంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు అరెస్టు చేశారని గుర్తుచేశారు. తమ పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారని, అప్పట్లో మహిళలని కూడా చూడకుండా ఇబ్బందులు పెట్టారని హోం మంత్రి గుర్తుచేశారు. గతంలో టీడీపీ నేతల్ని వేధించడానికి సీఐడీని వాడిన వ్యక్తి జగన్ అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాత్రం పారదర్శకంగా తప్పు చేసిన వారిని మాత్రమే చట్ట ప్రకారం శిక్షిస్తున్నట్లు హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు. టీడీపీ కార్యకర్తల్ని, నేతల్లో ఇలాంటి వారిపై ఆవేశం ఉన్నా తాము మాత్రం వారిని చట్ట ప్రకారమే శిక్షిస్తున్నట్లు తెలిపారు. గతంలో జగన్ వల్ల శ్రీలక్ష్మి వంటి అధికారులు జైలుకెళ్లారని, ఇప్పుడు కూడా వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులే ఎందుకు జైలుకెళ్తున్నారో జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. అలాగే అరెస్టులపై జగన్ నాలుగు గోడలు దాటి బయటికి వచ్చి మాట్లాడాలని విసిరారు.

# నా కేసు సంగతేంటి ? సీతారామాంజనేయులు అరెస్టుపై రఘురామ ప్రశ్న..!





**విజయవాడ,(నినాదం న్యూస్):**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ముంబై నటి కాదంబరి జెత్వానీ కేసులో మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయుల్ని పోలీసులు అరెస్టు సంచలనంగా మారింది. ఇవాళ హైదరాబాద్ లో అరెస్టు చేసిన సీతారామాంజనేయుల్ని పోలీసులు విజయవాడకు తీసుకొస్తున్నారు. జెత్వానీ కేసులో పీఎస్సార్ ఆంజనేయుల్ని అరెస్టు చేయడంపై వైసీపీ నుంచి విమర్శలు వినిపిస్తున్న వేళ ఇవాళ చోటు చేసుకున్న పరిణామం చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు స్పందిస్తున్నారు.ఇదే క్రమంలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. ఉదయం 9 గంటలకు టీవీల్లో ఓ శుభవార్త విన్నానని రఘురామ తెలిపారు. అప్పట్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సీఐడీ అధికారిగా, ఇంటెలిజెన్స్ చీఫ్ గా అనేక కార్యక్రమాల్లో జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చిన వ్యక్తిగా సార్థక నామధేయుడిగా పీఎస్సార్ ఉన్నారని రఘురామ తెలిపారు. ముందుగా తనపై దాడి, ఆ తర్వాత జత్వానీ కేసుల్లో పీఎస్సార్ కీలకంగా ఉన్నారన్నారు.తనపై దాడి చేసిన కేసులో పీఎస్సార్ ఏ2గా ఉన్నారని, పీఎస్సార్ వ్యవహర్త అని, పీవీ సునీల్ కూడా వధవ పనులు చేయడంలో ముందుంటాడన్నారు. వీరిద్దరూ తనపై దాడికి వ్యూహరచన చేశారన్నారు ఇప్పుడు జత్వానీ కేసులో సీతారామాంజనేయుల్ని అరెస్టు చేశారన్నారు. అరెస్టు చేసినప్పుడు రఘురామ కేసులోనూ ఆయన ఏ2గా ఉన్నారని అంతా చెప్పుకున్నారన్నారు. పీఎస్సార్ అరెస్టు తర్వాత చాలా మంది తనకు ఫోన్ చేసి మీ కేసు ఎంతవరకూ వచ్చిందని అడుగుతున్నారని రఘురామ తెలిపారు.పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టు తరహాలోనే తన కేసులో మరో ఐపీఎస్ పీవీ సునీల్ ను కూడా అరెస్టు చేస్తారా అని రఘురామ ప్రశ్నించారు. ఇప్పటివరకూ ఆయన్ను కనీసం విచారణకు పిలవలేదన్నారు. దెబ్బలు తిన్న తనలాంటి వాడు కనీసం మారుతీ 800 కారు వేగంతో విచారణ జరుగుతుందని ఆశిస్తున్నారు. కానీ రోడ్డు రోలర్ గా ఈ విచారణ సాగుతోందన్నారు. ఓసారి విచారణ వేగం పుంజుకుంటే ఇక ఆగదని తాను నమ్ముతూ వస్తున్నట్లు తెలిపారు.మరోవైపు తనపై సుమోటో కేసు పెట్టిన సునీల్ నాయక్ ఇప్పుడు బీహార్ నుంచి రానంటున్నారని రఘురామ తెలిపారు. సీతారామాంజనేయుల్ని ఎలా అరెస్టు చేశారో అదే బాటలో తన కేసు కూడా వేగం పుంజుకుంటుందని ఆశిస్తున్నట్లు రఘురామ తెలిపారు. తన కేసు రిపోర్టులు తారుమారు చేసిన డాక్టర్ ను ఇప్పటికే విచారిస్తున్నారని తెలిపారు.

# విజయసాయిరెడ్డికి బిగ్ షాక్- వైసీపీ, టీడీపీ ఒకేసారి..!



**అమరావతి(నినాదం న్యూస్):** వైసీపీ మాజీ ఎంపీ, రాజకీయాల నుంచి తప్పుకుని వ్యవసాయం చేసుకుంటానంటూ ప్రకటించి తాజాగా తిరిగి రాజకీయాల్లో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డికి ఇవాళ పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నాళ్లూ తన మాజీ పార్టీ వైసీపీలో కోటరీ రాజకీయాలపైనే విమర్శలు ఎక్కుపెడుతున్న ఆయన మద్యం కుంభకోణం విషయంలో తాను విజిల్ బ్లోయర్ గా వ్యవహరిస్తానంటూ ప్రకటించారు. మద్యం స్కాంలో మిగిలిన సంగతులు బట్టలు విప్పేందుకు సహకరిస్తానన్నారు. ఈ ప్రకటనపై వైసీపీతో పాటు టీడీపీ కూడా మండిపడ్డాయి. విజయసాయిరెడ్డి మద్యం కుంభకోణంలో పేర్లన్నీ బయటపెడతానంటూ చేస్తున్న హెచ్చరికలపై వైసీపీ నేత అంబటి రాంబాబు ఇవాళ తీవ్రంగా స్పందించారు. తమ పార్టీ నుంచి బయటకు వెళ్లిన విజయసాయిరెడ్డి ఇప్పుడు చంద్రబాబు చేతుల్లో ఉన్నారని అంబటి ఆరోపించారు. అందుకే ఆయన అలా మాట్లాడుతున్నారన్నారు. మూడున్నరేళ్ల పదవీకాలాన్ని విజయసాయిరెడ్డి వదులుకున్నారని, కూటమి కోసం తన పదవిని వదిలేశారని గుర్తుచేశారు. కూటమికి లాభం చేసే నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి మాటలకు, సాక్ష్యాలకు విశ్వసనీయత ఏముంటుందన్నారు. వారి మాటలకు, వాదనలకు విలువ ఏముంటుందని ప్రశ్నించారు.మరోవైపు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కూడా సాయిరెడ్డిపై ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. "మద్యం విజిల్ బ్లోవర్ వి కాదు, క్రైమ్ బ్లోవర్ వి" అంటూ విమర్శలు చేశారు. విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో కూర్చొని విజయ సాయి రెడ్డి నిర్వహించిన డిస్టిలరీల దందా, తయారు చేయించిన నకిలీ మద్యం వ్యవహారాలపై తనకు స్పష్టమైన సమాచారం ఉందని చింతకాయల విజయ్ స్పష్టం చేశారు. త్వరలోనే ఆ బాధితులు సిఐడీకి ఫిర్యాదు చేయను న్నారని, అప్పటికి విజయసాయి రెడ్డి బట్టలు విప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. "తస్మాత్ జాగ్రత్త" అంటూ వార్నింగ్ ఇచ్చారు.

**రామ్ దేవ్ బాబాపై**

# హైకోర్టు సీరియస్..!

**అమరావతి,(నినాదం న్యూస్):**పతంజలి ఆయుర్వేద్ వ్యవస్థాపకులు రామ్ దేవ్ బాబాపై ఢిల్లీ హైకోర్టు సీరియస్ అయ్యింది. ఇటీవల ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మరోసారి హాట్ టాపిక్‌గా మారాయి. ఓ కొత్త వ్యక్తను ప్రచారం చేస్తూ 'షర్బత్ జీహాద్' అనే పదాన్ని ఉపయోగించటం తీవ్ర స్థాయిలో విమర్శలకు దారి తీసింది. దీనిపై స్పందించిన ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు అనుచితమైనవిగా, అసహనానికి దారితీసేలా ఉన్నవిగా పేర్కొంది. ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సమాజానికి సిగ్గు చేటు అంటూ వ్యాఖ్యానించింది.రామ్‌దేవ్ బాబా పతంజలి సంస్థ నుంచి విడుదల చేసిన 'రోజ్ షర్బత్' ప్రమోషన్ వీడియోలో మాట్లాడుతూ.. కొన్ని షర్బత్‌లు అమ్మడవుతున్న డబ్బులతో మసీదులు, మద్రాసాలు నిర్మిస్తున్నారని, అదే మీరు పతంజలి షర్బత్ తాగితే గురుకులాలు, యూనివర్సిటీలు నిర్మించవచ్చునని అన్నారు. ఈ వ్యాఖ్యల్లో "షర్బత్ జీహాద్" అనే పద న్ని వాడటంతో వివాదాస్పదంగా మారింది. దీంతో ఈ వ్యాఖ్యలు రూ అఫ్జా పానీయంను ఉద్దేశించి చేసినవిగా భావించిన హమ్దర్ద్ సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. వారి ఉత్పత్తికి నష్టం వాటిల్లేలా, ద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉన్న ఈ ప్రకటనను వెంటనే తొలగించాలని కోర్టును కోరింది. హమ్దర్ద్ తరఫున సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. ఇది కేవలం వ్యాపార ప్రకటన కాదని, ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ద్వేషాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నమని తెలి పారు. ఈ క్రమంలోనే ఈ అంశంపై విచారణ జరి పిన జస్టిస్ నేహా బన్సల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ఏ రూపంలోనూ సమర్థనీయం కావని. వ్యక్తిగత నమ్మకాలు, సామాజిక బాధ్యత మధ్య గీత దాటి మాట్లాడటం తప్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పతంజలి తరపున విచారణకు హాజరైన ప్రాక్సీ కౌన్సెల్ వాదనలు వాయిదా కోరగా.. మధ్యాహ్నానికి కల్లా పతంజలి ప్రధాన లాయర్ కోర్టులో హాజరుకావాలని లేకపోతే తీవ్రమైన ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించారు. దీంతో పతంజలి ప్రధాన న్యాయవాది కోర్టు కు హాజరై సంబంధిత వీడియోను తొలగిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు విడుదల చేయబోమని స్పష్టం చేశారు. హమ్దర్ద్ సంస్థకు ఇబ్బంది కలిగించే ప్రకటనలు మళ్లీ జరగ వని వివరించారు. ఒక వారంలోపల అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ.. తదుపరి విచా రణ ను మే 1వ తేదీకి వాయిదా వేసింది. తప్పుదోవ పట్టించే ప్రకట నల విషయంలో సుప్రీం జోక్యం చేసుకుని.. రామ్‌దేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణలు నుంచి బహిరంగ క్షమాపణలు తీసుకుంది.

# వినే తీరిక చంద్రబాబుకి లేదు

**- బుద్ధా వెంకన్న షాకింగ్ కామెంట్స్**



**అమరావతి(నినాదం న్యూస్):**ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు విశాఖపట్నంలో 60 ఎకరాల భూ కేటాయింపు వ్యవహారం రాజకీయరంగు పులుముకుంది. విశాఖ ఐటీ పార్క్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడ వద్ద 56.36 ఎకరాలను ప్రభుత్వం కేటాయించడం వెనుక అక్రమాలు చోటు చేసుకున్నాయని విజయవాడకు చెందిన లోక్‌సభ మాజీ సభ్యుడు కేశినేని నాని ఆరోపించారు. టాటా కన్సల్టెన్సీ సర్వీస్‌కు భూమి కేటాయించడాన్ని ప్రశంసించారు నాని. ఇదే- పలు ఐటీ దిగ్గజ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించడానికి, వేల సంఖ్యలో ఉద్యోగాలను కల్పించడానికి, తద్వారా రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు దార్శనికతకు ఇది అద్దం పట్టిందని పేర్కొన్నారు.అదే సమయంలో ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూముల కేటాయింపు ప్రక్రియను కేశినేని తప్పుబట్టారు. అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ సంస్థకు 60 ఎకరాల భూమి కేటాయింపుపై విధానపరమైన అనుమానాలు వ్యక్తమౌతోన్నాయని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు చంద్రబాబుకు లేఖ రాశారు. తన ఫేస్‌బుక్ అధికారిక అకౌంట్‌లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు. ఉర్సా క్లస్టర్స్ సంస్థ ఏర్పాటైన కొన్ని వారాలకే భారీ ఎత్తున భూమిని కేటాయించడం సహేతుకం కాదని అన్నారు. ఈ సంస్థకు ఎలాంటి అనుభవం లేకపోవడం, భారీ ప్రాజెక్టులను అమలు చేయడానికి తగిన నేపథ్యం లేకపోవడాన్ని ఆయన ఎత్తి చూపారు.సంస్థ డైరెక్టర్లలో ఒకరైన అబ్బూరి సతీష్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి అత్యంత సన్నిహితుడని, కాలిఫోర్నియాలో కలిసి చదువుకున్నారని నాని తెలిపారు. 21 సెంచరీ ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలో భాగస్వామ్యులుగా ఉండేవారని గుర్తు చేశారు. ఆ సంస్థ ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసగించిందనే ఆరోపణలు ఉన్నాయని చెప్పారు.ఉర్సా క్లస్టర్స్‌కు భూ కేటాయింపుల వెనుక కేశినేని చిన్ని ప్రమేయం ఉందని నాని ఆరోపించారు. ఎంపీగా, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆయన తన పలుకుబడిని ఉపయోగించి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని అన్నారు. ఇసుక, ఫ్లై యాష్, గ్రావెల్ మైనింగ్, క్యాసినో, రియల్ ఎస్టేట్ మాఫియాల్లో చిన్ని ప్రమేయం ఉందని విమర్శించారు.దీనిపై విజయవాడకే చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఘాటుగా రియాక్ట్ అయ్యారు. కేశినేని నాని చేసిన విమర్శలను తప్పుబట్టారు. కేశినేని చిన్నిపై ఆరోపణలు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎదురుదాడికి దిగారు. ఎంపీ సీట్ ఇవ్వలేదనే కారణంతో మొదటి నుండి సొంత తమ్ముడిపై నాని ఏదో ఒక ఆరోపణలు చేస్తూనే ఉన్నాడని బుద్దా వెంకన్న గుర్తు చేశారు. గతంలో సొంత తమ్ముడి భార్యపైనే కేసు పెట్టాడని విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు చేస్తోన్న రాష్ట్రాభివృద్ధిని నిలువనా అడ్డుపడుతున్నాడంటూ మండిపడ్డారు.కేశినేని శివనాథ్ (చిన్ని) ఇంజినీరింగ్ క్లాస్ మేట్ కంపెనీకి ల్యాండ్ ఇవ్వకూడదు అని నాని అడ్డుపడుతున్నాడని ధ్వజమెత్తారు. బ్యాంకులకు రుణాలు కట్టలేక వస్తుందని, కార్మికులకు జీతాలు చెల్లించలేక వస్తుందని ట్రావెల్స్ బోర్డు తిప్పేసి, కొన్ని వేల కోట్ల రూపాయలను పంగనామం పెట్టిన కేశినేని ఇలాంటి నీతులు చెప్పడం సరికాదని ఎద్దేవా చేశారు.ఎవరెవరికి ఏ ఏ చెయ్యాలో, ఏ పరిశ్రమలను ఎలా తీసుకురావాలో చంద్రబాబుకు బాగా తెలుసునని బుద్ధా వెంకన్న అన్నారు. మధ్యలో నాని ఉపన్యాసాలు వినేంత తీరిక, ఆయనతో చెప్పించుకునేంత ఖర్మ చంద్రబాబుకు లేదని చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పక్కన చేరారని ప్రజలు ఛీ కొట్టిన విషయాన్ని నాని మరచిపోయినట్టున్నారని చురకలు అంటించారు.

# విశాఖ తిరుపతితో పాటు ప్రత్యేక రైలు పొడిగింపు!



**అమరావతి,(నినాదం న్యూస్):** రైలు ప్రయాణికులకు శుభవార్త చెప్పింది దక్షిణ మధ్య రైల్వే. రైలు ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సుఖవంతమైన, సౌకర్యవంత మైన ప్రయాణం చేయడానికి వీలుగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న దక్షిణ మధ్య రైల్వే తాజాగా వేసవిని దృష్టిలో పెట్టుకొని మరొక నిర్ణయం తీసుకుంది. వేసవి రద్దీ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. పలు ప్రత్యేక రైలు సర్వీసులను పొడిగించిన దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.వేసవిలో ప్రజల సౌకర్యార్థం పలు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిన దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్ల సర్వీసులను పొడిగిస్తున్నట్టు వెల్లడించింది. విశాఖ తిరుపతి, భువనేశ్వర్ యశ్వంతపూర్ మధ్య నడుస్తున్న రైల్ సర్వీసులను పొడిగిస్తున్నట్టు రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది. విశాఖ తిరుపతి ప్రత్యేక రైలు పొడిగింపు విశాఖ తిరుపతి మధ్య నడిచే 08583 రైలు ప్రతి సోమవారం నడుస్తుంది. దీని గడువును మే 5వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. మరోవైపు తిరుగు ప్రయాణంలో 08584 రైలు ప్రతి మంగళవారం నడుస్తుంది. ఈ రైలును జూలై ఒకటవ తేదీ వరకు పొడిగించినట్టు తెలిపింది. ఏపీలో ఈ ప్రాంతాలలో రైలు ప్రయాణికులకు శుభవార్త ఇక ఈ రైలును పొడిగించడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల ,ఒంగోలు, నెల్లూరు, శ్రీకాళహస్తి రేణిగుంట స్టేషన్ లలో రైల్వే ప్రయాణికులకు లబ్ధి జరుగుతుంది. మొత్తం దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రత్యేక రైలును పొడిగించడం వల్ల 18 ట్రిప్పులు ఈ రైలు ప్రజలకు సేవలను అందిస్తుంది. భువనేశ్వర్ యశ్వంతపూర్ ప్రత్యేక రైలు పొడిగింపు కాగా భువనేశ్వర్ యశ్వంతపూర్ 02811 రైలును కూడా పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఈ రైలును మే 24వ తేదీ నుంచి జూన్ 28వ తేదీ వరకు ప్రతి శనివారం నడపనున్నారు. ఇక తిరుగు ప్రయాణంలో 02812 రైలు ప్రతి సోమవారం నడవనుంది. ఈ రైలు ప్రతి సోమవారం జూన్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. %ాత్రీంకీ =మ్యూం% బొమ్మ హెలికాఫ్టర్ ఎగరటం లేదని షాప్ యజమానిపై పోలీసులకు బాలుడి కంప్లైంట్.. వీడియో వైరల్ ఈ స్పెషల్ ట్రైన్ లలో రైలు ప్రయాణికులకు సౌకర్యం ఈ ప్రత్యేక రైలు పొడిగింపుతో ఖుర్దా రోడ్, బ్రహ్మపుర, పలాస, శ్రీకాకుళం రోడ్డు, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్డు, గిద్దలూరు, నంద్యాల, డోన్, ధర్మవరం, ఎస్ ఎస్ ఎస్ పి నిలయం, హిందూపురం స్టేషన్లలో రైల్ ప్రయాణికులకు వేసవిలో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ రైలు పొడిగింపు నేపథ్యంలో 12 ట్రిప్పులు తిరుగుతుంది. వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న నిర్ణయం పట్ల రైల్వే ప్రయాణికులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సివిల్స్ తుది ఫలితాల విడుదల

**-దుమ్మురేపిన తెలుగు తేజాలు..!**

**అమరావతి(నినాదం న్యూస్):**అఖిల భారత స్థాయి సర్వీసుల్లో అధికారుల ఎంపిక కోసం ఏటా నిర్వహించే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాలు ఇవాళ విడుదలయ్యాయి. యూపీఎస్సీ అధికారిక వెబ్ సైట్ లో ఈ ఫలితాలను అందుబాటులో ఉంచారు. గతేడాది నిర్వహించిన యూపీఎస్సీ సీఎస్ఈ పరీక్షలో ఎంపికైన 1009 మంది అభ్యర్థుల పేర్లను వెబ్ సైట్ లో పీడీఎఫ్ రూపంలో యూపీఎస్సీ అందుబాటులో ఉంచింది.ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి పలు ప్రతిష్ఠాత్మక కేంద్ర సర్వీసుల్లో ఎంపిక కోసం నిర్వహించే సీఎస్ఈ పరీక్షలో భాగంగా 1056 పోస్టులకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే 1009 మంది మాత్రమే తుది జాబితాకు ఎంపికయ్యారు. వీరి వివరాలను యూపీఎస్సీ అధికారిక వెబ్ సైట్ upsc.gov.in. లో అందుబాటులో ఉంచారు. వీరికి మెరిట్ ఆధారంగా వివిధ అఖిల భారత సర్వీసుల్లో నేరుగా అపాయింట్ మెంట్లు లభించబోతున్నాయి. ప్రిలిమినరీ, మెయిన్స్, ఇంటర్వ్యూ ఆధారంగా వీరిని ఎంపిక చేశారు. గతేడాది జూన్ 16న ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. సెప్టెంబర్ 20-29 వరకూ మెయిన్స్ నిర్వహించారు. అలాగే ఈ ఏడాది జనవరి 7 నుంచి 17వ తేదీ వరకూ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో అఖిల భారత స్థాయిలో టాపర్ గా శక్తి దూబే నిలిచారు. హర్షిత గోయల్ కు రెండో ర్యాంక్ లభించింది. తెలుగు అభ్యర్థి సాయి శివానికి 11వ ర్యాంక్ దక్కింది.యూపీఎస్సీ క్యాంపస్‌లోని పరీక్షా హాల్ దగ్గర ఫెసిలిటేషన్ కౌంటర్ అందుబాటులో ఉంచారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ పరీక్షలు లేదా నియామకాలకు సంబంధించిన ఏదైనా సమాచారం లేదా స్పష్టత పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య స్వయంగా లేదా 23385271, 23381125 మరియు 23098543 నంబర్లలో టెలిఫోన్ నంబర్ ద్వారా పొందవచ్చు.ఫలితాలు ప్రకటించిన తేదీ నుండి 15 రోజుల్లోపు మార్కులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని యూపీఎస్సీ తెలిపింది. ఈసారి సివిల్స్ ఫలితాల్లో తెలుగు తేజాలు సత్తా చాటాయి. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు, బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించారు. అలాగే అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు దక్కింది. వీరితో పాటు సాయి చైతన్య జాదవ్‌కు 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి. దీంతో తెలుగు రాష్ట్రాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# సమ సమాజ స్థాపన కోసం సిపిఐ నిరంతర పోరాటం

## సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :** అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం పేదల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. జమ్మికుంట మండల సిపిఐ పదవ మహాసభ జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరై మాట్లాడారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా ప్రజా సమస్యలపై ఉద్యమ పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుటకు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సిపిఐ నిరంతరం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని, మార్క్సిజం లెనినిజం సిద్ధాంతాలతో సమ సమాజ స్థాపనే లక్ష్యంగా దోపిడీ లేని సమాజం కోసం అంతరాలు లేని వ్యవస్థ కోసం దేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మిక, కర్షక, కులవృత్తుల సమస్యలపై దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతూ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి, ప్రజలకు ఉపయోగపడే అనేక ... కేవలం కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు సంపన్న వర్గాలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతూ కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కేంద్రంలో,రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న వారిని హామీలను అమలు పరచాలని సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని కలిగించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వేగవంతంగా అమలు చేసి పేదలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆలస్యం అవుతుందని,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, పెన్షన్ పెంపు, రైతు భరోసా తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని, లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జమ్మికుంట మండల సిపిఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గజ్జె అయిలయ్య, సహాయ కార్యదర్శిగా గరిగె రాములు, శీలం రాజేందర్, 11 మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సభలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కళ్యాణ్, మహిళా సమాఖ్య నాయకురాలు, శారద, ఐల రాజేందర్, శ్రీరాములు, సీపీఐ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి, (నినాదం): ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో మంత్రి ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నూతన పరిజ్ఞానం తో విద్యను అందించడంతో పాటు కంప్యూటర్ పై అవగాహన కల్పించడానికి అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను మంజూరు చేయడం జరిగిందని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా నూతన విద్య బోధనను అందించడం జరుగుతుందని అన్నారు. విద్యను బోధించే ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని, పిల్లల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. విద్యతో రాణించినప్పుడే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు.

# 27న జరిగే గులాబీ పండుగను విజయవంతం చేయండి



**ఎల్కతుర్తి: ఏప్రిల్ 22(నినాదం న్యూస్)** హనంకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్. భాస్కర్ మాజీ మంత్రివర్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ. తలసాని శ్రీనివాస్ యాదవ్ .ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. తక్కలపల్లి రవీందర్రావు. మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదారి బాలమల్లు నాగుర్ల వెంకన్న వాసుదేవ రెడ్డి .శోభన్ బాబు వై సతీష్ రెడ్డి. రాకేష్ రెడ్డి రాష్ట్ర.నాయకులు బీరవెల్లి భరత్. కుమార్ రెడ్డి .వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం .కిషన్ రావు. పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద .ఈనెల 27న జరగబోయే భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన అనంతరం. మీడియా సమావేశంలో మహమ్మద్ అలీ మాట్లాడుతూ. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ .ఉన్న పదవులకు పంగనామం పెట్టి కొత్త హామీలకు ఎగనామం పెట్టి ప్రజా పాలన పేరుతో మభ్యపెడుతూ రాష్ట్రాన్ని ఆగం చేస్తుందన్నారు .అనంతరం మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ .మాట్లాడుతూ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నాం గ్రేటర్ హైదరాబాద్ నుండి 50 వేల మంది ప్రజలతో సభ ప్రాంగణానికి ఈనెల 27న సాయంత్రం మూడు గంటలకు చేరుకుంటామన్నారు. కేసీఆర్ గారు ఒక్కరుగా ఉద్యమ నాయకుడిగా ముందుండి సబ్బండ వర్గాల ప్రజలతో మమేకమై ఉద్యమాన్ని భుజాన ఎత్తుకొని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. అనేకమంది తెలంగాణ కోసం అమరులయ్యారు అని అన్నారు. 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. అనంతరం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ను గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోయింది. రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి లాంటి పథకాలు మరుగున పడిపోయాయి .ఏది సంపూర్ణంగా అమలు చేయలేకపోతున్నారు మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసేందుకు సిద్ధంగ ఉన్నారు .కాంగ్రెస్ హామీలు ఇచ్చుడు వరకే కానీ నిలబెట్టుకోవడంలో విఫలమైందని అన్నారు. సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్. సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్. వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి .మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ .యేల్తూరి స్వామి .తంగేడ నగేష్. పోరెడ్డి రవీందర్ రెడ్డి. కడారి రాజు .గోల్లే మహేందర్. గుండేటి సతీష్ .నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి. గోడిశాల వినయ్ గౌడ్. జూపాక జడ్సన్. సాతూరి శంకర్. మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్. పెండ్యాల సుదర్శన్. దుగ్యాని సమ్మయ్య. సాతూరి చంద్రమౌళి. వేముల శ్రీనివాస్. కోరే రాజ్ కుమార్. దేవేందర్ రావు. బాబురావు దుకిరే రాజేశ్వర్ రావు. శివాజీ. సతీష్ హింగే రాజేశ్వరరావు. హింగే భాస్కర్. అంబాల రాజ్ కుమార్. శ్రీకాంత్ యాదవ్. చిట్టి గౌడ్. ఉట్కూరి కార్తీక్. భగవాన్ గౌడ్. నవీన్ రావ్. వంగ సతీష్. కిరణ్ గౌడ్. కొంగ ప్రవీణ్. డెంగు రమేష్. బొంకురి కార్తీక్. నవీన్. సందెల నరేష్. అనిల్ మురళి. పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి జ్ఞాన కేంద్రాలుగా నీలం రామచంద్రయ్య భవన్

**సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పొలిట్ బ్యూరో సభ్యులు కేజీ రామచందర్**





**జవహర్ నగర్ ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** కార్మిక వర్గానికి నీలంరామంద్రయ్య చేసిన సేవలుమరువలేవని కార్మిక వర్గానికి జ్ఞానకేంద్రాలుగా నీలంరామచంద్రయ్య భవన్ ఉపయోగ పడుతుందని భూమికోసం భుక్తికోసం దేశ విముక్తి కోసం పోరాడినపటిమను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎమ్ ఎల్) మాస్ లైన్ కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు కేజీ రామచందర్ అన్నారు. జవహర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్లో నూతనంగా నిర్మించిన నీలం రామచంద్రయ్య భవన్ ను మంగళవారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మేడ్చల్ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్అధ్యక్ష తన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు కేజీరామచందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణలోనే అత్యధికంగా పేదలు నివసించే ప్రాంతంగా జవహర్ నగర్ నిలుస్తుందని పేదలు ఎక్కడుంటే అక్కడే వారి హక్కుల కోసం సీపీఐ(ఎంఎల్) ఎన్నో పోరాటాలుపరిష్కారం చూపిందని అన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ కోసం ప్రభుత్వాలుమోకరిల్లుతున్న వేళ పేదలపార్టీలు ఐక్యంగా పోరాడాలనిపిలుపునిచ్చారు.అనంతరం నీలం రామచందర్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు బుర్గుల ప్రదీప్ సి పీఐ ఎంఎల్ మాస్ లైన్ హైదరాబాద్ కార్యదర్శి హన్మేష్, పద్మ, సంధ్య,నరేందర్, బాల నర్సింహా ,శివప్రసాద్, లక్ష్మిబాయి, పుణ్యవతి ,మణెమ్మ, కిరణ్,షేక్షావలి, మస్తాబ్బి, మీరా, పాషామియా, కాలేషా, శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఒకేషనల్ కళాశాల విద్యార్థి హవా

**423 మార్కులతో కాలేజ్ టాపర్ గా నిలిచిన శ్రీకాంత్**



**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ఇంటర్ బోర్డ్ మంగళ వారం ప్రకటించిన ఫలితాల్లో జమ్మికుంట లోని జమ్మికుంట ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. మొదటి సంవత్సరం ఎం.ఎల్.టి విభాగంలో వేముగంటి శ్రీకాంత్ 500 మార్కులకు గాను 423 సాధించి జమ్మికుంట ఒకేషనల్ కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన శ్రీకాంత్ ను కళాశాల ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్లా పూల బోకె అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జమ్మికుంట ఒకేషనల్ కళాశాల ఫలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. ఒకేషనల్ కళాశాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 24న హైదరబాద్‌లో మాజీ ప్రజాప్రతినిధుల సమావేశం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా ఏప్రిల్ 24న హైదరాబాద్‌లోని సుందరయ్య భవన్ లో మాజీ ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్లు మాజీ ప్రజాప్రతినిధుల యునైటెడ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే బాస్కరా చారి ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ,కౌన్సిలర్, కార్పోరేటర్స్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మంచాల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరు అవుతన్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మద్దతుగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ ఆక్షన్ కమిటీ సభ్యులు, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు మేధావులు మాజీ ప్రజా ప్రతినిధులు కళాకారులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మెనిపెస్టో లో మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ భవిష్యత్ ఉద్యమ కార్యచరన కోసం అమూల్యమైన సూచనలు సలహాలు అందజేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి జయశంకర్-భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల నుండి మాజీ ప్రజాప్రతినిధులు అదిక సంఖ్య లో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్

**హుజూర్నగర్ ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో మంగళవారం ఒక మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్ళిన చైన్ స్నాచర్. మేళ్ల చెర్వు మండలం ఎర్రగట్టు తండా గ్రామానికి చెందిన మహిళ రోజువారి కూలి పనుల నిమిత్తం కూలీ అడ్డాపైకి రాగా గోపాలపురం గ్రామంలో పని ఉందని నమ్మబలికిన ఒక అపరిచిత వ్యక్తి ఆమెని ద్వి చక్ర వాహనంపై ఎక్కించుకొని గోపాలపురం తీసుకుపోయి మంచినీళ్ల కొరకు టూ వీలర్ ఆపి మంచినీళ్ల బాటిల్ ఆమెకు అందించి ఆమె నీళ్లు తాగుతుండగా ఒక్కసారిగా ఆమె మెడలోని సుమారు తులం బంగారు గొలుసు లాక్కొని వెళ్లినట్టుగా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేయగా చైన్ స్నాచర్ కొరకు పోలీసులు వెతుకుతున్నట్లు సమాచారం.



# హలో జిన్నారం చలో వరంగల్...!

**-బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి**

**-జిన్నారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాదారం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్**

**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27వ తేదీన వరంగల్ ఎలకతుర్తి క్రాస్ రోడ్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జిన్నారం మండల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాదారం మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం గడ్డపోతారం మున్సిపాలి టీలో మాదారం గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ప్రజా వ్యతిరేకతను చవిచూసిం దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతు భరోసా, పెన్షన్ల పెంపు, కల్యాణ లక్ష్మి పథకం అమలుకు నోసుకోలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు.



# మారుతున్న కాలానికి అనుగుణంగా చదువులు అవసరం

**పిన్నాకిల్ ప్లస్ తో లోటస్ పాండ్ పాఠశాల అనుసంధానం**

**విద్యార్థులకు డిజిటలైజేషన్ లో విద్యాబోధన**

**కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు**

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మారుతున్న కాలానికి మారుతున్న చదువులు అవసరమని లోటస్ పాండ్ పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అన్నారు.. జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లోటస్ పాండ్ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 4వ తరగతి వరకు చదివిస్తున్న తల్లిదండ్రులకు, విద్యార్థుల కు సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుందని దానికి అనుగుణంగా విద్యార్థులకు విద్యను అందించడంలో పెను మార్పులు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.. ఇందుకోసం వచ్చే సంవత్సరం నుంచి లోటస్ పాండ్ స్కూల్ లో పిన్నాకిల్ ప్లస్ ప్రోగ్రాం ప్రవేశపెడుతున్నామని తెలిపారు.. దీని ద్వారా ప్రతి క్లాసులో డిజిటలైజేషన్ స్క్రీన్ పై టీచర్ తన వద్ద ఉన్న ట్యాబ్ తో విద్యార్థులకి క్లాసులను వివరిస్తూ విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు కనీసం ఒక గంట సమయం కేటాయిస్తూ విద్యార్థులు చదువులో ఏ విధంగా ఉన్నారో పర్యవేక్షణ చేయాలని దీని ద్వారా విద్యార్థులలో చదవాలనే తపన పెరుగుతుందని వారు సూచించారు.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పినాకిల్ సంస్థ అందించే డిజిటల్ క్లాసులతో పాటు టీచర్ల వ్యక్తిగత పర్యవేక్షణతో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా లోటస్ పాండ్ పాఠశాల యాజమాన్యం ముందుకు వెళ్తుందని దీనికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.అనంతరం పిన్నాకిల్ సంస్థ ప్రతినిధులు సతీష్, నరేశ్ నిపుణులు మాట్లాడుతూ.. పిన్నాకిల్ నుంచి నేషనల్ కార్రికులం ఫ్రేం వర్క్ జాతీయ విద్యావిధానం 2020 అనుసరించి టెక్స్ట్ బుక్స్ రూపొందించామని, బోధనా పద్ధతులు ఆడియో విజువల్ రూపంలో ఉంటాయని,ప్రతి క్లాస్ రూంలో టీవీ ఉంటుందని, టీచర్లకు టాబ్ ఉంటుందని, తల్లిదండ్రులకు ,విద్యార్థులకు ప్రత్యేక అప్స్ ఉంటాయని వివరించారు. తల్లిదండ్రులకు ఎలాంటి సందేహాలు ఉన్న అప్ ద్వారా నివృత్తి చేయవచ్చునని అన్నారు . సుమారు మూడు వందల మంది తల్లిదండ్రులు, స్కూల్ టీచర్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు...





# ఇంటర్ ఫలితల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజబేరి

**విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించారు**

**నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్తమ బోధన**

**విద్యార్థులు పట్టుదల,తో అత్యుత్తమ ఫలితాలు**

**ముద్దసాని రమేష్ రెడ్డి, చైర్మన్ శ్రీచైతన్య జూనియర్ కళాశాలలు కరీంనగర్**





కరీంనగర్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్) మంగళవారం రోజున ప్రకటించినబడిన ఇంటర్-2025 ప్రథమ, ద్వితీయ ఫలితాలలో మా కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారని.చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంగళవారం నాడు ప్రకటించిన ఫలితాలలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బొకెలతో సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారు. అంకిత భావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. ప్రతిభావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితాలలో యంపిసి విభాగంలో 1000 గాను ఆర్ వైష్ణవి 993, ఎ. లాస్యికా 992, జి. శ్రీనిత్య 991, పి. భరత్ రెడ్డి 991, ఇ. అకిరానందన్ 991, బైపిసి విభాగంలో ఎ. అభ్యుదయ 994, ఎన్. భార్గవి 992, పి. స్ఫూర్తిశ్రీ 990, బి. రోహిత్ 990. సిఇసి విభాగంలో ఎ. మధుమిత 961, యంఇసి విభాగంలో మెరుగు భానుప్రకాశ్ 951. మొదటి సంవత్సర ఫలితాలలో యం.పి.సి. నందు ఎ. లక్ష్మీహసిని 468, జి. శ్రీహిత 467, పి. హాసిని రావు 467, యం. సాత్విక 467, జి. శ్రీనిధి 467, కె. మైత్రి 467, 466 నందు 22 విద్యార్థులు 465 నందు 14 విద్యార్థులు బైపిసి విభాగంలో ఈ. అఖిల 437, ఔష సినివాసన్ 437, యస్ విష్ణు 436, వి. లహరి 436, అర్ అక్షయశ్రీ 436, సిహెచ్. కార్తిక్ 436, 430 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 13, యంఇసి. విభాగంలో ఎల్ కమలేశ్ కుమార్ 474, సూర మనీష 470. సిఇసి విభాగంలో టి. హరిణి 492, కె. అంజలి 491 మార్కులు సాధించారు.నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూఫ్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటి జెఈఈ తదితర పోటి పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని తెలిపారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , డీన్ జగన్ మోహన్ రెడ్డి , జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాక్రిష్ణ , మోహన్ రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తా

**కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్**

అల్వాల్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) ప్రజా అవసరాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి పనులను కూడా చేపడుతున్నానని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్య రాఘవేంద్ర కాలనీలో సుమారు 50 లక్షలతో కొనసాగుతూన్న బాక్స్ డ్రెన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలనీవాసులతో కలిసి పరిశీలించాడు.



రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టు కొని డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, బాబు, నాగేష్, ఉదయ్ కుమార్, రణధీర్, రాజేందర్,ప్రకాష్, శివ, మునీర్, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ఏదైనా విజయం అల్ఫోర్స్‌దే

- వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి లో అత్యుత్తమ మార్కులను సాధించారు.
- బైపిసి సీనియర్ ఇంటర్ విభాగంలో అంజనా 997 మార్కులు సాధించి రాష్ట్రములో అగ్రగామిగా నిలవడం జరిగింది
- డా వి.నరేందర్ రెడ్డి చైర్మెన్ అల్ఫోర్స్ విద్యాసంస్థలు

**జమ్మికుంట, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అన్ని విభాగాల్లో అల్ఫోర్స్ జయకేతనం ఏగురవేశారని విద్య సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ,మంగళవారం ప్రకటించిన ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించారు.

సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి. విభాగంలో 1000 మార్కులకు గాను జె. అంజనా 997 మార్కులు సాధించి రాష్ట్రములో అగ్రగామిగా నిలవడం జరిగింది. 11 మంది విద్యార్థులు 990 మరియు అపై మార్కులు సాధించారు.

ఏంపిసి. విభాగంలో 1000 మార్కులకు కె. రుత్విక్ 996 రాష్ట్రములో అత్యున్నత స్థానంలో నిలవగా పి. శ్రీనిత్యరెడ్డి 995 యమ్. రుత్విక 995, ఎ. లక్ష్మీప్రసన్న 995, ఎస్. సెవిత 994, వి.ఋషికేష్ 994, యమ్. అక్షత 994, వి.సాహితి 994 ఎస్. కార్తికేయ 994. జి. లక్ష్మీప్రసన్న 994. కె. వర్షిణి 994, యమ్. కీర్తి 994 మార్కులు సాధించి ఉన్నతస్థానంలో నిలిచారు. 128 మంది విద్యార్థులు 990 ఆపైన మార్కులు సాధించడం విశేషం. 900 ఆపై మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 2293.ఏంఈసి. విభాగంలోను 1000 మార్కులకు గాను వి. అక్షయ్వర్ధన్ 988. వి. రిషీత 988, మార్కులు సాధించారు.

సిఈసి. విభాగంలోను 1000 మార్కులకు గాను బి. గ్రీష్మా 987 మార్కులు సాధించారు.

జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఏంపిసి. విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. లహరి 468 హఫ్సహస్నాన్ 468, తహూరా నూర్ 468. టి. అన్విత రేడ్డి 468 సి. హెచ్. అమతౌరాజ్ 468, పి. కిర్తిశ్రీ 468, జె. ప్రసూనాశ్రీ 468 ఎన్. క్రిష్ణవేణి 468, జి. తరుణ్ 468, డి. నాగాసాగర్ 468, జె.ప్రణవ్జ 468, జి. సూర్యప్రకాశ్ 468, ఎ. శశివర్ధన్రెడ్డి 468, ఎల్. హాసిని 468, యమ్. శ్వేత 468, కె. పల్లవి 468, కె. అనుపమ 468, ఏ నిచిత 468, జి. తరుణ్ 468 జి. లక్ష్మీప్రియ 468 ఎ మొత్తం 20 మంది విద్యార్థులు 468 మార్కులు సాధించి అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 66 మంది విద్యార్థులు 467 మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని పెంచారు.ఏంపిసి విభాగంలో 440 మార్కులకు గాను నభిలాతరీమ్ 438, జోహ మహవీష్ 438, సామాపిరదోష్ 438 మార్కులు సాధించారు. 10 మంది విద్యార్థులు 437 అపై మార్కులు సాధించారు. ఏంపిసి. విభాగంలో 500 మార్కులకు గాను ఆర్. చిద్విలాస 491, మార్కులు, సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను పి. భవజ్ఞ 493 మార్కులు సాధించారు.





విద్యార్థులకు అత్యుత్తమ విద్యద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని నాణ్యమైన భోధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చు దానికి నిదర్శనం నేటి ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వీతీయ సంవత్సర ఫలితాలే అని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను.

ఇటివల ప్రకటించబడిన ఐఐటి మెయిన్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా రాణించారని, రాబోయే నీట్ మరియు ఎమ్సెట్ ఫలితాలలో కూడ అఖండ విజయం సాధిస్తారని నా ప్రగాఢ విశ్వాసం. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ మరియు విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగింది. ఇంటర్ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన మా ఆల్ఫోర్స్ అణీముత్యాలను వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందించారు.

## బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు
# భారీగా తరలి రావాలి



మహేశ్వరం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) : బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభకు లక్షలాది మంది తరలివచ్చి జయ ప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ గంగారం గ్రామ పార్టీ సీనియర్ నాయకులు మునావత్ సాలి వీర నాయక్ అన్నారు. మంగళవారం ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని, రాచరిక పాలన అని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రజలను మోసం చేస్తోందని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తోందని విమర్శించారు. ఈ నెల 27 న వరంగల్ నందు జరిగే రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలి
# అధికార పక్షానికి దడ పుట్టించాలి

- ఎల్ హెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్



మహేశ్వరం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజ యవంతం చేయాలని ఎల్ హెచ్ పి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒకే వేదికపై లక్షలాది మంది జై తెలం గాణ అని నినదిస్తే అధికార పక్షానికి దడ పుట్టాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను సాధించి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ పాలనలో విఫలమైందని ఆరోపించారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ప్రభుత్వాన్ని తిడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ను కాదని రేవంత్ రెడ్డిని నమ్మి మోస పోయామని కంటతడి పెడుతున్నట్లు చెప్పారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయా లని అడిగితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. రజతోత్సవ సభ కోసం వాల్ రైటింగ్ చేయిస్తే కాంగ్రెస్ నాయకులు వాటిని తుడిచివేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 26న నిర్వహించే జాబ్ మేళాను కావాలనే 27వ తేదీకి మార్చి పోలీసు అధికారులతో ప్రచారం నిర్వహిస్తు న్నారని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే నియో జకవర్గాన్ని అభివృద్ధి చేయాలి గానీ ఇలాంటి దిక్కుమాలిన పనులేంటని ప్రశ్నించారు. కేసీ ఆర్ ఇచ్చిన స్ఫూర్తితో హక్కులు సాధించుకో వాలని, లక్షలాదిగా రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కాగా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ్యులందరూ తరలి రావాలని రాష్ట్ర లంబాడా హక్కుల పోరాట సమితి మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు.

## చికాగో మృతవీరుల స్ఫూర్తితో పోరాడుదాం


- మేడే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి
- టీఏకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు దాసర రమేష్



జయశంకర్‌భూపాలపల్లి బ్యూరో, (నినాదం): అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాటం చేయాలని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యుడు దాసర రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేసే సంఘటిత రంగ కార్మికులు ఐదు కోట్ల మంది ఉన్నారని, 45 కోట్ల మంది ప్రైవేటు రంగ పరిశ్రమలలో అసంఘటిత కార్మికులుగా వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. సంఘటిత రంగ కార్మికులకు ఉన్న కార్మిక చట్టాలు, హక్కులు అమలు కావడం లేదని, అసంఘటిత కార్మికుల పరిస్థితి రోజురోజుకు మరింత దయనీయంగా మారుతోందన్నారు. దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు బ్రతుకుతెరువు కోసం పల్లెల నుంచి పట్టణాల బాట పట్టారని, నగరాల్లో భవన, నిర్మాణ ,ఇతర రంగాల్లో వలస కార్మికులుగా బాండెడ్ లేబర్ పనిచేస్తున్నట్లు చెప్పారు. అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండానే కోట్లాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని, ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయలేదని ఆసహనం వ్యక్తం చేశారు. మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను తీసుకొచ్చిందని, మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేయకపోగా,అమ్మడం కోసం ప్రత్యేకంగా ఒక శాఖనే ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మకానికి పెట్టడంతో సుమారు 5 లక్షల చిన్న మధ్య తరగతి పరిశ్రమలు మూతపడ్డాయని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను తొలగించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ను తీసుకువచ్చిందని, పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. పార్లమెంటులో చర్చ లేకుండానే ఆమోదం చేసుకుందని, కార్మిక చట్టాలను తొలగించి కార్మికులను ద్రోహం చేసిందన్నారు. కార్మిక చట్టాలను కార్మిక హక్కులను కాల రాసి కార్మికుల రక్త తర్పణతో హక్కుగా సాధించి పెట్టిన 8 గంటల పని విధానాన్ని కార్పొరేట్ సంస్థలు అమలు చేయడం లేదని, పెట్టుబడిదారులు కంపెనీల్లో 10 గంటలు 12 గంటలు పని చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని, కార్మికుల పొట్ట కొట్టి పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు న్యాయమైన వేతనం, సురక్షిత పని వాతావరణం, గౌరవం కోసం చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, ఈ క్రమంలో మే డే దినోత్సవాన్ని వాడవాడలో ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఉపాధి హామీ కార్మికుల పెండింగ్
# ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీపీఐ కందుకూరు మండల కార్యదర్శి కొమ్మగల్ల రాజు



మహేశ్వరం, ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్) : కందుకూరు మండలం కందుకూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉంది రాజు అన్నారు. రోజు రోజు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు కనీసం 600 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రతలో భాగంగా మంచినీళ్ల సౌకర్యం కల్పించాలి. దూరంగా వెళ్లే కార్మికులకు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యశోద మాధవి, జనగామ నరసింహ పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

- ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, యువ నాయకులు మాణిక్ యాదవ్



జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) : రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్లు మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి నిమగ్నమై శ్రమిస్తున్నారు. వరంగల్ సభను విజయ వంతం చేయడంలో మీ పాత్ర కీలకం. నేను అన్ని విధాలుగా మీకు అండగా నిలుస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ యువ నాయకుడు కుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ కూడా పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తూ..వరంగల్ సభను ఘనంగా నిర్వహిం చాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉంది. గ్రౌండ్ లెవెల్లో బీఆర్ఎస్ పార్టీకి అపార మైన బలం ఉంది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ జెండా ఖచ్చితంగా ఎగరేసే చేస్తాం. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యక ర్తకు గౌరవ స్థానాలు, పదవులు ఖచ్చి తంగా వస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, పృథ్వీరాజ్, రాజేష్, శ్రీశైలం యాదవ్, దేవేందర్ యాదవ్, పరమేష్ యాదవ్, నర్సింగరావు , నాయకులు, మహిళా నేతలు, యువజన విభాగం సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించడమే అభినందనీయం

- పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి




మహేశ్వరం ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) : కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాజ్యాంగాన్ని రక్షించడమే అభినందనీయమని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంచార్జి కి చ్చె న్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణ పురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లోని నిర్వహించిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ సమావేశానికి పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ఛ% టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ భార్గవ్ రామ్ రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకర ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. జై భీమ్ జై బాపు జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలను సమసత్వం చైతన్యవంతం చేశారని అన్నారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ చేస్తుందని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని అన్నారు.

# కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

- మేడే పోస్టర్ ఆవిష్కరణ
- సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల ఏప్రిల్ 22(నినాదం న్యూస్): బిజెపి ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక ప్రభుత్వమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. సిఐటియు చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మేడే పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ 8 గంటల పని అమలు కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ కార్మికుల హక్కులను నాడు పరిరక్షిస్తూ మే డే ను జయప్రదం చేయాలని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వాటి రద్దు కోసం కార్మికులు పోరాడాలని, కనీస వేతనం నెలకు 26,000 ఇతర సదుపాయాలు అమలుకై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఎనిమిది గంటల పనిని కొనసాగింపు కోసం ఉద్యమాలు చేయాలని చేవెళ్ల డివిజన్లోని కార్మికులకు పిలుపునిచ్చారు అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తుందని స్వాతంత్రం కంటే పూర్వం ముందు నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చుతున్నారని అన్నారు 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఇది ఐద కార్పొరేట్ల బాగుకోసం మోడీ ప్రభుత్వం ఆలోచిస్తుంది తప్ప కార్మికుల సంక్షేమం కోసం కాదని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు రత్నం సుధాకర్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ అధ్యక్షులు మహేందర్, రాజేందర్ ,సాయి ,లింగం చెన్నయ్య, జంగయ్య ,అంజమ్మ ,రామచందర్ , కృష్ణ , ఉస్మాన్ , శ్రీరాములు ,శివకుమార్, ప్రవీణ్ ,సుమలత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం


- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- ఘనంగా ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి వేడుకలు
- ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి





చేవెళ్ల ఏప్రిల్ 22(నినాదం న్యూస్): మాజీ హోంమంత్రి కీర్తిశేషులు పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధన కృషి చేద్దామని మాజీమంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్లోళ్ల ఇంద్రారెడ్డి 25 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల, ఇంద్ర రెడ్డి నగర్, చిట్టెం పల్లి గేట్, కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద పట్లోళ్ల సబిత ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు,కార్తీకరెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, ఇంద్రారెడ్డి అభిమానులు ఆయన విగ్రహాలకు సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఇంద్రారెడ్డి అందరికి దూరమై 25 సంవత్సరాలు అవుతున్న ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. చేవెళ్ల అంటేనే గుర్తొచ్చేది పట్లోళ్ల ఇంద్రారెడ్డి పేరు అని చేవెళ్ల ప్రాంతానికి ఆయన చేసిన మంచి ప్రజలతో అయినా పెనవేసుకున్న బంధాలు ఇప్పటికీ చిరస్మరణీయమన్నారు. 25 సంవత్సరాలుగా మా కుటుంబానికి వెన్నంటే ఉన్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన అభిమానులకు ఎంబీఆర్ కన్వెన్షన్ హాల్లో భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేశమొల్ల ఆంజనేయులు, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, కొంపల్లి అనంత్ రెడ్డి, షాబాద్ మాజీ జడ్పీటీసి పట్నం అవినాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, మంగలి యాదగిరి, ప్రధాన కార్యదర్శి సామ నరేందర్ రెడ్డి, నక్క కృష్ణారెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు అంజన్ గౌడ్, నరహరి రెడ్డి, మల్ రెడ్డి, గోపాలకృష్ణ, వెంకటయ్య, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, నాగేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, బక్కారెడ్డి, మాణిక్య రెడ్డి, వెంకటేష్ గుప్తా,కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, మహేందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ వెంకటేష్, శివకుమార్, రవీందర్, దండు సత్యం, శ్రీనివాస్ రెడ్డి, పొట్ట దయాకర్, శేరి రాజు, పాండు, రాజ్ కుమార్, ఎల్లన్న, కుమార్, మంగలి వెంకటేష్, పాండు గౌడ్, నవీన్, శాంతి కుమార్, రవీందర్ రెడ్డి, మహేందర్, ఉదయ్, అంజి, విజయ్, మాజీ ఉపసర్పంచ్ ఇనాయత్, రవి, ప్రవీణ్, ఇంద్రారెడ్డి అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



మహేశ్వరం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) : కడ్తాల్ మండలంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కడ్తాల్ మాజీ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ నర్సింహా లు అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించి భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం కొనియాడారు. మండలంలో పేదవారికి ఏ సమస్య వచ్చినా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆదుకోవడంలో ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. పేద ప్రజలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 22 (నినాదం న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సన్నాహక సమావేశంలో రామచంద్రపురం, భారతీనగర్ డివిజన్లు మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి తొలి సీఎం సేవలందించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25వ సిల్వర్ జూబిలీ సభను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త తన స్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, పటాన్‌చెరు నియోజకవర్గం నుండి వేలాది మంది కార్యకర్తలు ఈ సభలో పాల్గొని పార్టీ పట్ల తమ మద్దతును మరింత బలపరచాల ని ఆయన ఆకాంక్షించారు. పార్టీలో అనుసరణ శక్తి పెంపొందించేందుకు నాయకులు మరియు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కో-కోఆర్డినేటర్ , 111వ డివిజన్‌కు చెందిన సింధు ఆదర్శ్ రెడ్డి , తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోమిరెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య , వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి , పరమేష్ , అలాగే మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిభావం పెంచుతున్న హనుమాన్ దీక్ష



మల్హర్ ఏప్రిల్ 22 (నినాదం న్యూస్): హనుమాన్ జయంతి సందర్భంగా పలువురు భక్తులు చేపట్టిన హనుమాన్‌మాల దీక్ష భక్తిభావం పెంచుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారంలో హనుమాన్ ఆలయంలో మల్లారం భజన భక్తులు హనుమాన్ దీక్ష స్వాములు యోగ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తితో పాటు యోగ చేయడం వలన ఆరోగ్యాన్ని పదిలంగా రక్షించుకోవచ్చని పలువురు దీక్షాపరులు తెలిపారు. రోజువారీ యోగా సాధన వల్ల అనేక అదనపు ప్రయోజనాలు ఉంటాయని, యోగ ఆరోగ్యంగా ఉంచుతుందని, ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి సహాయపడుతుందని తెలిపారు. యోగాతో పాటు హనుమాన్ చాలీసా పారాయణంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. ఈ క్రమంలో మల్లారంలో హనుమాన్ దీక్షాపరులు చేపట్టిన యోగా హనుమాన్ చాలీసా పారాయణంతో ఇటు భక్తిభావం, అటు ఆరోగ్యాన్ని పెంచుతుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ కార్యక్రమంలో లింగన్నపేట శ్రీనివాస్, లింగన్నపేట శేఖర్, గంగారం సమ్మయ్య, జంబోజు రఘునయ్య, సాధుల రామచంద్రంతో పాటు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌ల్లో అక్రమ
# వసూళ్లను అరికట్టాలి

- తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు కిరణ్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): ఇసుక రీచ్‌ల్లోమొదలైన అక్రమ వసూళ్ల దందాను అరికట్టాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్కో లారీకి సీరియల్ కు 1000 ,లోడింగ్ కు 500, జెసిబికి 300 ఇలా 1800 నుండి 2000 వరకు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రోజుకు 700 నుండి 900 లారీలకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో ఎలికేశ్వరం 2, అంబట్ పల్లి 1, 2, మహదేవపూర్ 1, పలుగుల 8, 9, విలాసాగర్ 3 రీచ్ లను ప్రభుత్వం నిర్వహిస్తుండగా గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ దోపిడీ చేస్తున్నారని అన్నారు. అయితే గతంలో ఇసుక రీచుల్లో అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని, కోట్ల రూపాయలు విలువ చేసే ఇసుక పక్కదారి పడుతుందని నిఘావర్గాల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లినట్లు ఆయన వివరించారు. దీంతో అక్రమ ఇసుక రవాణాపై దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి ఇసుక రీచ్ లలో నిఘాను పటిష్టం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి ఇసుక రీచ్ నిర్వాహకులు ఏ విధంగా గండి కొడుతున్నారో అధికారులు ఆరా తీశారని, అదనపు బకెట్, లోడింగ్ చార్జీల పేరుతో ఒక్కో లారీకి ఐదు నుండి ఏడు వేల రూపాయలు వసూలు చేసినట్లు అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి నివేదికను పంపించారని, దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని భావించిన సీఎం రేవంత్ రెడ్డి అదనపు బకెట్ దందా, లోడింగ్ చార్జి వసూళ్లకు ఆజ్యం పోస్తున్నారని అధికారులను ఆదేశాలు జారీ చేయడంతో పోలీస్ రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడంతో వసూళ్ల పర్వం కొన్ని రోజులు సద్దుమణిగిందని వివరించారు. దీంతో అధికారులు కూడా అటు వైపు వెళ్లడం ఆగిపోయిందని, ఇదే అదునుగా భావించిన ఇసుక క్వారీ నిర్వాహకులు కొత్త దందాకు తెరలేపారని సీరియల్ పేరుతో 700 రూపాయలు, లోడింగ్ చార్జి పేరుతో 500 రూపాయలను లారీ డ్రైవర్ల వద్ద నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇదేంటని ప్రశ్నిస్తే వారి లారీలను లోడింగ్ చేయకుండా ప్రక్కన పెట్టిస్తున్నారని, ఇసుక రీచ్ లలో నిఘా నేత్రాలు సైతం ఏర్పాటు చేసినప్పటికీ వసూళ్ల పర్వం మాత్రం ఆగడం లేదంటే ఇసుక మాఫియా ఎంతకు తెగించిందో అర్థం అవుతుందన్నారు. సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి కూడా ఇసుక రీచ్ ల వైపు చూడడం లేదని, మామూళ్లకు అలవాటు పడ్డ అధికారులు.ప్రభుత్వానికి ఆదాయం ఏమో గానీ.సామాన్యుడికి మాత్రం ఇసుక భారం తప్పడం లేదనే ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు ఇసుక రీచ్‌లపై ప్రత్యేక దృష్టిసారించి అదనపు వసూళ్లను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ పక్వాడ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):**
సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ్ కా ర్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని సిడిపిఓ కవిత అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నా రులకు పౌష్టికాహారం తీసుకో వడం ద్వారానే సంపూ ర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని సిడిపిఓకవిత, సూ పర్వైజర్ స్వరూపరాణి పిలుపునిచ్చారు. మంగ ళవారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని స్వ ప్న కాలనీ, జవహర్ నగర్ అంగన్వాడీ కేంద్రాల ఆధ్వ ర్యంలో పోషక పక్వాడ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సిడిపిఓ, సూపర్వైజర్ హాజరై మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు సంపూర్ణ ఆరో గ్యమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే 1000 రో జులపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అమ్మిశెట్టి మేఘమాల, స్వాతి, బాలింతలు, గర్భిణీలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కోతలు లేకుండా దాన్యం కొనుగోళ్ళు..

**-గ్రంథాలయ,మార్కెట్ చైర్మన్ లు అంతటి అన్నయ్య గౌడ్, ప్రకాష్ రావు**
**-రైతు సంక్షేమమే ధ్యేయంగా కొనుగోలు కేంద్రాలు...**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు,తేమ పేరిట కోతలు విధించకుండాధాన్యంకొనుగోళ్ళు జరుగు తున్నాయని గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అ న్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల సింగిల్ విం డో ఆధ్వర్యం లో మియాపూర్, రెబల్దేవ్ పల్లి గ్రా మాలలోని దాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభిం చారు.అనం తరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలకు 5వందల బో నస్ ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ పంటలకు సైతం సన్న వడ్లకురూ. 500ల చొప్పు న బోనస్ అందించడం జరుగుతుందని అన్నా రు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి త రుగు తేమ పేరిట కోతలు విధించడం లేదని చె ప్పారు.ఈకార్యక్రమం లోచిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు,సీఈవో వడ్లకొండ రమేష్ తో పాటు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన విప్



**ధర్మారం ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :** ఈ రోజు మండలంలో కమ్మర్ ఖాన్పేట అబ్బాపూర్ ధర్మారం వరి కొనుగోలు కేంద్రాలను ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు వెన్న వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ని బి అర్ఎస్ పార్టీ ఎగతాళి చేస్తూ మాట్లాడుతున్నారని వారు అధికా రామ్ లో ఉన్నప్పుడు ధరణి ప్రవేశపెట్టి. గడీలలో ఉన్న దొరలకు అనుకూలంగా ధరణి ఉన్నదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. మన మండలానికి ప్రత్యేక నిధులు మూడు కోట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంజూరు చేశాడని ఆయనకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ వైస్ చైర్మన్ లింగయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గగిరెడ్డి తిరుపతిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఎకెవిఆర్ విద్యార్థులు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):**
మంగళవారం తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని ఎ కె విశ్వనాథరెడ్డి జూనియర్ కాలేజి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు, ఇందులో వృత్తివిద్యా కోర్స్ లో 2 వ సంవత్సరం 91శాతం ఫలితాలు సాధించారు మరియు ఏ త్రివేణీ ఏం ఎల్ టీ లో 943/1000 , బి పి సి లో నిఖిత 937, రజని 930, ఏం ఎల్ టీ లో లిఖితాంజలి 912 , మొదటి సం లో ఏం ఎల్ టీ లో శ్రీకర్ 406/500 సిరి చందన 404/500 ప్రవల్లిక 402 మార్కులు సాధించారుబి పి సి లో పొలు అక్షిత 396 మార్కులు సాధించారు. కళాశాల మొతంగా 1మొదటి సంవత్సరం 68 శాతం , 2 వ సంవత్సరం 84శాతం ఉత్తీర్ణత సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## పరీక్షలలో మాస్ కాఫీయంగ్‌ను అరికట్టాలి

**-బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ**

**కోదాడ,ఏప్రిల్ 22(నినాదం న్యూస్):**
కోదాడలో వివిధ సెంటర్లలో జరుగుతున్న ఓపెన్ ఇంటర్ ఓపెన్ టెన్త్ పరీక్షల్లో అక్రమాలు జరుగుతున్నాయని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రమోషన్ల కోసం ఉద్యోగాల కోసం పాస్ కావాలని దరిద్దేశంతో ఒకరు బదులు పరీక్ష రాస్తున్నారని అలాగే జోరుగా మాస్ కాపీ జరుగుతుందని అన్నారు ఇలా జరిగితే రెగ్యులర్ ఇంటర్ కోర్సుకు ప్రాధాన్యత ఉండదని ఇప్పటికైనా తక్షణమే అధికారుల స్పందించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.... ఇదే విషయమై మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ...ఓపెన్ ఇంటర్ ఓపెన్ టెన్త్ పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీలు జరగడం లేదు. విద్యాశాఖ తో పాటు పలు శాఖల అధికారులు ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజు విద్యాధికారిగా నేను కూడా పూర్తిస్థాయిలో అబ్జర్వేషన్ చేస్తున్నాను. . మాస్ కాపీని జరిగినట్లుగా ఏమైనా ఆధారాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటాం.

# సాంకేతిక పరిజ్ఞానంతో దొంగ అరెస్టు

**మంచిర్యాల ప్రతినిధి. ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** నస్పూర్ లోని ఓ నివాసంలో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రత్యేక బృందం ద్వారా నిందితుడిని అరెస్టు చేసామని మంచిర్యాల డిసిపి భాస్కర్ పేర్కొన్నారు. నిందితుడు వద్ద బంగారం స్వాధీనం చేసుకుని మంగళవారం సాయంత్రం వివరాలు వెల్లడించారు. నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధి లో గల కాకతీయ హిల్స్ కి చెందిన భూపెల్లి లావణ్య భర్త లక్ష్మయ్య ఈనెల 18న ఇంటికి తాళం వేసి శుభకార్యానికి హాజరైంది. మళ్లీ 20న తిరిగి ఇంటికి రాగా తాళం వేసి వున్న ఇంటిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తాళం పగల గొట్టి బంగారం దొంగాలించారు. ఈ మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (డి.ఐ.జి)ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ఐపీఎస్ గార్ల ఆదేశాల మేరకు మంచర్యాల ఎసిపి ఆర్. ప్రకాష్ ఆధ్వర్యం లో సిసిఎస్ పోలీసుల సహకారం తో బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు పరిశీలించి చూసి,



సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితుని ఆచూకీ కోసం వెతకగా ,పోలీసులకు ఉన్న సమాచారం మేరకు ఇట్టి కన్నపు నేరము పాత నేరస్థుడు మంచర్యాల లో టి-పాయింట్ ను నడిపే నన్నపు రాజు చంద్రకాంత్ గా తేలింది. వెంటనే పోలీస్ బృందాలు ముఖ్యమైన ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, నేరస్థుడు తన స్కూటీ తో గోదావరిఖని దొంగ సొత్తును అమ్ముటకు తీసుకొని పోతుండగా అతన్ని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర పట్టుకొని అతడిని తనిఖీ చేయగా అతని జేబులో నల్లపూసల గొలుసు, బంగారు చైన్ లు-2 ఒక జత మాటీలు మరియు చంద్ర హారం బంగారు ఆభరణాలు దొరికాయి. వాటి మొత్తం దాదాపు 7 తులాల బంగారు అభారణములు జప్తు చేయనైనది.. మరియ నేరము చేయుటకు ఉపయోగించిన స్కూటీ ని కూడా జప్తు చేయనైనది. ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ గారు మాట్లాడుతూ, నేరస్తుడు నన్నపు రాజు చంద్రకాంత్ టీ పాయింట్ నడుపు జీవన సాగిస్తున్నారు. గౌతమి నగర్ మంచర్యాల ప్రస్తుతం: రోడ్ నెం. -3 బృందావన కాలనీ మంచర్యాలలో నివాసిస్తున్నాడు. అతను జల్సాలకు అలవాటు పడి దొంగగా మారాడు. ఇతనీపై గతంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో కూడా మూడు దొంగ తనం కేసులు నమోదయ్యాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, వెంటనే ఈ సంఘటన పై పోలీసులు స్పందించి, సిసిఎస్ పోలీసుల సహకారంతో కేసు నమోదైన కొద్ది గంటల లోనే దొంగను పట్టుకున్నట్లు ఏసిపి పేర్కొన్నారు.ఈ కేసును చేదించడంలో ప్రముఖ పాత్ర వహించిన పోలీసులను అభినందించి వారికి రివార్డు అందజేశారు.మంచేర్యాల ఏసిపి ఆర్. ప్రకాష్ గారు, మంచేర్యాల రూరల్ సి.ఐ. ఆకుల అశోక్ గారు డీ. కమలాకర్ సిసిఎస్ మంచర్యాల ఇన్స్పెక్టర్ గారు , ఎస్సై నస్పూర్ పాల్గొన్నారు.

## యూపీఎస్సీ ఫలితాల్లో 949వ ర్యాంకు సాధించిన సుధాకర్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలం బోధంపెల్లి గ్రామానికి చెందిన రాంటెంకి సుధాకర్ మంగళవారం వెలువడిన యూపీఎస్సీ ఫలితాల్లో 949వ ర్యాంకు సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రాంటెంకీ సోమయ్య, ప్రమీల దంపతులకు ముగ్గురు సంతానం. వారిలో సుధాకర్ రెండో కుమారుడు. చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించాడు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు సొంత గ్రామం బోధంపల్లి ప్రాథమిక పాఠశాలలో చదివాడు. పదో తరగతి సిర్పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, ఇంటర్మీడియట్ నాగోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పూర్తి చేశాడు. అనంతరం ఖరగ్పూర్ ఐఐటీలో ఉన్నత చదువులు చదివాడు. మొదటి నుంచి యుపిఎస్సి లో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో హైదరాబాదులోని ఎస్సీ స్టడీ సర్కిల్లో ప్రత్యేక శిక్షణ పొందాడు. గతంలో యూపీఎస్సీలో మూడుసార్లు ప్రయత్నించి విఫలం కాగా,



నాలుగో ప్రయత్నంలో ఉత్తీర్ణుడై 949 ర్యాంకు సాధించాడు. మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన దళిత విద్యార్థి యూపీఎస్సీలో ర్యాంకు సాధించడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయనను ట్విట్టర్లో అభినందించారు.

## విజయవంతంగా శస్త్ర చికిత్స చేస్తున్న వైద్య బృందానికి అభినందనలు

**పెద్దపల్లి,ఏప్రిల్ 22 (నినాదం):**
పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అభినందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 సంవత్సరాల వయస్సు గల గొట్టేముక్కల వీర రెడ్డి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్ తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏప్రిల్ 12న అడ్మిట్ అయ్యారని,ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీ లు సరిగా పని చేయకపోవడం,గుండె పని తీరు సామర్థ్యము సగం మాత్రమే ఉండటం, కిడ్నీల పనితీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డిలోజిస్ట్ తో 2 డి ఎకో పరీక్షలు,ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డా.కే.శ్రీనివాస్ రెడ్డి,డా. కృష్ణవేణి,డా.భవాని,డా.రామం మరియు డా.కె.శ్రీధర్, సూపరింటెండెంట్ పర్యవేక్షణలో ఏప్రిల్ 22న శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు పేషెంట్ కండిషన్ నిలకడగా వుందని తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన 32 సంవత్సరాల వయసు గల ఆసియ తబస్సుము షైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిందని చెప్పారు. తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త శ్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించగా డ్యూటీ లో వున్నా డా.



ప్రియాంక,డా.రామం మరియు డా.కె.శ్రీధర్, సూపరింటెండెంట్ సకాలంలో స్పందించి ఆ మహిళా కు అవసరం అయినా రక్త పరీక్షలు నిర్వహించి పేషెంట్ కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి ఏప్రిల్ 22 న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.జిల్లా ఆసుపత్రిలో,ఎం.సి. హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, కష్టతరమైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి





**పెద్దపల్లి,ఏప్రిల్-22 (నినాదం న్యూస్):**
ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడం కోసం రూపొందించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించిన, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,2024-25 విద్యా సంవత్సరంలో తొలి మెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్,తెలుగు చదవడం రాయడం,గణితం లో కనీస అభ్యాసన సామర్థ్యం అందించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ అభినందించారు.ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మరింత మెరుగ్గా ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంలో కృషిచేసిన ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందిస్తూ సర్టిఫికెట్ ను పంపిణీ చేశారు. అనంతరం జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న కల్వచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభన్ రావు,మల్యాల జ.డ్పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సత్య లక్ష్మి లను కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ పరీక్షలలో వేరొకరు పరీక్ష రాసిన వారిపై కేసు

**హుజూర్నగర్ ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్ ):**
ఒకరి బదులు మరో వ్యక్తి పరీక్ష రాసిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదుచేశామని, హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు తెలిపినారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామనికి చెందిన బండారు వీరబాబు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిమిత్తం చదపంగు భాస్కర్ అడ్మిషన్ వేసినాడు. తేదీ 20.04.2025 నుండి ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాగా, వీరబాబు కు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెంటర్ పడింది. మంగళవారం పొలిటికల్ సైన్స్ పరీక్ష ఉండగా వీరబాబు కు వరుసకు అన్న ఐనా అరిగెల చిరంజీవినీ తన బదులు పరీక్షలు రాస్తే ప్రతి పరీక్షకు వెయ్యి రూపాయలు ఇస్తానని చెప్పగా అందుకు చిరంజీవి ఒప్పుకొని హాల్ టికెట్ తీసుకొని వెళ్ళి పరీక్ష రాస్తుండగా సమయం అందాజా ఉదయం 11-00 గంటలపుడు చీఫ్ సూపరింటెండ్ అగు పిన్ని మధు అతనిపై అనుమానం వచ్చి అతన్ని పట్టుబడి చేసి విచారించగా నేరం ఒప్పుకోగా, పిన్ని మధు పిర్యాధు ఇవ్వగా హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య కేసు నమోదుచేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. పరీక్షలలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన, ఎవరైనా ఒకరు బదులు మరోకరు పరీక్షలు రాసిన తీవ్రమైన చర్యలు ఉంటాయని సీఐ చరమందరాజు తెలిపినారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో అల్ ఫోర్స్ కాలేజీ సత్తా






**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** ఇంటర్ ఫలితాల్లో నిజామాబాద్ జిల్లాలో అల్ఫోర్స్ కాలేజి సత్తా చాటింది. మొదటి సంవత్సరం ఎంపీసీలో ముత్యం హరిక 464/470, బైపీసీలో గిట్ట హరిహర వెంకట 425/470, ఎంపీసీలో ఎం.యోగేష్ 467/470, ఎంపీసీ బి.శ్రీజన్ 466/470, ఎంపీసీలో కె.సోనాలిక 467/470, ఎంపీసీలో డి.అంజనా ప్రియా 467/470, ఎస్. ప్రవళిక ఎంపీసీ 467/470, ఎంపీసీ ఎం.వీరేశిని 466/470, ఎంపీసీ జి.నందిని 466/470, వై.శ్రీవర్షని ఎంపీసీ 466/470, సీఈసీ ఎం.సుప్రిత్ ఆచార్య 427/450 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో చకినాల తన్విష్ 920/1000 మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మార్కులు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు చైర్మన్ ప్రశంసలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా

**మల్హర్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో బాలికల హవా కొనసాగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న బాలికలు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో రామిడి చాందిని 973 మార్కులతో మండల టాపర్గా నిలువగా డి .స్వాతి 947, పి, సాయిచరణ్య 927, టీ ,అమూల్య 920, జంబోజు హర్షిత 907, లింగన్నపేట కీర్తి 906 మార్కులు సాధిచారు. అత్యుత్తమ మార్కులతో ఫలితాలు సాధించిన విద్యార్థులను స్థానికులు, లెక్చరర్లు, తల్లిదండ్రులు అభినందించారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలి

**డోర్నకల్ /మరిపెడ ఏప్రిల్ 22(నినాదం న్యూస్):**
క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని మరిపెడ ఎస్సై సతీష్ గౌడ్ అన్నారు..మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ముఖ్య అతిథులుగా మరిపెడ ఎస్సై సతీష్ గౌడ్,ఎంఈఓ అనితా దేవి పాల్గొన్నారు...విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి ఎస్సై సతీష్ గౌడ్ మాట్లాడారు..విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుంటనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. క్రమశిక్షణ లేని విద్యను నేర్చుకుంటే చెడు అలవాటులతో భవిష్యత్తును నాశనం చేసుకుంటారన్నారు..పిల్లల




భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు వ్యవసాయ,కూలి పనులు చేసుకుంటూ పిల్లలు చదివి ప్రయోజకులైతే చాలు అనుకుని ఎంతో కష్టపడి పని చేస్తున్న తల్లిదండ్రులకు జీవితంలో గొప్ప విజయాలు సాధించి పెట్టాలన్నారు.దానికి క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరం అన్నారు.. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పూర్తి అయ్యి ఇంటర్మీడియట్ పై స్థాయి చదువులకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు వారి ఆలోచనలను స్థిరంగా ఉంచుకొని బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలన్నారు.. విద్యార్థులు బైక్ లపై త్రిబుల్ రైడింగ్, అమ్మాయిలను యూటీజింగ్ చేస్తే ఫోక్సో చట్టం కేసు నమోదు చేస్తారని,అప్పుడు నాన్ బైలబుల్ కేసులు నమోదు చేస్తారన్నారు..వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా గురువులు చెప్పిన విద్యను నేర్చుకోవాలన్నారు...

**యువత సన్మార్గంలో నడుచుకోవాలి**
**- ఎంఈఓ అనితా దేవి**

దేశంలో యువత 90 శాతం ఉన్న కేవలం 10 శాతం యువత మాత్రమే సన్మార్గంలో నడుచుకుంటున్నారని ఎంఈఓ అనితా దేవి అన్నారు.యువత ఎప్పుడైతే భవిష్యత్తు కోసం కష్టపడతారో అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు..మరిపెడ మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన వార్షికోత్సవ వేడుకలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు..రాబోయే భవిష్యత్ తరంలో కలెక్టర్లు,డాక్టర్లు,ఇంజనీర్లు కావాలంటే విద్యార్థి దశ నుండే కష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలన్నారు..అప్పుడే విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకుంటారన్నారు. మరిపెడ మోడల్ స్కూల్లో ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు కావున విద్యార్థులు కష్టపడి విద్యను నేర్చుకోవాలన్నారు... మోడల్ స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్,పెన్నులు అందజేసిన ప్రముఖ వ్యాపారస్తుడు సతీష్ కు,స్కూల్ ఆవరణంలో కానో పర్పస్ మొక్కలను తొలగించినందున సీనియర్ జర్నలిస్ట్ బాలకృష్ణ కు, మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ తోడుగా ఉన్న స్కూల్ ఎక్స్ చైర్మెన్ గండి విష్ణు కు శాలువాలతో సత్కరించారు.

# బ్రహ్మోత్సవాలకువచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

## సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





**మంగపేట, ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్ ) :** శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామికళ్యాణ బ్రహ్మోత్సవాలకు ( మల్లూరు జాతర ) వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనిరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) అధికారులను ఆదేశించారు. మంగళవారం మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవాలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపం వద్ద అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) చీమలపాటి మహేందర్ జి, ఏటూరునాగారంఏఎస్పి శివం ఉపాధ్యాయ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మే 8 నుండి 17 వరకు జరగనున్న శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ( మల్లూరు జాతర) వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యంపై ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. దర్శనం కోసం క్యూ లైన్ లు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం కళ్యాణ బ్రహ్మోత్స వాల వాల్ పోస్టర్లను మంత్రి సీతక్క ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ , ఆలయ అర్చ కులు ముక్కామల రాజశేఖర శర్మ, కారంపూడి పవనకుమా రాచార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆవిర్భావ దినోత్సవం



**నేరేడుచర్ల ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తం పద్మావతి నగర్ లో మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ 56 వ పార్టీ ఆవిర్భావన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య మాట్లాడుతూ..మే 1న జరగబోయే మేడే కార్యక్రమానికి హుజూర్ నగర్ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో టియుసిఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,పివైఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, రైతు కూలి సంఘం నాయకుడు అంబటి బిక్షం,పిఓడబ్ల్యు జిల్లా నాయకులు చందన బోయిన లక్ష్మి,వేమునూరు పావని,పిఓడబ్ల్యు నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు సయాద్ రేష్మ,పిడిఎస్సి నాయకులు నాగుల్,సయ్యద్,పివైఎన్ నాయకులు ఉబ్బపల్లి సైదులు,టి యుసిఐ నాయకులు షేక్ రజాక్,సట్టు నాగేంద్ర,సుమలత, లక్ష్మమ్మ, మరియమ్మ,బుచ్చమ్మ,నీలమ్మ,పర్వీన్నాగమణి,అలివేలు,లక్ష్మయ్య,తాళ్లూరు లక్ష్మయ్య వెంకటేశ్వర్లు,కిష్టమ్మ,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**మహేశ్వరం, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మండ లంలోని నేదునూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగాను ఈనెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు. పాఠశాలలో 6వ తరగతిలో చేరేందుకు ఉద యం 10 నుంచి 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతిలో చేరేం దుకు మధ్యాహ్నం 2 నుంచి సాయం త్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తు న్నట్టు పేర్కొన్నారు. పరీక్షకు సంబం ధించిన హాల్ టికెట్లు ఈ నెల 21 నుంచి ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకో వాలని సూచించారు.
కాగా అభ్యర్థులు పరీక్షా సమయా నికి 45 నిముషాల ముందుగానే కేంద్రంలో రిపోర్ట్ చేయాలని వివరిం చారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, బాల్ పెన్నులు, వాటర్ బాటిల్ తమ వెంట తీసుకురా వచ్చని పేర్కొన్నారు.

## ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు
# రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్) :** ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని తెలంగాణ, ఆంధ్ర డీజీఎం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఇంటర్ ఫలితాలు రెండో సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ లో రాష్ట్ర స్థాయి మార్కులు 993 బి వైష్ణవి, 992 తహుర ఫాతిమా, 990 హన్సిక, ఈ విధంగా 980 ఆపై మార్కులతో 127 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఏ హర్షిని, ఎన్ దినేష్, సుప్పల శ్రీజ, శ్రీనిధి రెడ్డి 468 మార్కులు సాధించారు, అదేవిధంగా కే సంజన, మునిగంటి హరిణి, గుజ్జ రాజశ్రీ, దేశెట్టి వర్షిత్, గాండ్ల అఖిలేష్, హిమశ్రీ 467 మార్కులు సాధించారు. ఈ విధంగా 460 కి పైగా 91 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారని, విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని తెలంగాణ, ఆంధ్ర డీజిఎం గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ కనబరుచుటకు విద్యార్థులలో ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయడం జరిగిందని, దానివల్లనే ఇంతటి చక్కటి ఫలితాలను సాధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, శ్రీధర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా

**మంగపేట, ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్ ) :** మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కమలాపురం గ్రామానికి చెందిన తాలూకా మధులత ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో 470 మార్కులకు 460 మార్కులు సాధించి కళాశాల ప్రథమ ర్యాంకులో నిలవగా, ఆరెండ రామ్ చరణ్ 458 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అష్మి 1000 మార్కులకు గాను 984 మార్కులను సాధించి కళాశాల టాపర్ గా నిలబడగా మండల కేంద్రంలోని గంపోనిగూడెంకు చెందిన అబ్బాస్ ఇబ్రహీం అఫీరా 984 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 89 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 81 మంది, ద్వితీయ సంవత్సరంలో 92 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 83 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీరేందర్ తెలిపారు. కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.



తాలూకా మధులత




మహమ్మద్ అష్మి

# నవ్వుతున్న మనసుల వెనుక నిశ్శబ్దంగా విలపిస్తున్న వేదన

### ఎంతో బరువు మోయగల హృదయం... ఒత్తిడికి ఎందుకు ఓడిపోతుంది?
### అవగాహన లోపమే ప్రమాదం: ఒత్తిడిని తేలికగా తీసుకోకండి

**ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో జీవితం సాంకేతికంగా సౌకర్యవంతంగా మారిందనుకునే సమయంలో, మనసు మాత్రం మరింత భారంగా మారుతోంది. రోజూ ఎదురయ్యే పనిబారాలు, సంబంధాల అర్థం పర్థం లేని ఒత్తిళ్లు, సామాజిక మీడియా ప్రభావం, మరియు నిరంతరమైన 'ప్రదర్శన' కృషి ఇవన్నీ కలిసి మన ఆత్మస్థైర్యాన్ని నెమ్మదిగా హరిస్తున్నాయి. చాలా మంది నిద్రలేమితో, ఆలోచనల వణుకుతో, అప్రయత్న ఆగ్రహంతో బాధపడుతున్నారు. కానీ దీన్ని ఎవరూ మానసిక సమస్యగా గుర్తించాలనే ఆలోచన చేసుకోవడం లేదు. ఎందుకూ తెలియని ఉక్కిరిబిక్కిరి%% నిదానంగా నశిస్తున్న మన లోకపు లోపలి బాధ. ఎంతో బరువు మోయగల హృదయం... ఒత్తిడికి ఎందుకు ఓడిపోతుంది? మనశ్శక్తికి పరిమితి లేదు అనుకుంటూ, మౌనంగా తిప్పుకొంటున్న మానసిక బాధలకు గళం ఇవ్వాల్సిన సమయం ఇది**



ఒత్తిడిని ఎదుర్కొనడంలో శరీరం ఫైట్ లేదా ఫ్లయిట్ ప్రతిస్పందనను ప్రదర్శిస్తుంది. ఇది తాత్కాలికంగా సహాయపడినా దీర్ఘకాలంలో మన నరాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కొంతమందిలో బర్నౌట్ సిండ్రోమ్ కి, మరికొంతమందిలో ఆత్మహత్యల ఆలోచనలు కి దారితీస్తోంది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగస్తులు, మరియు మహిళలు ఒత్తిడికి ఎక్కువగా లోనవుతున్న సమూహాలలో ఉంటున్నారు. అయినప్పటికీ, వారు మానసిక నిపుణలను కలవడాన్ని అవమానంగా భావించడం మన సమాజంలో ఇప్పటికీ బలంగా ఉంది.

మానసిక ఆరోగ్యం సరైన మద్దతు లేకుండా వదిలేస్తే అది వ్యక్తిగతంగా కాక సమాజపరంగా కూడా ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుంది. అధిక ఒత్తిడిలో ఉన్న వ్యక్తులు తమను తాము గౌరవించలేకపోతారు, ఇతరులను నమ్మలేరు, మరియు అసూయ, క్రోధం, నిస్పృహ వంటి భావోద్వేగాలను అదుపులో పెట్టలేరు. ఇది కుటుంబ సంబంధాలను భంగపరుస్తుంది, పనితీరు దెబ్బతీస్తుంది, చివరకు జీవితం విలవిల్లాడే స్థితికి చేరుతుంది.

**ముందుచూపు దిశగాం మార్పు అవసరం!**

ఒత్తిడిని ఎదుర్కొనడం అంటే కేవలం ధైర్యం చెప్పడం కాదు. ఆత్మవిశ్లేషణ, స్వీకార సామర్థ్యం, ప్రొఫెషనల్ సహాయం. ఇవే దీని తాలూకు పరిష్కార మార్గాలు. మానసిక నిపుణలను కలవడంలో ఎలాంటి సందేహం ఉంచుకోవాల్సిన అవసరం లేదు, అది చైతన్యానికి నిదర్శనం. కౌన్సెలింగ్, సైకోథెరపీ, అవసరమైతే మందులు ఇవన్నీ మన బలహీనతలను తగ్గించేందుకు కాదు, మన బలాన్ని తిరిగి పొందేందుకు ఉన్నాయి అని గుర్తుంచుకోవాలి. మనసు అనేది శరీరానికి మార్గదర్శకమైన అస్త్రం. దాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే మన పునాదులనే లెక్కచేయకపోవడం. ఇప్పుడు మన చేతుల్లో ఉన్న ముఖ్యమైన మార్పు మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడం, మౌనం తొలగించడం, సహాయం కోరడాన్ని స్వీకరించడం.

మనసు ప్రశాంతంగా ఉంటేనే, శరీర ఆరోగ్యం ఈ ప్రపంచం పరిగెత్తుతోందని మనం కూడా అలాగే పరుగులు పెట్టాల్సిన అవసరం లేదు. మన ఆరోగ్యం ముందు దారితప్పిన ప్రదర్శనలు ముఖ్యం కాదు. ఒత్తిడిని చిన్నచూపు చూడకండి ఇది శరీరం కన్నా ముందుగా మనసును గాయపరుస్తుంది. అవసరమైతే సహాయం కోరండి. మన జీవితం విలువైనది. మనసు ప్రశాంతంగా ఉంటేనే, శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అదే నిజమైన విజయం

**డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి**
**రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ ఎ సెక్స్ ఎడ్యుకేటర్ ఎ**
**క్లినికల్ న్యూట్రిషనిస్ట్ , డైటీషియన్**
**ఎ ఫ్యామిలీ కౌన్సెలర్ ఎ స్పెషల్ ఎడ్యుకేటర్ ఇన్**
**మెంటల్ రిటార్డేషన్**
**9703935321**

# ఇంటర్ ఫలితాల్లో మరొకసారి జాగృతి విజయకేతనం

### పేద విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడమే మా జాగృతి లక్ష్యం
### కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** 2025 విద్యా సంవత్సరం ఇంటర్మీయట్ పబ్లిక్ పరీక్షల్లో మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి కళాశాల విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ అంబటి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి, ఉమ్మడి జిల్లా స్థాయి టాప్ మార్కులతో మరొకసారి ప్రభంజనం సృష్టించారని, ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ లో ఎమ్.చరిత 1000 మార్కులకు గాను 995సాధించగా, కే.భవ్య 992, బి.శ్వేత 989, డి.భవ్యశ్రీ 989, కే.మేఘన 988, జి.శ్వేత 988, వై.నర్మద 988 ఆర్. ప్రవళిక 988 సాధించారని చెప్పారు. అలాగే సెకండియర్ బైపీసీ లో ఏ.జ్ఞానేశ్వరి 1000మార్కులకు గాను 988 సాధించగా,ఎమ్.లిఖితాంజలి 981 మార్కులు సాధించింది. సీఈసిలో బి.సురేష్ 957,యూ.సుమంత్ 951 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయఢంకా మోగించారని వినోద్ కుమార్ తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను పి. లావణ్య 468 సాధించగా, కే.అపూర్వ 467, ఎన్. వేణుప్రసాద్ 467, సిహెచ్ అర్జున్ 466,టీ.పరుశరాముడు 464, బాలసిద్దార్థ 464, లాల్ సింగ్ 464, త్యాగరాజు 463, నాగచైతన్య 463, వెంకట్రా ముడు 462, ఇంద్ర 462, శ్రీజ 462, నారీస్ సాహితి 461, రాంతేజ 461 రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. బైపీసిలో అర్చన 440 మార్కులకు గాను 433, నస్రీన్ భాను 432, అనుశ్న 432, వైష్ణవి 432 మార్కులను సాధించి మరొకసారి వనపర్తి జిల్లాలో సత్తా చాటారు. అదేవిధంగా ఎం ఈ సి 487, సి ఈ సిలో ఎమ్. శ్రీలత 465, అశోక్ 461 మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్లుగా నిలిచినందుకు ఎంతో సంతోషిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్, యజమాన్య సభ్యులు భాస్కర్, శ్యామ్ కుమార్, సత్యనారాయణ బొకే, శాలువలతో విద్యార్థులను సత్కరించి మెమెంటోలను అందించారు. మంచి ఫలితాలతో స్టేట్ ర్యాంకులను, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థుల సత్తా







**చేవెళ్ల, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** మంగళవారం విడుదలైన ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ గవర్నమెంట్ జూనియర్ కళాశా లలో చదివే శంకర్‌పల్లి మండల పరిధి జన్వాడ గ్రామ విద్యార్థిని జోగు భార్గవి ఉత్తమ ప్రతిభ చాటింది. ఎంఇసి విభాగంలో 479/500 ఉత్తమ మార్కులు సాధించడం పట్ల కళాశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాలేజీకి చెందిన మన్మిత రెడ్డి (ఎంపీసీ-417), దనీష్ (బైపీసీ-329), సెకండ్ ఇయర్ ఫలితాల్లో సంజయ్ (ఎంపీసీ-817) మార్కులు సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులను అభినందించిన
# మాజీ ఎంపీపీ మలహర్రావు



**మల్హర్ ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ఈరోజు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు,, ఎడ్లపల్లి మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో రామిడి చాందిని 973 మార్కులతో మండల టాపరుగా నిలువగా మొదటి సంవత్సరంలో ఎడ్లపల్లి మోడల్ స్కూలు %ఎ% శ్రీజ 460 మార్కులతో మండల టాపర్ నిలిచినారు అదేవిధంగా రామిడి అనూష 456 మార్కులు రామిడి సిరిచందన 456 మొదటి సంవత్సరంలో మంచి మెరుగైన మార్కులు సాధించినారు కాంగ్రెస్ పార్టీ అధికారం. రావడంతోనే ప్రభుత్వ విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినందున ప్రభుత్వ కళాశాల స్కూళ్లలో చదివిన విద్యార్థులు ప్రైవేటు దీటుగా మెరుగైన ఫలితాలు సాధించారు. మరియు మలహర్ మండలలో ఇంత క్రితం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం లేనందున దూరప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు పరీక్షలు రాశేవారు ఇట్టి సమస్యను పెద్దలు గౌరవనీయులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యుల గారికి విన్నవించిన వెంటనే మల్హర్ మండల కేంద్రం లో పరీక్ష కింద ఏర్పాటు చేయడం జరిగింది స్థానికంగా పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయించిన శ్రీ దుదిల్ల శ్రీధర్ బాబు గారికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసినారు మండల టాపరుగా మరియు మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు దీనితో విద్యార్థులకు దూర భారం తగ్గి చదువుకోవడానికి చాలా సమయం దొరికిందని విద్యార్థులు సంతోషపడుతున్నారు. పరీక్ష కేంద్రం తీసుకువచ్చిన మంత్రి శ్రీధర్ బాబు గారికి మరియు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కళాశాల ప్రిన్సిపల్ గారికి మరియు అధ్యాపక బంధానికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్రావ్, మాజీ సర్పంచ్ అశోక్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసరపుచంద్రయ్య, ఇందారపు ప్రభాకర్, అర్ని ఉదయ్, రాగం రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి నేను సైతం అంటున్న కిరణ్ యాదవ్..




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** పిల్లలందరికీ విద్యనందించడం మనందరి సామాజిక బాధ్యతని, సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ బిఎస్ఎన్ నాయకుడు కిరణ్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం షంసిగూడలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రింటింగ్ కి చాలా ఇబ్బంది అవుతుందని మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ బిఎస్ఎన్ నాయకుడు కిరణ్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించి కిరణ్ యాదవ్ రెండు ప్రింటింగ్ మిషన్ లు అందించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ తరఫున ఇంకేమన్నా ఇబ్బందులు ఉంటే తక్షణమే స్పందిస్తాను అని చెప్పి హామీ ఇవ్వడం జరిగినది. ఎంతోమంది నిరుపేద పిల్లలకు ఉపయోగపడే ఇటువంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని, విద్య ద్వారానే దేశ భవిష్యత్తు నిర్ణయించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వంత్, శేర్లింగంపల్లి నియోజవర్గ రాజు అమలవలస తదితరులు పాల్గొన్నారు.

## ఏజేఆర్ ప్రభుత్వ కళాశాల బాలికల ప్రతిభ



**చింతపల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్ )** మండల కేంద్రంలోని ఏజేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సెకండ్ ఇయర్ విద్యార్థులు 77% ఉత్తీర్ణత సాధించారు. అయితే కళాశాలలో బాలికలు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై పలువురి మన్ననలు పొందారు. కళాశాలలో బైపిసి. విద్యార్థి కొత్తకొండ ఆశ్రేష 947 మార్కులతో, ఎంపీసి విద్యార్థి యాసాని శ్రీ లాస్య 969 మార్కులతో కళాశాల టాపర్గా నిలిచారు. తమ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు పొందడం పట్ల ప్రిన్సిపాల్ ధనరాజ్ విద్యార్థులను అభినందించారు.

## పిడుగుపాటుతో గర్భధారణ బర్రెలు మృతి



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 22 (నినాదం న్యూస్)** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన రైతు కోర్పత్తి కృష్ణకు చెందిన రెండు బర్రెలు మంగళవారం సాయంత్రం సంభవించిన పిడుగుపాటుతో మృతి చెందాయి. ఈ బర్రెలు రెండూ గర్భవతులని, తమపై ఉన్న ఆశలు ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోయినట్టు భావోద్వేగంగా తెలిపారు. ఈ అఘటనతో తాను సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తిని కోల్పోయానని వాపోయారు. కఠిన పరిస్థితుల్లో జీవిస్తున్న రైతులు ఇలాంటి నష్టాలను తట్టుకోలేరని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. పిడుగుపాటుతో ప్రాణాలు కోల్పోయిన బర్రెలను చూసి కుటుంబం అంతా కలత చెంది ఉందని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు గమనించాలని తెలిపారు

# మీకు తెల్ల రాగుల గురించి తెలుసా..

**- ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతం..**




ఆరోగ్యం పట్ల ప్రస్తుతం చాలా మందిలో శ్రద్ధ పెరుగుతోంది. అందులో భాగంగానే ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ప్రధానంగా మిల్లెట్స్‌ను అధికంగా తింటున్నారు. ఒకప్పుడు మన పూర్వీకులు, పెద్దలు చిరుధాన్యాలను అదికంగా తినేవారు. అందుకనే వారు అంత ఆరోగ్యంగా ఉండేవారు. అందుకనే చాలా మంది ఇప్పుడు చిరు ధాన్యాలను తింటున్నారు. చిరు ధాన్యాల్లో అనేక రకాలు ఉన్నాయి. చాలా మంది తినేవాటిల్లో రాగులు కూడా ఒకటి. అయితే రాగుల పేరు చెబితే చాలా మందికి ఎరుపు రంగులో ఉండే రాగులే గుర్తుకు వస్తాయి. కానీ మీకు తెలుసా.. తెలుపు రంగులో ఉండే రాగులు కూడా ఉంటాయి. వీటిని తెల్ల రాగులు అని పిలుస్తారు. అలాగే టెఫ్ మిల్లెట్స్ అని కూడా ప్రత్యేకంగా వీటిని పిలుస్తారు. చాలా మందికి ఎరుపు రంగులో ఉండే రాగుల గురించే తెలుసు. కానీ తెల్ల రాగులు కూడా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**పురుషుల సామర్థ్యానికి..**

ఎరుపు రంగు రాగుల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి ఆ రంగులో ఉంటాయి. అయితే తెల్ల రాగుల్లో జింక్, క్యాల్షియం అధికంగా ఉంటాయి. అందువల్ల ఎముకలు బలంగా ఉండాలనుకునే వారు తెల్ల రాగులను తినాలి. తెల్ల రాగులను తింటే జింక్ అధికంగా లభిస్తుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇన్ఫెక్షన్లు, వ్యాధులు రాకుండా చూస్తుంది. ఈ రాగులను తినడం వల్ల పురుషుల్లో లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. వీర్యం ఉత్పత్తి అధికమవుతుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి. తెల్ల రాగుల్లో కాపర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరాన్ని యాక్టివ్‌గా ఉంచుతుంది. రోగాలు రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా జ్వరం వచ్చిన వారు తెల్ల రాగులతో జావ చేసి తాగుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

**షుగర్ ఉన్నవారికి..**

వేసవిలో రాగి జావను తాగితే ఎంతో మేలు జరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే తెల్ల రాగులతోనూ జావను తయారు చేసి తాగవచ్చు. ఇది శరీరానికి చలువ చేస్తుంది. వేడిని తగ్గిస్తుంది. డీహైడ్రేషన్ బారి నుంచి రక్షించబడతారు. ఎండ దెబ్బ బారి నుంచి సురక్షితంగా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. తెల్ల రాగుల్లో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం



తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే నీరసం, అలసట తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ రాగులు ఎంతో మేలు చేస్తాయి. వీటితో రోజూ రొట్టెలు లేదా జావ తయారు చేసి తాగుతుంటే షుగర్ నియంత్రణలో ఉంటుంది. తెల్ల రాగుల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతుంది.

**ప్రోటీన్లు అధికం..**

తెల్ల రాగుల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. 100 గ్రాముల తెల్ల రాగుల పిండి ద్వారా సుమారుగా 14 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. శరీరం యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు తెల్ల రాగులను ఆహారంలో భాగం చేసుకుంటే కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. మళ్లీ యాక్టివ్‌గా మారుతారు. తెల్ల రాగులను ఏ రకంగా తీసుకున్నా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటి పిండితో రొట్టెలను తయారు చేసి తినవచ్చు. లేదా జావ తయారు చేసి తాగవచ్చు. దోశలు, ఇడ్లీల తయారీకి కూడా ఈ రాగులను ఉపయోగించవచ్చు. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

# జంక్ ఫుడ్ జర మానండి



జంక్ ఫుడ్‌లో ఎక్కువమొత్తంలో శాచురేటెడ్ కొవ్వులు, రిఫైన్డ్ చక్కెరలు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు ప్రధానంగా ఉంటాయి. కాలేయ ఆరోగ్యానికి ఇవెంతో ప్రమాదకరం అంటున్నారు వైద్యులు. క్రమం తప్పకుండా జంక్ ఫుడ్ తింటూ ఉంటే కాలేయ వ్యాధులు ముమ్మరిస్తాయని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఏఎఫ్ఎల్‌డీ) బారినపడే ప్రమాదం ఉందంటున్నారు. భారతదేశంలో కాలేయ వ్యాధుల్లో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ప్రముఖంగా ఉండటం ఆందోళనకర పరిణామం. శరీర జీవక్రియలను క్రమబద్ధం చేయడం, శరీరం నుంచి మలినాలను బయటికి పంపించే డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో కాలేయానిది కీలక పాత్ర. మనం సాధారణంగా తినే ఫాస్ట్ ఫుడ్స్, చక్కెర పానీయాలు, ప్యాకేజ్డ్ చిరుతిండ్లు, వేపుడు పదార్థాల్లో ట్రాన్స్‌ఫ్యాట్స్, సరళ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాలేయం పనితీరుకు చేటు చేస్తాయి.



కాలక్రమంలో కాలేయ కణాల్లో అధిక కొవ్వు పేరుకుపోతుంది. ఇది ఎన్ఏఎఫ్ఎల్‌డీకి సూచిక అయిన హెపాటిక్ స్టియటోసిస్‌కు దారితీస్తుంది. దీన్ని పట్టించుకోకపోతే కాలేయంలో పేరుకున్న కొవ్వు కాస్తా నాన్ ఆల్కహాలిక్ స్టియటో హెపటైటిస్ (ఎన్ఏఎస్‌హెచ్)గా అభివృద్ధి చెందుతుంది. ఇది ఫైబ్రోసిస్, సిరోసిస్, ఒక్కోసారి కాలేయ క్యాన్సర్ అయిన హెపటో సెల్యులార్ కార్సినోమా తదితర వ్యాధుల ముప్పును పెంచుతుంది. అయితే, ఈ క్రమం అంతా కూడా ఎలాంటి లక్షణాలూ బయటపడకుండా నిశ్శబ్దంగా జరిగిపోతూ ఉంటుంది. కాబట్టి, తిండి విషయంలో ఆరోగ్యకరమైనవే ఎంచుకోవాలి. సాఫ్ట్ డ్రింక్స్, స్వీట్స్‌లో ఉండే అధిక ఫ్రక్టోజ్.. హెపటో టాక్సిక్‌గా పనిచేస్తుంది. ఫలితంగా కాలేయంలో పిండి పదార్థాలు కొవ్వుగా మారి పేరుకుపోతాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్‌కు కారణమవుతాయి. పరిశోధనలు కూడా జంక్ ఫుడ్‌కు, పొట్టలో మంచి సూక్ష్మజీవుల వ్యవస్థను దెబ్బతీయడానికి లంకె ఉంటుందని చెబుతున్నాయి. అలా జంక్ ఫుడ్ కాలేయాన్ని అనారోగ్యం పాలుచేస్తున్నది. ముఖ్యంగా జన్యుపరమైన ఇబ్బందులు, మెటబాలిక్ సిండ్రోం ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. పిల్లలు, కౌమార వయస్కులు చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే భవిష్యత్తులో వారి ఆరోగ్య వ్యవస్థ మీద పెనుభారం పడుతుంది. అదేపనిగా జంక్ ఫుడ్ తింటూ పోతే దీర్ఘకాలంలో కాలేయ ఆరోగ్యం మీద చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచాలి. ఆరోగ్య సమస్యలు వస్తే తొలిదశలోనే నిర్ధారణ చేయించుకోవాలి. తగిన చికిత్స తీసుకోవాలి. విధాన నిర్ణేతలు కూడా అనారోగ్యానికి దారితీసే ఆహారాల విషయంలో ముందు జాగ్రత్త చర్యలు చేపడితే బాగుంటుంది.


## పిల్లల దంతాలకు రక్షణ చర్యలు

**దంతాలు పాడవడం ఈరోజుల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సాధారణ సమస్య. ఇద్దరు చిన్నారుల్లో ఒకరికి దంతాల సమస్యలు ఉంటున్నాయి. చాక్లెట్లు, మిఠాయిలు తినడం ఈ సమస్యలకు కారణాలని అంతా అనుకుంటారు. కానీ, డాక్టర్ల ప్రకారం సమస్యకు మూలం పిల్లలకు డబ్బా పాలు పట్టడంలో ఉందట. రాత్రుళ్లు పాలు తాగినప్పుడు పిల్లల దంతాల్లో అవి అలాగే ఉండిపోతాయి.**

దీంతో నోట్లో బ్యాక్టీరియా పేరుకుపోతుంది. ఎక్కువసేపు ఇలానే ఉంటే, అది దంతాల మీద ఉండే ఎనామిల్ పొరపై దాడిచేస్తుంది. అలాదంతక్షయం మొదలవుతుంది. అందువల్ల పిల్లల దంతాలు పాడవకుండా ఉండటానికి తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

పిల్లలతో రోజుకు రెండుసార్లు బ్రష్ చేయించాలి. చాలామంది రోజూ పొద్దున లేవగానే, రాత్రివేళ బ్రష్ చేస్తూ ఉంటారు. కానీ, రాత్రి పడుకునే ముందు, పొద్దునే టిఫిన్ చేసిన తర్వాత చేయడం మంచిదని నిపుణుల సూచన. ఏదైనా తిన్న వెంటనే పండ్లు శుభ్రం చేసుకోవాలి. ప్రతిసారి బ్రష్ చేసుకోవడం కుదరదు కాబట్టి, కనీసం నీళ్లతోనైనా నోరు, దంతాలను శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే ఆహారం పండ్ల మధ్య ఇరుక్కోదు. దంతక్షయం నివారణ జరుగుతుంది.

**ఎలా నివారించాలి..**



ప్రతిరోజూ రాత్రి తిన్న తర్వాత పండ్లు కడుక్కోవాలని పిల్లలకు చెప్పాలి.
ఏవైనా తియ్యటి పదార్థాలు తిన్నవెంటనే నోరు కడుక్కోమని హెచ్చరించాలి.
ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్ వాడాలి.
ఎప్పుడైనా సరే తిన్న తర్వాత పండ్లు శుభ్రం చేసుకోవడం తప్పనిసరి అని పిల్లలకు వివరించాలి.
రోజుకు ఒక్కసారైనా ఉప్పు, నీళ్లు ఉపయోగించి దంతాలను శుభ్రం చేసుకోవడం మంచిది.



## తొలిసారిగా లక్ష దాటిన బంగారం ధర..



యుద్ధాలు, రాజకీయ అస్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడినప్పుడు.. పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల గురించి ఆందోళన చెందుతారు. అటువంటి సమయాల్లో బంగారం ఒక సురక్షితమైన స్వర్గధామంగా మారుతుంది. దాని డిమాండ్, ధర పెరుగుతాయి. భారతదేశం ఎక్కువగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది.. దేశంలో బంగారం ధరలు సరికొత్త చరిత్రను లిఖించాయి. పసిడి ధరలు ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరడంతో బులియన్ మార్కెట్‌లో 24క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర తొలిసారిగా లక్ష మార్కును దాటింది. పెరిగిన పసిడి ధరలు మధ్యతరగతి ప్రజలను భయపెడుతున్నాయి ప్రస్తుతం తులం బంగారం ధర లక్షా 135 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి లక్షా ఒక వేయి రూపాయల వద్ద ఉంది. కొన్ని ప్రాంతాల్లో లక్షా 10 వేల వద్ద కొనసాగుతోంది. స్వచ్ఛమైన పది గ్రాముల పసిడి త్వరలో లక్షా పాతికకు వెళ్తుందని అంచనా. ఇలాంటి సమయంలో అందరికీ ఒకే ప్రశ్న. ఈ గోల్డ్ రేట్ ఎప్పుడూ పెరగడమేనా, తగ్గడం అంటూ ఉండదా అని. గతంలో ఎప్పుడైనా తగ్గి ఉంటే.. ఆ శుభసందర్భాలేంటి? ఎందుకని తగ్గింది? అసలు.. బంగారం ధర పెరగడానికి కారణాలేంటి డాలర్ ఇండెక్స్ గత మూడు నెలల్లో 10 శాతానికి పైగా క్షీణించి 99 మార్కు దిగువకు చేరింది. దీనికి తోడు అమెరికా-చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం, ప్రపంచ ఆర్థిక వృద్ధిపై నెలకొన్న ఆందోళనలు సురక్షిత పెట్టుబడిగా బంగారానికి డిమాండ్‌ను పెంచుతున్నాయి. ఈ భౌగోళిక, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడిదారులు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొనుగోలు చేస్తున్నాయి. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం, ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్) పెట్టుబడులు పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయి. రాబోయే పండుగల సీజన్‌లో దేశీయంగా డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో 50% కంటే ఎక్కువ మంది భారతీయ విద్యార్థుల వీసాలు రద్దు.. బంగారం ధరను సాధారణంగా డాలర్‌లలో నిర్ణయిస్తారు. డాలర్ విలువ తగ్గినప్పుడు, ఇతర కరెన్సీలు కలిగిన కొనుగోలుదారులకు బంగారం చౌకగా మారుతుంది. డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు, ప్రజలు తమ డబ్బు విలువను కాపాడుకోవడానికి సురక్షితమైన పెట్టుబడి మార్గాల కోసం చూస్తారు. బంగారం ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఒక రక్షణగా పరిగణించబడుతుంది. కాబట్టి డిమాండ్ పెరిగి ధర పెరుగుతుంది. యుద్ధాలు, రాజకీయ అస్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడినప్పుడు.. పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల గురించి ఆందోళన చెందుతారు. అటువంటి సమయాల్లో బంగారం ఒక సురక్షితమైన స్వర్గధామంగా మారుతుంది. దాని డిమాండ్, ధర పెరుగుతాయి.

**భారత్‌లో ఎక్కువ బంగారం దిగుమతి:**

భారతదేశం ఎక్కువగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడినప్పుడు, బంగారం దిగుమతి చేసుకోవడానికి ఎక్కువ రూపాయలు చెల్లించవలసి వస్తుంది. దీనివల్ల దేశీయంగా బంగారం ధరలు పెరుగుతాయి. భారతదేశంలో పండుగలు, వివాహాల సమయంలో బంగారానికి డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. ఇది కూడా ధరల పెరుగుదలకు ఒక కారణంగా చెప్పవచ్చు.

# ఇంటి రీమోడలింగ్‌కు బ్యాంకు రుణం

**- గమనించాల్సిన అంశాలు ఇవే..!**

ప్రతి ఒక్కరి జీవితంలో సొంతింటికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ఎంతో కష్టబడి, ప్రతి రూపాయికి కూడబెట్టి దాన్ని నిర్మించుకుని ఉంటారు. ఆ ఇంటిలో మీకు ఎన్నో తీపి గుర్తులు ఉంటాయి. పిల్లలు పుట్టడం, పెరగడం, వారి వివాహాలు.. ఇలా అనేక సందర్భాలకు ఇల్లు ప్రత్యక్ష సాక్షి అని చెప్పవచ్చు. అయితే మీరు కట్టుకున్న ఇల్లు కొంత కాలానికి పాతబడిపోతుంది. చుట్టు పక్కల మరిన్ని అందమైన భవనాలు వస్తాయి. దీంతో మీ ఇంటిని పునరుద్ధరించాల్సిన (రీ మోడలింగ్) చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. దీని కోసం పెట్టుబడిని సమకూర్చుకోవడానికి మీకు ఈ కింద తెలిపిన ఆర్థిక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఇంటిని పునరుద్ధరించడం అంటే కేవలం అందాన్ని తీసుకురావడమే కాదు. దాన్ని విలువను మరింత పెంచడం అని చెప్పవచ్చు. ఇంటికి మరమ్మతులు చేయడం, కొత్త ఫ్లోరింగ్ వేయడం, మరుగుదొడ్లు పెంచడం, పైన అంతస్తు వేయడం, కుటుంబ సభ్యుల అవసరాలకు అనుగుణంగా గదులను విస్తరించడం.. ఇలా అనేక పనులు చేయవచ్చు. కొత్త ఇంటిని నిర్మించుకున్నప్పుడు ఇచ్చే రుణాల మాదిరిగానే, ఇంటి పునరుద్ధరణకు కూడా బ్యాంకులు రుణాలు అందజేస్తాయి. వాటిని ఈ కింద తెలిపిన విధానాల్లో పొందవచ్చు.

**బ్యాంకు రుణాలు**

ఇంటి మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ప్రత్యేక రుణాలను అందజేస్తాయి. సాధారణ వడ్డీ



రేట్లు, నెలవారీ వాయిదా పద్ధతుల్లో ఇవి అందుబాటులో ఉంటాయి. వీటిని తీసుకుని ఇంటిని బాగుచేయించుకోవచ్చు.

**వ్యక్తిగత రుణాలు**

కొందరు వ్యక్తిగత రుణాల కోసం బ్యాంకులకు దరఖాస్తు చేసుకుంటారు. వాటితో ఇంటికి మరమ్మతులు చేయించుకుంటారు. వీటిని ఎలాంటి పూచీకత్తు లేకుండా చాలా సులభంగా పొందవచ్చు. అయితే ఇంటి మరమ్మతు రుణాలతో పోల్చితే వీటికి వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి.

ఆరోగ్య బీమాతో ప్రయోజనాలెన్నో.. చిన్న టిప్స్‌తో ప్రీమియం తగ్గింపు

**ఆస్తిపై రుణం (ఎల్ఏపీ)**

ఆస్తిపై రుణం తీసుకుని, ఆ సొమ్ములను మరమ్మతుల కోసం వినియోగించవచ్చు. వీటిని ఎల్ఏపీ రుణాలు అంటారు. వ్యక్తిగత రుణాలలో పోల్చితే వీటికి తక్కువ వడ్డీపై పెద్ద మొత్తంలో రుణాలను అందజేస్తారు. ఇప్పటికే హౌసింగ్ రుణం ఉంటే, మీరు టాప్ అప్ రుణం పొందవచ్చు. దీన్ని మీ ఇంటి పునరుద్ధరణతో సహా వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవచ్చు.

**పరిశీలించాల్సిన అంశాలు**

రుణం తీసుకునే ముందు రుణ గ్రహీతలు కొన్ని అంశాలను పరిశీలించాలి. వాటిని గమనించి రుణం తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ముందుగా ఇంటి పునరుద్ధరణ ప్రాజెక్టు ఖర్చును అంచనా వేయాలి. ఏఏ ప్రాంతాలను మార్పు చేయాలో గమనించి, బడ్జెట్ కు ప్రాధాన్యం ఇవ్వాలి. వాస్తవంగా ఆ మార్పులకు ఎంత ఖర్చువుతుందో కచ్చితంగా అంచనా వేయాలి. అవసరమైతే అదనపు ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. రుణదాతలు అందించే రుణాలకు సంబంధించిన వడ్డీరేట్లను తెలుసుకోవాలి. రుణ నిబంధనలు, ప్రాసెసింగ్ ఫీజులు, కస్టమర్ సేవ తదితర అంశాలను పరిగణించండి. మీకు అనుకూలంగా ఉండే రుణదాతను ఎంపిక చేసుకోండి. రుణదాత నిర్దేశించిన అర్హతా ప్రమాణాలను తెలుసుకోండి. వాటిలో మీ ఆదాయం, క్రెడిట్ స్కోర్, ఉద్యోగ స్థితి, ఆస్తి తదితర అంశాలు ఉండవచ్చు. రుణ ఒప్పందం, నిబంధనలు, షరతులను పూర్తిగా తెలుసుకోవాలి. వడ్డీ రేట్లు, తిరిగి చెల్లించే షెడ్యూల్, ముందస్తు చెల్లింపు జరిమానాలు, అదనపు చార్జీలను గమనించాలి.

# ఎల్ఐసీలో అద్భుతమైన పథకం

**- రోజుకు రూ.50 జమ చేస్తే రూ.6 లక్షల బెనిఫిట్!**

ఈ ప్లాన్ తీసుకుంటే ఈ గణన వర్తించదు. ఎందుకంటే అప్పుడు ప్రీమియం మొత్తం తగ్గుతుంది. అందుకే మీరు ఆధార్ శిలా పథకంలో పెట్టుబడి పెట్టినప్పుడు ఒకసారి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని సంప్రదించండి. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి..

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన కస్టమర్లకు ఎప్పటికప్పుడు అద్భుతమైన పథకాలను అందిస్తోంది. ఎల్ఐసీ ఈ పథకంలో మీరు రోజువారీ నెలవారీ, త్రైమాసిక ప్రాతిపదికన ప్రీమియం జమ చేయవచ్చు. ఆ తరువాత, కొంత సమయం తర్వాత, మీకు నుండి మంచి మొత్తం లభిస్తుంది. ఇప్పుడు జీవన్ ఆధార్ శిలా పథకం గురించి తెలుసుకుందాం. ఇందులో మీరు రోజుకు రూ. 50 డిపాజిట్ చేయడం ద్వారా రూ. 6 లక్షల వరకు పొందవచ్చు. ఎల్ఐపీ ఆధార్ శిలా పాలసీ మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ పథకంలో మహిళలు చిన్న పొదుపు చేయడం ద్వారా మెచ్యూరిటీ సమయంలో మంచి మొత్తాన్ని పొందవచ్చు. పాలసీదారుడు ఏదైనా కారణం చేత మరణిస్తే అతని కుటుంబానికి కూడా ఆర్థిక సహాయం లభిస్తుంది. ఈ ఎల్ఐసీ పథకంలో కనీసం 8 సంవత్సరాల వయస్సు నుండి గరిష్టంగా 55 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఎల్ఐసి ఆధార్ శిలా పథకంలో 10, 20 సంవత్సరాలు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో బీమా మొత్తం రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు ఉంటుంది. మొదటి ప్రీమియం చెల్లించిన మూడు సంవత్సరాల తర్వాత మీరు పాలసీపై రుణం కూడా తీసుకోవచ్చు.

**మెచ్యూరిటీ సమయంలో రూ.6.5 లక్షలు ఎలా పొందాలి..**

ఒక మహిళ 21 సంవత్సరాల వయస్సులో 20 సంవత్సరాల పాటు జీవన్ ఆధార్ శిలా పథకంలో పెట్టుబడి పెడితే, ఆమె వార్షిక ప్రీమియం రూ.18976 చెల్లించాలి. 20 సంవత్సరాలలో ఈ ప్రీమియం రూ.3 లక్షల 80 వేలు అవుతుంది. మెచ్యూరిటీ సమయంలో మీకు రూ.6 లక్షల 62 వేలు లభిస్తాయి. దీనిలో రూ.5 లక్షల ప్రాథమిక బీమా కవర్, రూ.1.62 లక్షల లాయల్టీ అడిషన్ ఉంటుంది. 8 సంవత్సరాల బాలిక ఈ ప్లాన్ తీసుకుంటే ఈ గణన వర్తించదు. ఎందుకంటే అప్పుడు ప్రీమియం మొత్తం తగ్గుతుంది. అందుకే మీరు ఆధార్ శిలా పథకంలో పెట్టుబడి పెట్టినప్పుడు ఒకసారి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని సంప్రదించండి. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ పథకంలో పాలసీదారు కోరుకుంటే అతను ప్రతి సంవత్సరం వాయిదాలలో మెచ్యూరిటీ డబ్బును కూడా తీసుకోవచ్చు.

## ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

**-కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** యాసంగి పంట కు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం రామగిరి మండలంలోని బేగంపేట, నవాబ్ పేట, కల్వచర్ల గ్రామాలలో ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేసి వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే పిల్లలను చేర్చాలి

**-మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్**

**పెద్దపల్లి,ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే పిల్లలను చేర్చాలని,పెద్దపల్లి మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్ మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. పెద్దపల్లి మండ లం లోని లిటిల్ క్రియేషన్స్,బచ్ పన్,లక్ష పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరంలోకి ఎటువంటి ఓపెనింగ్ అనుమతులు లేవని, తల్లిదండ్రులు విద్యార్థులను ఆ పాఠశాలలో చేర్పించవద్దని,ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ఒకవేళ ప్రైవేటు పాఠశాలలో చేర్పించాలి అనుకుంటే ప్రభుత్వ ఆమోదం పొందిన పాఠశాలలో మాత్రమే చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉంది లేనిది తెలుసుకొని గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్చాలని మండల విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంగన్వాడీలో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్షంలో భాగంగా మంగళవారం చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ అనిత, అంగన్ టీచర్లుఈశ్వరి, వనితలు పిల్లలతో పాటు తల్లులతో కలిసి ప్రతిజ్ఞ చేపించారు.పిల్లల ఎదుగుదల కోసం బరువులు కొలుచుకొని, ప్రీ స్కూల్ ఆట వస్తువులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు,ఆర్ల స్వరూప రాణి,అంగన్వాడి వివిధ సెంటర్ల టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణే టీబీజీకేఎస్ లక్ష్యం


**-కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** సింగరేణి సంస్థ పరిరక్షణ టీబీజీకేఎస్ లక్ష్యం అని, ఆ దిశగా ముందుకు సాగుతామని టీబీజీకే ఎస్ కేంద్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం ఎస్ఆర్పిబి3, 3 ఏ గని మేనేజర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచాలని పేర్కొన్నారు.సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు చేయాలని లేనిచో సంస్థ ఉనికికే ప్రమాదంగా మారుతుందని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దు తెలిపారు. సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు మారం ఉత్తేజ్ రెడ్డి గారు,చీఫ్ అడ్వైసర్ సాదుల భాస్కర్ గారు, పిట్ సెక్రటరీ తీగల వెంకట్ రెడ్డి గారు ,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ టీ.నరేష్ గారు, షిఫ్ట్ ఇంచార్జీలు జంగా తిరుపతి రెడ్డి ,గంగాధర్, సుభాష్ , సోషల్ మీడియా ఇంచార్జ్ పవన్ కళ్యాణ్, %ఒ% యువనాయకులు వెంకటరమణారెడ్డి,కుశనపెల్లి సురేష్, సల ప్రశాంత్, అనిరుద్, సిరాజ్, టి.రవి, రాజేష్ లోత్, బి.శ్రీనివాస్ మరియు యువనాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోడు రైతులు ఆందోళన చెందవద్దు

**-డా.పాల్వాయి హరీష్ బాబు**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** పోడు రైతులు ఆందోళన చెందవద్దని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతల మానేపల్లి మండలం బాలాజీ అను కోడ రైతు వేదికలో మంగళవారం చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాలకు సంబంధించిన 189 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు.చింతలమానేపల్లి మండలానికి చెందిన మూడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత సంవత్సరం సాగు చేసుకున్న పోడు భూములను ఈ సంవత్సరం కూడా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ హామీ ఇచ్చారని తెలిపారు.గూడెం గ్రామంలో కొత్తగా 33 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించామని, గూడెం పరిసర ప్రాంతాలు, బెజ్జూర్ మండలంలోని కొన్ని గ్రామాలు విద్యుత్ సమస్య నుండి ఉపశమనం పొందుతాయని తెలిపారు.కౌటాల 133 కేవీ సబ్ స్టేషన్లో చార్జింగ్ జరుగుతుందని, రెండు మూడు రోజుల్లో అనుసంధానం చేస్తారని తెలిపారు.గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్లు చాలావరకు పూర్తయ్యాయన్నారు. ఇంకొన్ని ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాలకు సంబంధించిన కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చింతల మానేపల్లి మండలం రవీంద్ర నగర్ గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు షరీఫ్, భూమేశ్వర్, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఎస్ఐ నరేష్, డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్, ఆర్ఐ విజయ్, భాజపా మండల అధ్యక్షులు డోకే రాము, జాడి తిరుపతి, కుంచాల విజయ్, మాజీ జడ్పీటిసి ఎల్ములే మల్లయ్య పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

- **పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**
- **ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**
- **మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాలిక**
- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. మోఅప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొనిభూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గాయత్రి విజయ కేతనం



**పెద్దపల్లి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):** వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం మంగళవారం వెలువడిన ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం బై.పి. సి విద్యార్థిని సాన మెహవీన్ కి 440 మార్కులకు గాను 436 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది, రాణియా షిఫా 427/440. బి వంశిక 420/440 మార్కులను సాధించింది. వీటితోపాటు అలాగే యం.పి. సి లో కే అనుశ్రీ కి 470 గాను 464 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది, శ్రీ హర్షిని 457/470,వందన 455/470 మార్కులు సాధించారు. .ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో హిద్య 1000 మార్కులకు గాను 974 సాధించారు బైపీసీ విభాగంలో స్పందన 1000 మార్కులకు గాను 962 సాధించారు, వీటితోపాటు ఎంపీసీలో బి,అజయ్ 966,మేకల ఉమా 942,టి వెంకట సాయి 932,మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎల్లంకి శ్రీనివాస్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## దేశ స్వాతంత్ర్యంలో ప్రముఖ పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీయే

**-మంథని సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** దేశానికి స్వాతంత్ర్యంలో ప్రముఖ పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీయే అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జై బాపు . జై భీమ్.. జై సంవిధాన్ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం మంథని మండలం నాగేపల్లి, అడవిసోమన్ పల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్యం కోసం కొట్లాడింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తుందని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోది ఎన్నికలకు ముందు సామాన్యుల జన్ ధన్ ఖాతాల్లో రూ. 15 లక్షలు జమచేస్తామని వాగ్దానం చేసి జమ చేయలేదని అన్నారు. గ్యాస్ సిలిండర్ కు రూ.500 నుంచి రూ.1200కు పెంచిందని అన్నారు. దేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ శ్రీరామ రక్ష అని అన్నారు. అంతేగాకుండా ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి అడుగు జాడల్లో నడుస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబుతోనే సాధ్యమవుతుందని, రానున్న రోజుల్లో మంథని అభివృద్ధితో రూపురేఖలే మారుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, మంథని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెండ్లి రమా-సురేష్ రెడ్డి, నాయకులు కుదుదుల వెంకన్న, పేరవేన లింగయ్య, మంథని సత్యనారాయణ, వొడ్నాల శ్రీనివాస్, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, బాపు, మహేందర్, బందం మధు, సమ్మిరెడ్డి, ఆకాష్, బెజ్జంకి మల్లయ్య, అక్కపాక సదయ్య, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాల నాయకులు ఆత్మగౌరవంతో ఉండాలి



**మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మాల నాయకులు ఆత్మగౌరవంతో ఉండాలని మాల మహానాడు రాష్ట్ర యువజన అధ్యక్షుడు కొండ రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతాన్ని పరిపాలిస్తున్న నాయకులు, గతంలో పరిపాలించిన నాయకులకు మాల నాయకులు కేవలం ఓటర్ల వలె కనిపిస్తున్నారు కానీ వారి అభివృద్ధి మాత్రం ఎవరికి పట్టడం లేదని తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. ఎంపీ వంశీకృష్ణ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నప్పటికీ ఆయనను ఎవరు పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మాల నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలని, ఎవరికి బానిసలుగా ఉండకూడదని ఆయన పిలుపునిచ్చారు. మాల మహానాడు జిల్లా నాయకులు ఎరుకల రవి, బండారి సమ్మయ్య , కారెంగుల సుధాకర్, బడికెల శ్రీనివాస్, ఎరుకల సుధాకర్ పాల్గొన్నారు.

## అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలి



**చెన్నూర్, ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్ ):** కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మావోయిస్ట్ సెంట్రల్ జోన్ డివిషనల్ కమిటీ సెక్రటరీ ఆత్రం లచ్చన్న అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలని చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం లచ్చన్న కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి జీవనోపాధి సాగుతున్న తీరు, కుటుంబ నేపథ్యం, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లచ్చన్న కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు అందజేశారు..ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఆత్రం లచ్చన్న కుటుంబానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా, అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టు పార్టీ కి మనుగడ లేకుండా పోయిందని, అజ్ఞాతంలో ఉన్న ఆత్రం లచ్చన్న జనజీవన స్రవంతిలోకి వస్తే వారికి ప్రభుత్వం తరఫున అండగా ఉండి సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న రివార్డును తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఉండాలని కోరారు.

## కాగజ్ నగర్‌లో ర్యాలీ




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్) :** వక్ఫ్ అమెండ్మెంట్ ఆక్ట్ 2025 కు వ్యతిరేకంగా మంగళవారం కాగజ్‌నగర్ పట్టణం ముస్లిం సంఘాల నాయకులు, కుల పెద్దలు ర్యాలీ నిర్వహించారు. కాగజ్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సద్దాం రాజ్యాంగ పుస్తకాన్ని అడిషనల్ ఎస్పీకి బహుమతిగా అందజేశారు. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా కు మెమోరండం ఇచ్చారు.ఈ ర్యాలీలో పట్టణం లోని అన్ని మస్జిద్ ఇమామ్ లు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ బాలికల కళాశాల హవా

**-465 మార్కులతో జిల్లా మొదటి స్థానం**



మంథని ఏప్రిల్ 22 (నినాదం న్యూస్): ఇంటర్ బోర్డ్ మంగళ వారం ప్రకటించిన ఫలితాల్లో మంథని లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. మొదటి సంవత్సరం ఏం పీ సీ విభాగంలో గుండోజు శ్రీజ 470 మార్కులకు గాను 465 సాధించి ప్రభుత్వ కళాశాలల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అదే విధంగా హారిక శ్రీ 453/470, పెండ్యాల శ్రీనిధి, సిరి చందనలు 449/470 , అక్షయ మహాలక్ష్మి 434/470, పాత హర్షిత 431/470 మార్కులు, బై పి సి లో సుధేష్ణ 394/440 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సి ఈ సి లో కోడెల అపర్ణ 903/1000, ఏం పీ సి లో శ్రీజ 886/1000 , బై పిసి లో హరిణి 837/1000 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పూల బోకెలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులు పలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బొల్లవరం శ్రీధర్ రావు, రావుల తిరుమల్, హనుమండ్ల నగేష్, గడ్డం మౌనిక , సిబ్బంది కుక్కల రాజన్న, అనసూయ పాల్గొన్నారు.

## ధర్మారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీతకి సన్మానం



**ధర్మారం ఏప్రిల్ 22 ( నినాదం న్యూస్):** ఈ రోజు మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్రపతి చే నేషనల్ యువ ఉత్సడ్ బిస్మిఖాన్ జాతీయ యువ పురస్కారం రాష్ట్ర పతి అవార్డు గ్రహీత మరియు 101 రకాల డప్పు వాయిదాయాలని ప్రదర్శించే డప్పు కళాకారుడు, మరియు వాయిద్య నైపుణ్య గల వ్యక్తి అయన వాయిద్య కళను ప్రపంచం వ్యాప్తంగా అయన కళను ప్రపంచ వేదిక ల పై అమెరికా., కెనడా, వివిధ దేశంలో ప్రదర్శన ఇచ్చిన అందే భాస్కర్ ను ఎం ఆర్ పి ఎస్ ధర్మారం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సేవ దళ్ అధ్యక్షులు మరియు కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ బొల్లి స్వామి. ఎం ఆర్ పి ఎస్ మండలం అధ్యక్షులు మద్దూ నాలా మల్లేశం.. జనరల్ సెక్రటరీ శాతరాజుల సుమన్.. వెల్గటూర్ మండలం అధ్యక్షులు చెన్న కుమారస్వామి, కొంకటి రాజు, ఇరుగురాల స్వామి, బచ్చలి మల్లేశం మరియు ఎం ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతరకు శాశ్వతపనులు చేయాలి

- భక్తులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలి
- ఫీల్డ్ విజిట్ చేసి ప్రతిపాదనలు సమర్పించాలి
- రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వచ్చే ఏడాది ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం మహాజాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులు శాశ్వతంగా నిలిచేలా పూర్తి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన 2026 సంవత్సరంలో జరగనున్న మేడారం మహాజాతరను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ గతంలో లాగా జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పనులు పూర్తి చేయకుండా కనీసం ఆరు నెలల సమయం తీసుకుని పూర్తి నాణ్యత పనులు ముగించాలని సూచించారు. వచ్చే సంవత్సరంలో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర తో పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరుగుతుందని, రెండు పెద్ద పండుగలను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కుంభమేళ తరహాలో జరుగుతున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేయాలని, గత మహా జాతర సందర్భంగా మిగిలి ఉన్న 50 కోట్ల రూపాయలను రానున్న మహా జాతరకు వినియోగిస్తామని తెలిపారు. గద్దెల పరిసర ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దరమే కాకుండా జంపన్న వాగుపై ఐదు కోట్ల రూపాయలతో పెద్దలు పిల్లలు సేద తీర్చుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని, ప్రణాళిక బద్ధంగా శాశ్వత పనులు చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. భక్తులకు అవసరం కానున్న పనులను ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేయాలని, మహాజాతర సందర్భంగా రైతులకు అవగాహన నిర్వహించాలని అన్నారు. జాతర సందర్భంగా త్రాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత జాతరలో మేడారంలో జరిగిన ఇబ్బందులను సీసీ కెమెరాల పుటేజీల చూసి తద్వారా మేడారంలో ఏర్పాటు చేసి పనులను గుర్తించాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ గతంలో జరిగిన మేడారం మహాజాతర సందర్భంగా పనిచేసిన అధికారులు ఇప్పటికీ జిల్లాలో పనిచేస్తున్నారని, వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని రానున్న మహాజాతరను విజయవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. పలు శాఖల ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి అంచనాలను తయారు చేస్తామని, గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ములుగు డిఎస్పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎఫ్ డి ఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై విచారణ

- డిప్యూటీ కమిషనర్ గంగాధర్

నినాదం ఎఫెక్ట్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** మంగళవారం నినాదం దినపత్రికలో ప్రచురితమైన "చేష్టలుడిగిన టౌన్ ప్లానింగ్" అనే వార్తపై కూకట్ పల్లి ఉప కమిషనర్ గంగాధర్ స్పందించారు. కూకట్‌పల్లి తూర్పు కమాన్ సమీపంలో, వెంకటేశ్వర నగర్ లో నాలా పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై విచారణ జరపాలని టౌన్ ప్లానింగ్ ఏసిపి రమేష్ ను ఆదేశించినట్లు తెలిపారు. వారి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు నిర్మాణాలు చేపట్టిన కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

# నవీన ఆదర్శ పాఠశాలలో 38వ వార్షికోత్సవ వేడుకలు

- సాంస్కృతిక నృత్యాలు చేసిన విద్యార్థులు



**కొడంగల్, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల లో 38 వ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు చేసి తల్లిదండ్రులను అబ్బురపరిచారు. వివిధ పరీక్షలు, పోటీలలో పాల్గొని, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, తరగతి లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్ ముఖ్,మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఉషారాణి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నందారం ప్రశాంత్,తెలంగాణ ఉద్యమకారులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, కవి రచయిత మాసాని వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ లు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానం మాత్రమే కాదు సామాజిక పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశనుంచే చక్కటి క్రమశిక్షణ అలవర్చుకొని, లక్ష్యం దిశగా ముందుకెళ్ళాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకొని ఈ ప్రాంతానికి, కనిపెంచిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ జిహెచ్ ఎం రాములు, రిటైర్డ్ టీచర్ శీలాదేవి, పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్,వైస్ ప్రిన్సిపాల్ సంతోష తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 22 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మంగళవారం చేవెళ్ల మండలం అంతారం గ్రామ పరిధిలోని చిట్టంపల్లి గేట్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వం జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం





ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి మోసపూరిత హామీలను గ్రామాల్లో ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేయాలని సూచించారు. పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన కెప్టెన్ అంజన్‌గౌడ్‌ను సబితారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడ్డ ప్రతి నాయకుడు, కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతారం గ్రామ మాజీ సర్పంచ్ సులోచన, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాము, వీరాంజనేయులు, వీరస్వామి, నవీన్, పాండుగౌడ్, కుమార్, ఈశ్వరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## వచ్చే జన్మలో ప్రభాస్‌కి.. తల్లి కావాలని ఉంది..

నటి కామెంట్స్ వైరల్



బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్- జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటులతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరికైన ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం 2025 మే నెలలో విడుదల కానుంది.

## పిల్లల బాధ్యత వల్లే సినిమాలకు దూరమయ్యాను

– నటి రంభ



ముప్పై ఏళ్ళ క్రితం 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది స్టార్ హీరోయిన్ రంభ. ఫస్ట్ మూవీనే సూపర్ హిట్ కావడంతో రంభకు తిరుగులేని క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత సూపర్ కృష్ణ, చిరంజీవి, సల్మాన్ ఖాన్, రజనీకాంత్, విజయ్, తదితర అగ్ర నటులతో నటించింది ఈ భామ. అయితే కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా తాను సినిమాలకు ఎందుకు దూరం అయ్యాను అనే విషయాన్ని పంచుకుంది. పెళ్లి తర్వాత కెనడాలో సెటిల్ అయ్యానని తెలిపిన రంభ, తల్లిగా పిల్లల బాధ్యతల కారణంగా సినిమాలకు దూరమైనట్లు చెప్పారు. తనకు 14, 10 ఏళ్ల వయసు ఉన్న ఇద్దరు కుమార్తెలతో పాటు 6 ఏళ్ల కుమారుడు ఉన్నారని తెలిపింది. ప్రస్తుతం వారు తమ పనులు తాము చేసుకునే స్థితిలో ఉన్నారని వెల్లడించారు. సినిమాలపై తనకున్న ఆసక్తి గురించి తన భర్తకు తెలుసని, అందుకే మళ్లీ నటించాలన్న తన నిర్ణయాన్ని ఆయన సమర్థించారని రంభ తెలిపారు. ఇటీవల ఓ డ్యాన్స్ షోకు జడ్జిగా వ్యవహరించినట్లు చెప్పిన ఆమె, తొలుత భయపడినప్పటికీ, ఆ షో విజయవంతంగా సాగిందని, ప్రేక్షకుల చప్పట్లు తనలో ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. మళ్లీ నటనలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన రంభ, తనతో కలిసి నటించిన చాలా మంది సహ నటులు ఇంకా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారని, వారి సహకారం తనకు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన వద్ద కొన్ని సినీ ఆఫర్లు ఉన్నాయని, త్వరలోనే తాను నటించబోయే చిత్రం గురించి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. రంభ రీ ఎంట్రీ గురించి ఇటీవల తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను మాట్లాడుతూ.. రంభ మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రంభ ఆర్థికంగా ప్రస్తుతం స్థిరంగా ఉన్నారు. ఆమె భర్త కూడా ఒక ప్రముఖ వ్యాపారి. అయితే అతడు కొన్ని రోజుల క్రితం నన్ను కలిసినప్పుడు రంభకు ఒక గొప్ప సినిమా ప్రాజెక్ట్‌లో అవకాశం కల్పించమని కోరారు. అటువంటి అవకాశం దొరికితే ఆమెను తప్పక సంప్రదిస్తానని ఆయనకు హామీ ఇచ్చాను అని తెలిపారు. ఈ విషయంతో, ఈ నటి త్వరలో సినీ రంగంలోకి మళ్లీ అడుగుపెడుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.



## ఖతార్‌లో లగ్జరీ బంగ్లా కొన్న సైఫ్ అలీఖాన్



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ తాజాగా ఓ లగ్జరీ ఇల్లును కొనుగోలు చేశాడు. అరబ్ దేశమైన ఖతార్‌లో తన కొత్త బంగ్లాను కొనుగోలు చేశాడు. దేశ రాజధాని అయిన దోహలోని ది సెయింట్ రెజిస్ మార్సా అరేబియా ఐలాండ్‌లోని ది పెరల్‌లో ఒక విలాసవంతమైన లగ్జరీ ఇల్లును కొనుగోలు చేశారు. ముంబైలోని తన నివాసంలో కత్తితో దాడి జరిగిన కొన్ని నెలల తర్వాత ఈ కొనుగోలు జరిగింది. ఈ లగ్జరీ అపార్ట్‌మెంట్ గురించి ఇటీవల సైఫ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఖతార్ చాలా సురక్షితమైన ప్రదేశమని, అక్కడ ఉండటం చాలా మంచి అనుభూతినిస్తుందని సైఫ్ తెలిపాడు. "ఒక హాలిడే హోమ్ లేదా సెకండ్ హోమ్ గురించి ఆలోచించినప్పుడు, నేను కొన్ని విషయాల గురించి ఆలోచిస్తాను. అందులో ఒకటి మనం ఉండేది చాలా దూరం ఉండకుడదు అలాగే సులభంగా చేరుకోనేలా ఉండాలని తెలిపాడు. తన కొత్త ఇంటిని "ఇంటికి దూరంగా ఉన్న ఇల్లు" అని అభివర్ణించిన సైఫ్, పని నిమిత్తం అక్కడికి వెళ్లినప్పుడు ఆ స్థలానికి మరింత కనెక్ట్ అయ్యానని చెప్పాడు. ఆస్తి యొక్క గోప్యత మరియు విలాసం కలయిక అతనికి బాగా నచ్చిందని ఆయన పేర్కొన్నాడు. తన భార్య కరీనా కపూర్ ఖాన్ మరియు వారి కుమారులు తైమూర్ మరియు జెహంగీర్‌లను కూడా త్వరలో అక్కడికి తీసుకురావాలని ఆయన ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు. సినిమాల విషయానికి వస్తే.. సైఫ్ అలీ ఖాన్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం "జ్యూయెల్ థీఫ్: ది హీస్ట్ బిగిన్స్" విడుదలకు సిద్ధమవుతున్నాడు. ఇది ఏప్రిల్ 25న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

## ఓటీటీలోకి 'మ్యాడ్ స్క్వేర్'..



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాగా.. మొదటి పార్ట్‌లో నటించిన జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్, సంతోష్ శోభన్ సోదరుడు సంగీత్ శోభన్‌తో పాటు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఈ సినిమాకు కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించగా.. నాగవంశీ నిర్మించాడు. ఏప్రిల్ 01న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 25 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీలో ఈ చిత్రం సందడి చేయనుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మ్యాడ్ గ్యాంగ్ ఇంజనీరింగ్ కాలేజ్ కథతో ఫస్ట్ పార్ట్ కంప్లీట్ అవ్వడంతో మ్యాడ్ స్క్వేర్ మొదలవుతుంది. కాలేజీ అనంతరం మనోజ్, అశోక్, దామోదర్ (నార్నే నితిన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్) తమకు నచ్చిన పని చేసుకొనే పనిలో ఉంటారు. అయితే ఈ క్రమంలోనే లడ్డుగాడి(విష్ణు)కి పెళ్లి కుదిరినట్లు మ్యాడ్ గ్యాంగ్‌కి తెలుస్తుంది. దీంతో అతడి పెళ్లికి వెళుతుంది ఈ గ్యాంగ్. అయితే పెళ్లికి అన్ని సిద్ధం అనుకుంటున్న సమయంలో లడ్డు పెళ్లి చేసుకోవాల్సిన అమ్మాయి సడన్‌గా లేచిపోతుంది. దీంతో లడ్డుని పట్టుకుని మ్యాడ్ గ్యాంగ్ పెళ్లి కాకుండానే గోవాకి హనిమూన్ ట్రిప్‌కి వెళతారు. అయితే మ్యాడ్ గ్యాంగ్ గోవాకి వెళ్లిన తర్వాత ఏం జరిగింది. గోవాలోని మ్యూజియంలో గోల్డ్ చైన్ దొంగతనం కేసులో ఈ నలుగురు ఎలా ఇరుక్కుపోయారు? గోవాలో లడ్డూ తండ్రి (మురళీధర్ గౌడ్)ను భాయ్ (సునీల్) ఎందుకు కిడ్నాప్ చేశారు? గోవాలో కలిసిన లైలా ఎవరు? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

## అందం, అభినయం.. ఈ సొగసరి సొంతం

రిద్ధి కుమార్ ప్రధానంగా తెలుగు చిత్రాలలో పనిచేసే భారతీయ నటి. ఆమె 2018లో తెలుగు సినిమా లవర్ తో తొలిసారిగా నటించింది. కుమార్ క్యాండీతో వెబ్‌లోకి ప్రవేశించింది. 2022లో హ్యూమన్ ఆమె ఓ సిరీస్‌లో కూడా కనిపించింది. ఈ ముద్దుగుమ్మ. ఎప్పుడు సోషల్ మీడియా యాక్టీవ్ గా ఉంటూ తన మూవీ విషయాలు, ఫోటోషూట్స్ ఆడమానులతో పంచుకుంటూ ఫిదా చేస్తుంది. అలాగే తాజాగా ఈ వయ్యారి భామా షేర్ చేసిన ఫోటోలను సోషల్ మీడియా తెగ వైరల్ చేస్తున్న కుర్రాళ్ల. రిద్ధి కుమార్.. లవర్ సినిమాతో చలన చిత్ర అరంగేట్రం చేసింది. రాజ్ తరుణ్ సరసన కథానాయకిగా ఈ మూవీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇందులో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఇక ఇప్పటివరకు మరో తెలుగు సినిమా చేయలేదు. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు. అలాగే అటు మలయాళంలోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుందిదీంతో ఇప్పుడు నెట్టింట ఓ రేంజ్ లో అలరిస్తుంది. వరుస ఫోటోషూట్స్ చేస్తూ గ్లామర్ ట్రీట్ ఇస్తుంది. కుర్రకారు మతులు పోగొడుతుంది ఈ బాలీవుడ్ బ్యూటీ. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తున్న రాజా సాబ్ సినిమాలో ఓ ముఖ్య పాత్రలో నటిస్తుంది ఈ వయ్యారి భామ. ఎప్పుడు సోషల్ మీడియా యాక్టీవ్ గా ఉంటూ తన మూవీ విషయాలు, ఫోటోషూట్స్ ఆడమానులతో పంచుకుంటూ ఫిదా చేస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741